# తానా పత్రిక

## Telugu Association of North America

❖ Volume - 31 ❖ Issue - 7 ❖ August 2024






మన తెలుగు... మన పిల్లల కోసం

**FEE ONLY**
**$ 125**
**PER YEAR**

**మీరు అమెరికాలో సెటిల్ అయిన తెలుగు వారా ?**
**మీ పిల్లలకి తెలుగు మాట్లాడడం కష్టంగా ఉందా ?**

# అయితే మా పాఠశాలలో చేర్పించండి

**Admissions Open**
**2024 - 2025**

## CLASSES STARTING SOON

వివరములకు :

**paatasala@tana.org**

For Registraions please use the link below
https://paatasala.tana.org/registration

**(732) 688-8634 / (408) 499-6530 / (781) 298-1569 / (610) 620-4135**

TV5 NEWS
mana INTERNATIONAL

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

**A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732**

**26233 Taft RD, Novi, MI 48374**

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

Volume-31 Issue-7

August 2024


*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**


*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.

*President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; president@tana.org

*Executive Vice President*
**Naren Kodali**
703-371-5029; evp@tana.org

*Immediate Past President*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; lachowdary@yahoo.com

*Secretary*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

*Treasurer*
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

*Joint Secretary*
**Venkat Koganti**
(848) 203-2118; venkatkoganti@yahoo.com

*Joint Treasurer*
**Sunil Pantra**
(248) 469-2349; pantrasunil@gmail.com

*Community Services Coordinator*
**Lokesh Konidala**
(469) 585-9064; K.lokesh@outlook.com

*Cultural Services Coordinator*
**Dr. Uma Aramandla Katiki**
630 776 9394; umakatiki2@gmail.com

*Women Services Coordinator*
**Sohini Ayinala**
678-361-7574; sayinala@gmail.com

*International Coordinator*
**Tagore Mallineni**
314 435 5584; tagore.mallineni@gmail.com

*Sports Coordinator*
**Nagamalleswara Panchumarthy**
6037241437; npanchumarthi@gmail.com

*Councilor-at-large*
**Sateesh Kommana**
214-554-2355; sateesh@gmail.com

*Chairman, Board of Directors*
**Dr. Nagendra Srinivas Kodali**
(404) 290-2076; srinikodali@hotmail.com

*Chairman, Foundation*
**Sasikanth Vallepalli**
(508)329-2217; kant2@outlook.com

*Regional Coordinators*

**Rajesh Yarlagadda**
Appalachian
**Sateesh Chinta**
Capital
**Paramesh Devineni**
DFW
**Venkateswara Rao Singu**
Mid-Atlantic
**Sriharsha Garikapati**
Midwest
**Krishnaprasad Sompally**
New England
**Ramakrishna Vasireddy**
New Jersey
**Deepika Sammeta**
New York
**Neelima Manne**
North
**Sriman N Yarlagadda**
North Central
**Suresh Patibandla**
North West
**Venkat Adusumilli**
Northern California
**Sivalingaprasad Chava**
Ohio Valley
**Sekhar Kolla**
Rocky Mountains
**Imesh Chandra Gutta**
South Central
**Madhukara B. Yarlagadda**
South East
**Sumanth Pusuluri**
South West
**Hemakumar Gotti**
Southern California




ముఖచిత్రం: శ్రీశైలం డామ్
ఫోటో: ఎ. రవీందర్ రెడ్డి
*తెలుగునాడి సౌజన్యంతో*


**తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు**
14





**తానా ఫౌండేషన్ వైద్య శిబిరం**
16

**300 మంది పైగా పిల్లలకు బ్యాక్‌పాక్‌ల పంపిణీ**
20






**ఘనంగా ప్రారంభమైన తానా సాంస్కృతిక పోటీలు**
22

నివాళి



**యామినీ కృష్ణమూర్తి**
34


## ఇంకా...


Editorial ... 05
TANA President's Message ... 07
TANA Executive Committee ... 08
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
TANA Foundation Donation Form ... 12
TANA Mega Cricket Tournament ... 13
పెనమలూరులో తానా వైద్య అవగాహన శిబిరం ... 18
న్యూజెర్సీ అగ్నిప్రమాద బాధితులకు సహాయం... 26
సిఎం చంద్రబాబును కలిసిన తానా బృందం ... 28
పాస్‌పోర్ట్ కోల్పోయిన డాక్టర్‌కు
టీమ్‌స్క్వేర్ సహాయం ... 28
తానా ప్రపంచ సాహిత్యవేదిక సదస్సు ... 30

సీరియల్ - వెన్నెల్లో ఆడపిల్ల
- యండమూరి వీరేంద్రనాథ్ ... 37
గుర్తుకొస్తున్నాయి - చెట్టుకింద ప్లీడర్-3
- వంశీ ... 46
తానా బాలల నవలల పోటీ ... 55
కథ - నిశ్శబ్ద స్వరం
- కాశీభట్ల వేణుగోపాల్ ... 56
జ్ఞాపకాలు - సీతపిన్ని దిబ్బరొట్టె
- ఎ. జగన్నాథ శర్మ ... 62
కవిత - మోక్షాగ్ని
- శైలేంద్ర వేలూరి ... 64
తెర పైకి రాకముందే వరుస అవకాశాలు
- జలపతి & శ్రీ అట్లూరి ... 66



# సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ అందరికీ 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు!

తల్లితండ్రులు కానీ, గురువు కానీ ఒకేసారి బోధన చేస్తారు. ఒక మంచి పుస్తకం మనిషికి జీవితాంతం తోడుంటుందని లూయీ అమోర్ అనే అమెరికన్ రచయిత అంటాడు.

ఇంటర్నెట్ వచ్చి అచ్చు పుస్తకాన్ని మింగేసింది. అసలే తెలుగులో పత్రికలు లేవు, వార్తాపత్రికలు తప్ప. అచ్చుపుస్తకాల అమ్మకాలు అటకెక్కి దశాబ్దాలవుతోంది. సాంకేతిక ప్రగతి వలన లాభాలు మెండుగా వున్నా, కొన్ని కళారూపాలకి ముఖ్యంగా సాహిత్యం మనుగడకే పెద్ద సవాలుగా మారింది. ఇప్పటికే సినిమా ప్రభావం వలన ఎన్నో ప్రదర్శన కళలు- సంగీతం, నాటకం, నృత్యం- ఇవన్నీ మెల్లగా కనుమరుగైపోతున్నాయి.

పుస్తకాలు కొని చదవడమన్నది పూర్తిగా పోతోంది. తెలుగులో 500 పుస్తకాలు అమ్మడం పెద్ద సమస్యగా మారింది. చదివేవాళ్ళు లేకపోతే రాసేవాళ్ళూ తగ్గుతారు. తద్వారా సాహిత్యమూ కనుమరుగైపోతుంది.

ఇటువంటి స్థితి రాకుండా వుండడానికి సంస్థలూ, పత్రికలూ ఈ సమస్యపై దృష్టి సారించాలి.

పుస్తకం కొని చదవండి. ఒక సినిమా టిక్కెట్టులో నాలుగో వంతు కూడా అవ్వదు.

ఎవరో ఒకరు యజ్ఞానికి అంకురార్పణ చెయ్యాలి. తెలుగువారందరూ సామూహికంగా నడుం కట్టాలి. అప్పుడే తెలుగుభాషా, సాహిత్యమూ పరిమళిస్తాయి.

ఈ సంచికలో ఎప్పటిలాగే తానా కార్యక్రమ విశేషాలూ, కథలూ, వ్యాసాలూ, సినిమా విశేషాలు మిమ్మల్ని అలరిస్తాయని ఆశిస్తూ...

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org

# TANA Member Benefits







## Car Rentals

enterprise National

### Enterprise and National Car Rental

Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

Budget

**Budget Car Rental:** CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

AVIS

**Avis Car Rental:** CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

dollar. CAR RENTAL

**Dollar Car Rental:** CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

Thrifty CAR RENTAL

**Thrifty Car Rental:** CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

## Hotel and Hospitality

HYATT HOTELS & RESORTS

**Hyatt Group:** Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels

Enter you're the corporate code under Special Rates-Corporate or Group code.

IHG HOTELS & RESORTS

**IHG Group:** Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

CHOICE GROUP GOODWILL PROJECTS

**Choice Group:** Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

## Residential Services

SHERWIN WILLIAMS.

**Sherwin Williams:**
Corporate Account# 7901-4243-4
Upto 60% off

MATTRESS FIRM

**Mattress Firm:**Corporate Account#13081634
Upto 65% off
Please reach out to Ashok Kolla to place order

## Automobile

DISCOUNT TIRE

**Discount Tires:** Corporate Account 63928
10% Discount on All tires
Price match guaranteed.

MAVIS TIRES & BRAKES

**Mavis Tires:** Corporate Account 12956
15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

jiffy lube

**Jiffy Lube:** Corporate Account 13081634
15% off oil changes

Valvoline

**Valvoline:** Corporate Account P4083246
15% off oil changes, and car services | Tax Exempt

TAKE 5

**Take 5:** Corporate Account 172285
25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM
Additional 5% off Ancillary items

NAPA AUTO PARTS

**NAPA Autoparts:** Corporate Account 18776
Upto 30% off car parts and accessories
Tax Exempt

# President's Message



**NIRANJAN SRUNGAVARAPU**
***President***

తానాపత్రిక పాఠకులకీ, కార్యకర్తలకీ 77వ భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.

స్వాతంత్ర్యం వచ్చిన ఈ డెబ్భై ఏడేళ్లలో భారతదేశం ఎంతో ప్రగతి సాధించింది. ప్రపంచంలోని అగ్రదేశాలతో పోటీపడుతూ ప్రగతిపథంలో ముందుకు సాగుతోంది. ఇది ప్రతి భారతీయుడూ గర్వించదగ్గ విషయం!

రెండేళ్లకోసారి జరిగే తానా మహాసభలు 2025 జూలై నెలలో డిట్రాయిట్ నగరంలో జరపాలని తానా ఎక్జిక్యూటివ్ కమిటీ నిర్ణయించింది. ఉదయకుమార్ చాపలమడుగు కన్వీనర్‌గా, నాదెళ్ల గంగాధర్ చైర్మన్‌గా ఈ సభలు నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది.

అమెరికాలో వేసవి దాదాపు అయిపోవచ్చింది. తెలుగుభాష వేదికగా 2024-2025 వార్షిక సంవత్సరానికి తానా పాఠశాల రిజిస్ట్రేషన్స్ మొదలయ్యాయి. తెలుగు పిల్లలు తెలుగు నేర్చుకోవడానికి ఇదొక చక్కని అవకాశం. రాయడమూ, చదవడమూ వంటి అంశాలు ప్రాధాన్యతగా ఈ కోర్సులు తయారుచేసారు. తెలుగువారు ఆయా నగరలలో తానా కో ఆర్డినేటర్స్‌ని సంప్రదించి వివరాలు పొందవచ్చును.

ఈ వేసవిలో తానా చికాగో, షార్లెట్ వంటి నగరాల్లో పలు క్రీడలలో పోటీలు నిర్వహించింది. అలాగే అనేక సాంస్కృతిక కార్యక్రమాలు కూడా దిగ్విజయంగా నిర్వహిస్తున్నారు. ఆయా నగరాల్లో వున్న తానా సభ్యులకీ, కార్యకర్తలకీ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు.

ఇవి కాకుండా తానా ఫౌండేషన్ కార్యక్రమాలూ, నేత్ర శిబిరాలు ఇండియాలో పలు నగరాల్లో నిర్వహిస్తున్నాము. ఈ కార్యక్రమాలకి మంచి స్పందన లభిస్తోంది. వీటి ద్వారా ఎంతోమందికి మేలు జరుగుతోంది.

మీ అందరికీ మరోసారి కృతజ్ఞతలు తెలుపుతూ...

మీ
నిరంజన్ శృంగవరపు

# TANA EXECUTIVE COMMITTEE - 2023-2025



**Niranjan Srungavarapu**
*President*



**Naren Kodali**
*Executive Vice President*



**Anjaiah Chowdary Lavu**
*Past President*



**Venkata (Raja) Kasukurthi**
*Secretary*



**Bharath Maddineni**
*Treasurer*



**Venkat Koganti**
*Joint Secretary*



**Sunil Pantra**
*Joint Treasurer*



**Lokesh Konidala**
*Community Service Coordinator*



**Dr. Uma Aramandla Katiki**
*Cultural Service Coordinator*



**Sohini Ayinala**
*Women Services Coordinator*



**Sateesh Kommana**
*Councilor-at-Large*



**Tagore Mallineni**
*International Coordinator*



**Nagamalleswara Panchumarthy**
*Sports Coordinator*



**Dr. Nagendra Srinivas Kodali**
*BOD Chair (Ex Officio)*



**Sasikanth Vallepalli**
*Foundation Chair (Ex Officio)*

# REGIONAL COORDINATORS


**Rajesh Yarlagadda**
*Appalachian*


**Sateesh Chinta**
*Capital*


**Paramesh Devineni**
*DFW*


**Venkateswara Rao Singu**
*Mid-Atlantic*


**Sriharsha Garikapati**
*Midwest*


**Krishna Prasad Sompally**
*New England*


**Ramakrishna Vasireddy**
*New Jersey*


**Deepika Sammeta**
*New York*


**Neelima Manne**
*North*


**Sriman N Yarlagadda**
*North Central*


**Suresh Patibandla**
*North West*


**Venkat Adusumalli**
*Northern California*


**Sivalinga Prasad Chava**
*Ohio Valley*


**Sekhar Kolla**
*Rocky Mountains*


**Madhukara B Yarlagadda**
*South East*


**Emesh Gutta**
*South Central*


**Sumanth Pusuluri**
*South West*


**Hemakumar Gotti**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2023-2025



**Dr. Nagendra Srinivas Kodali**
*Chairman*



**Lakshmi Devineni**
*Secretary*



**Janardhan Nimmalapudi**
*Treasurer*



**Srinivas Lavu**
*Director*



**Ravi Potluri**
*Director*



**Malli Vemana**
*Director*



**Hema C Kanuru**
*Director*



**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*President, EC*



**Naren Kodali**
*Ex Officio Member*
*Executive Vice President, EC*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*Past President*



**Venkata (Raja) Kasukurthi**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Bharath Maddineni**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*



**Vidyadhar Garapati**
*Ex Officio Member*
*Secretary, TANA Foundation*



**Vinay Maddineni**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2023-2025



**Sasikanth Vallepalli**
*Chairman*



**Vidyadhar Garapati**
*Secretary*



**Vinay Maddineni**
*Treasurer*



**Kiran Gogineni**
*Joint Treasurer*



**Ramakrishna Chowdary Allu**
*Trustee*



**Bhakta Balla**
*Trustee*



**Srinivasa Kukatla**
*Trustee*



**Raja Surapaneni**
*Trustee*



**Srinivas Yenduri**
*Trustee*



**Srinivas Oruganti**
*Trustee*



**Purushotham C Gude**
*Trustee*



**Srikanth Polavarapu**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Sridhar Gottipati**
*Trustee*



**Niranjan Srungavarapu**
*Ex-Officio Member*
*President*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________

Address: ____________________

Email Address:____________________ Phone:____________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ____________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________

Billing Address: ____________________

CV Code: ____________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

# *Mega Cricket Tournament*

*TANA and DTA are teaming up to host a massive cricket tournament this summer.*

*Register your team now to secure your spot.*

*Team registrations are now open! Once a team has made the payment, they will be registered and the team captain will receive access to add players.*

*For more details, visit*
https://cricclubs.com/farmingtoncc/viewLeague.do?league=111&clubId=27071



# తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయూత కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లో ఆగస్టు 3వ తేదీన 50 మంది విద్యార్థినీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందించారు. దాదాపు 7 లక్షల రూపాయల విలువైన ఈ స్కాలర్‌షిప్‌లను గౌతమ్ అమర్నేని, వారి కుటుంబం స్పాన్సర్ చేసింది. ఈ సందర్భంగా గౌతమ్ అమర్నేని మాట్లాడుతూ, పేద విద్యార్థులకు స్కాలర్ షిప్‌లను పంపిణీ చేసే అవకాశం ఇచ్చినందుకు తానా అధ్యక్షుడు నిరంజన్ శృంగవరపు, ఫౌండేషన్ చైర్మన్ శశికాంత్ వల్లేపల్లి, కో ఆర్డినేటర్ శ్రీకాంత్ పోలవరపులకు ధన్యవాదాలు తెలిపారు.

ఫౌండేషన్ చైర్మన్ శశికాంత్ వల్లేపల్లి మాట్లాడుతూ, తానా ఫౌండేషన్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, చేయూత ద్వారా అనేకమంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను ఇచ్చి వారిని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకోలేకపోతున్నవారికి తమ వంతుగా సహాయం అందిస్తున్నామన్నారు. అలాగే వైద్యశిబిరాలను ఏర్పాటుచేసి ఉచితంగా వైద్యసేవలను కూడా అందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన తానా నాయకులకు, ఫౌండేషన్ ట్రస్టీలకు, దాతలకు, పడాల ట్రస్ట్ డైరెక్టర్ రవీంద్ర తంగిరాలకు శశికాంత్ వల్లేపల్లి ధన్యవాదాలు తెలిపారు.




PRESIDENT
EMPOWERING GENERATIONS DISTRIBUTION OF
50 SCHOLARSHIPS FOR STUDENTS
TANA FOUNDATION
Goutham Amarneni
Donor
COORDINATOR


Goutham Amarneni


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TANA FOUNDATION
NIRANJAN
SRUNGAVARAPU
PRESIDENT
చేయూత
SASIKANTH
VALLEPALLI
CHAIRMAN
TANA FOUNDATION
EMPOWERING GENERATIONS DISTRIBUTION OF
50 SCHOLARSHIPS FOR STUDENTS
Goutham Amarneni



# తానా ఫౌండేషన్ వైద్యశిబిరం... 650 మందికి చికిత్స

తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఆగస్టు 4వ తేదీ ఆదివారంనాడు తానా ఫౌండేషన్ మరియు స్వేచ్ఛ సంయుక్తంగా నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో 650 మందికిపైగా పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందించారు. ప్రతి నెల మొదటి ఆదివారం ఉచిత మెడికల్ క్యాంప్ రెగ్యులర్‌గా నిర్వహిస్తున్నారు. తానా ఫౌండేషన్ ఈ క్యాంప్ నిర్వహణకు సహకరించడం ఇది ఏడవసారి. ఈ వైద్యశిబిరానికి గౌతమ్ అమర్నేని స్పాన్సరుగా వ్యవహరించారు.

తానా ఫౌండేషన్ తరపున సంస్థ చైర్మన్ వల్లేపల్లి శశికాంత్ క్యాంప్ నిర్వహణను పర్యవేక్షించారు. ఈ క్యాంప్‌కు గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మియాపూర్ తదితర ప్రాంతాల్లోని స్లమ్స్ నుంచి దాదాపు 650 మంది హాజరయ్యారు. ఈ మెడికల్ క్యాంప్ కోసం 26 మంది వైద్యుల బృందం పనిచేస్తుంది. వీరంతా రొటేషన్ పద్ధతిలో హాజరవుతుంటారని నిర్వాహకులు తెలిపారు. ఆర్థోపెడిక్, డయాబెటిక్, గైనకాలజీ, పీడియాట్రిషన్- ఇంకా ఇతర విభాగాలకు సంబంధించిన డాక్టర్లు కన్సల్టెన్సీ సేవలు అందించారు. పేషెంట్లు అందరికీ నెలకు సరిపడా మందులను ఉచితంగా అందించారు.

ఈ వైద్యశిబిరాన్ని నిర్వహించిన అందరినీ తానా అధ్యక్షుడు నిరంజన్ శృంగవరపు, కోఆర్డినేటర్ శ్రీనివాస్ యెండూరి అభినందించారు.











# పెనమలూరులో తానా వైద్య అవగాహన శిబిరం విజయవంతం




అమెరికాలోని వర్జీనియాలో 10వ తరగతి చదువుతున్న అర్జున్ పరుచూరికి చిన్ననాటి నుంచే పలువురికి సేవ చేయాలన్న తపన ఉండేది. ఈ నేపథ్యంలో జన్మభూమిపై మమకారంతో తన నాయనమ్మ స్వస్థలమైన పెనమలూరులో తనవంతుగా సేవలందించాలని భావించి, ముఖ్యంగా వైద్య విషయాలపై అక్కడ ఉన్న తన తోటి విద్యార్థులకు సరైన అవగాహన కల్పించాలని నిర్ణయించుకున్నాడు.

ఉత్తర అమెరికా తెలుగుసంఘం (తానా) తోడ్పాటుతో ఆగస్టు 13వ తేదీన అర్జున్ పరుచూరి పెనమలూరులోని జడ్.పి హైస్కూల్‌లో సిపిఆర్, మానసిక ఆరోగ్యం, పోషకా హారం వంటి ముఖ్యమైన విషయాలపై శిక్షణ శిబిరాన్ని నిర్వహించి, విద్యార్థులందరికీ స్వయంగా డెమో ఇచ్చి అవగాహనను కల్పించాడు. అత్యవసర సమయాల్లో ఉపయోగపడే సిపిఆర్‌పై శిక్షణ ఇవ్వడంతోపాటు వారిచేత ప్రాక్టికల్‌గా కూడా చేయించి చూపించాడు. అలాగే గంజాయి వంటి మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించి, వాటికి దూరంగా ఉండటం మంచిదన్న విషయాన్ని తెలియపరిచాడు. ఆరోగ్యంపై సరైన అవగాహనతో ఉంటే ఎన్నో రోగాలకు దూరంగా ఉండవచ్చని తెలిపారు.

ఈ శిక్షణ శిబిరంలో అర్జున్‌తోపాటు ఆమె తల్లి డా. నాగమల్లిక జాస్తి కూడా పాల్గొని సిపిఆర్ విధానాల









గురించి విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు, సందేహాలకు సరైన సమాధానాలు ఇవ్వడంలో సహాయం అందించారు. అలాగే డెమోలో కూడా సహకరించారు.

తానా ఫౌండేషన్ ట్రస్టీ శ్రీనివాస్ ఎండూరి, తానా ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ ఠాగూర్ మల్లినేని, డాక్టర్ ఓ.కె. మూర్తి ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు కిలారు శివకుమార్, పెనమలూరు జడ్.పి హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు దుర్గాభవాని తదితరులు కూడా ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించారు. పెనమలూరు జడ్.పి హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు అర్జున్ పరుచూరి చేస్తున్న సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ పద్మరాణి, ఎంఈఓ కనక మహాలక్ష్మి, పెనమలూరు ఎన్నారై స్థానిక ప్రతినిధి సుధీర్ పాలడుగు తదితరులు పాల్గొన్నారు.





# 300 మందికి పైగా పిల్లలకు బ్యాక్‌పాక్‌ల పంపిణీ







ఉత్తర అమెరికా తెలుగు సంఘం ప్రతి ఏటా బ్యాక్‌ప్యాక్ పేరిట చిన్నారులకు స్కూల్ బ్యాగ్‌లను పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. తమను ఆదరించిన అమెరికాలోని కమ్యూనిటీకి తమవంతుగా సేవలందించాలన్న ఉద్దేశ్యంతో తానా ఈ బ్యాక్ ప్యాక్ కార్యక్రమాన్ని ఎన్నో సంవత్సరాలుగా నిర్వహిస్తోంది. ఈ సంవత్సరం కూడా బ్యాక్‌ప్యాక్ కార్యక్రమాన్ని తానా నాయకులు చేపట్టారు. ఛార్లెట్‌లో ఆగస్టు 22వ తేదీన క్లియర్ క్రీక్ ఎలిమెంటరీ స్కూల్‌లోని పేద పిల్లలకు స్కూల్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు. బ్రన్స్ ఎవెన్యూ ఎలిమెంటరీ స్కూల్‌లోని పిల్లలకు కూడా స్కూల్ బ్యాగ్‌లను అందజేశారు. ఈ బ్యాక్ ప్యాక్ కార్యక్రమం కింద దాదాపు 300కు పైగా బ్యాగ్‌లను పిల్లలకు అందజేశారు. ఇందులో క్రేయాన్స్, ఎరేజర్స్, పెన్సిల్, షార్పనర్స్, పెన్నులు తదితర వస్తువులను కూడా కలిపి అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఛార్లెట్‌లోని తానా నాయకులు పలువురు పాల్గొన్నారు. తానా స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ నాగమల్లేశ్వర పంచుమర్తి, తానా ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ ఠాగూర్ మల్లినేని, తానా













టీమ్ స్క్వేర్ చైర్మన్ కిరణ్ కొత్తపల్లి, పట్టాభి కంఠమనేని, రమణ అన్నే, సతీష్ నాగభైరవ, పార్థ సారధి గునిచెట్టి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా స్కూల్ నిర్వాహకులు, టీచర్లు మాట్లాడుతూ, తానా కమ్యూనిటీకి చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. తానా బ్యాక్‌ప్యాక్ కింద తమ స్కూల్‌ను ఎంపిక చేసుకుని పిల్లలకు స్కూల్ బ్యాగ్‌లను పంపిణీ చేసినందుకు వారు స్థానిక తానా నాయకులకు ధన్యవాదాలు చెప్పారు. పిల్లల తల్లితండ్రులు కూడా తానాకు తమ అభినందనలు తెలియజేశారు.



# ఘనంగా ప్రారంభమైన తానా సాంస్కృతిక పోటీలు..



అమెరికాలో తానా సాంస్కృతిక పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్తర అమెరికా తెలుగు అసోసియేషన్ (తానా) ఆధ్వర్యంలో ఏటా తెలుగువారి కోసం, తెలుగువారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సంస్థ ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. తెలుగువారి ఐక్యతను చాటేలా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

పండుగలు, వేడుకలే కాకుండా, తెలుగువారి సహాయార్థం శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తాజాగా కళాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు ఆగస్టు 3వ తేదీన అమెరికా ఇల్లినాయస్ లోని నేవర్ విల్లేలో గల 'ఎన్ఐయూ' ఆడిటోరియంలో 'తానా కల్చరల్ కాంపిటీషన్ 2024' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

తానా కల్చరల్ సర్వీస్ కోఆర్డినేటర్ డా. ఉమా కటికి (ఆరమండ్ల) పర్యవేక్షణలో మొదటిసారిగా ప్రారంభించిన ఈ కల్చరల్ కాంపిటీషన్ ప్రారంభ కార్యక్రమానికి సుమారు 400 మందికి పైగా హాజరయ్యారు. కార్యక్రమానికి బోలింగ్‌బ్రోక్ మేయర్ మేరి అలెగ్జాండర్ బాస్టా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పోటీల్లో పాల్గొన్న కళాకారులను అభినందించారు. ఈ కార్యక్రమానికి ప్రణతి త్రిపుర యాంకర్‌గా వ్యవహరించారు. తన వాక్ చాతుర్యంతో ఆద్యంతం అందరినీ అలరించారు. ప్రారంభ కార్యక్రమంలో ఆడిటోరియం నిండి పోవడంతో చాలామంది పోటీలను నిలబడి వీక్షించాల్సి వచ్చింది.

ఈ పోటీల్లో గెలిచిన అంతిమ విజేతలకు మొదటి బహుమతిగా వాయిస్ ఆఫ్ తానా మిడ్‌వెస్ట్, రెండో బహుమతిగా తానా అల్టిమేట్ ఛాంపియన్స్ మిడ్‌వెస్ట్, మూడో బహుమతిగా తానా డ్యాన్స్ జోడి మిడ్‌వెస్ట్ ట్రోఫీలను అందజేశారు. ఈ తానా కల్చరల్ కాంపిటీషన్ 2024 పోటీలు నవంబర్ 2వ తేదీ వరకు








రీజియన్ల వారీగా నిర్వహిస్తామని డా. ఉమా కటికి (ఆరమండ్ల) తెలిపారు. నవంబర్ 2న ఫైనల్స్ రాలీ, నార్త్ కరోలినాలో నిర్వహించి ఛాంపియన్లను ప్రకటిస్తామని వెల్లడించారు. వాలంటీర్లుగా వ్యవహరించిన గౌరీ శంకర్ అద్దంకి, రాధిక గరిమెళ్ల, శ్రీదేవి దొంతి, లక్ష్మి బెల్లంకొండ, శాంతి లక్కంసాని, స్వాతి బండి, అనీష్ బెల్లంకొండ, సుహాసిని రెబ్బా, సురేఖ నాదెళ్ల, గురుప్రీత్ సింగ్, వైష్ణవి, ఇందు, శిరీష చిగురుపాటి, జయశ్రీ లక్ష్మణన్, శ్రీదేవి మల్లంపల్లి. సురేష్ ఇనపూడి, ప్రభాకర్ మల్లంపల్లి, వీరబ్రహ్మం ఆదిమూలంకి డా. ఉమా కటికి(ఆరమండ్ల) కృతజ్ఞతలు తెలియజేశారు.

### కేటగిరీల వారీగా పోటీలు...

ఈ కల్చరల్ కాంపిటీషన్ ఈవెంట్‌ను కేటగిరీల వారీగా తానా అన్ని రీజియన్స్‌లోనూ నిర్వహిస్తున్నట్లు








Aer







డా. ఉమా తెలిపారు. పాటల పోటీలో మూడు కేటగిరీలు, డాన్స్‌లో కేటగిరీల్లో పోటీలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. పాటల పోటీల్లో క్లాసికల్, ఫిల్మ్, ఫోక్ విభాగాల్లో పోటీలు ఉంటాయని తెలిపారు. 09 ఏళ్ల లోపు వారికి, 10-14 ఏళ్లు, 15-25 ఏళ్ల వారికి వేర్వేరుగా పోటీలు ఉంటాయని చెప్పారు. సింగింగ్, డ్యాన్స్ లోనూ ఇదే ఏజ్ గ్రూప్ వారికి పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. . ఫైనల్స్‌ను నవంబర్ 2న నార్త్ కరోలినాలో నిర్వహిస్తామని తెలిపారు.

### తానా డ్యాన్స్ జోడీ కూడా...

ఇక 25 ఏళ్లు పైబడిన వారికి మాత్రం డ్యాన్స్‌లో జోడీ కాంపిటీషన్ నిర్వహిస్తున్నారు. ఇందులో భార్య భర్తలు మాత్రమే పాల్గొనే అవకాశం కల్పించారు. పాటల పోటీల్లో విజేతలకు వాయిస్ ఆఫ్ తానా అవార్డు, డ్యాన్స్‌లో తానా అల్టిమేట్ డాన్స్ ఛాంపియన్ అవార్డు ఇవ్వనున్నారు. జోడీ డ్యాన్స్‌లో తానా డ్యాన్స్ జోడీ అవార్డు ఇవ్వనున్నట్లు డాక్టర్ ఉమా తెలిపారు.



# న్యూజెర్సీ అగ్నిప్రమాద బాధిత విద్యార్థులకు తానా సహాయం

న్యూజెర్సీలో ఇటీవల ఓ ఇంట్లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఒక విద్యార్థి సజీవదహనం కాగా, ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణకు చెందిన ఆరుగురు తెలుగు విద్యార్థులు నిరాశ్రయులయ్యారు. న్యూజెర్సీలోని బేయోన్‌లో నివసిస్తున్న న్యూయార్క్ పేస్ విశ్వ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులు ఈ దురదృష్టకర అగ్ని ప్రమాదంతో సర్వస్వం కోల్పోయి ఇబ్బందులకు గురయ్యారు. తానా టీమ్ స్క్వేర్ టీమ్ వెంటనే స్పందించి విద్యార్థులకు సహాయం చేసింది.



విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్లన్నీ అగ్నికి ఆహుతయ్యాయి. అలాగే ఒక విద్యార్థి ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. కాలిన గాయాలతో ఉన్న అతన్ని అగ్నిమాపక శాఖ సిబ్బంది ఆస్పత్రికి తరలించింది. ఈ విషయం తెలుసుకున్న తానా-టీం స్క్వేర్ కో-ఛైర్ శ్రీనివాస్ భర్తవరపు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని, ఆ భవనంలో ఉండే వారికి



కలిగిన ఇబ్బందులను తెలుసుకొని వారికి డిన్నర్ ఏర్పాటుచేశారు. అలాగే వారికి అవసరమైన కొన్ని గ్రాసరీస్ అందజేశారు. ఈ ప్రమాదం వల్ల ఇబ్బందులు పడుతున్న వారందరికీ తాము అండగా ఉంటామని, తమకు చేతనయినంత సాయం చేస్తామని తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి, శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందించేందుకు వారిని మళ్లీ కలుస్తామని చెప్పారు. గాయపడిన విద్యార్థికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని కూడా అందించేందుకు తానా ముందుకు వచ్చింది. తానా సెక్రటరీ రాజా కసుకుర్తి తాత్కాలిక ఆశ్రయం పొందుతున్న విద్యార్థులను పరామర్శించి వస్త్రాలు మరియు తక్షణ అవసరాల కోసం 1000 డాలర్ల గిఫ్ట్ కార్డులను అందించారు.

## విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు...

ఇల్లినాయిలోని మోలిన్‌కు చెందిన దాతలు డాక్టర్ వెంకటేశ్వరరావు మొవ్వ మరియు వేద మొవ్వల సహాయంతో తానా ఫౌండేషన్ వారు విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను అందించారు. తమకు అందించిన సహాయానికి తానా టీమ్ మొత్తానికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

తానా ఫౌండేషన్ చైర్మన్ శశికాంత్ వల్లేపల్లి, తానా బిఓడి సెక్రటరీ లక్ష్మి దేవినేని, తానా ఫౌండేషన్ సెక్రటరీ విద్యా గారపాటి, ఫౌండేషన్ ట్రస్టీ శ్రీనివాస్ ఓరుగంటి, టీమ్ స్క్వేర్ టీమ్ కిరణ్ కొత్తపల్లి, శ్రీనివాస్ భర్తవరపు, ఎన్‌జే రీజనల్ కోఆర్డినేటర్ రామకృష్ణ వాసిరెడ్డికి తానా సెక్రటరీ రాజా కసుకుర్తి కృతజ్ఞతలు తెలిపారు. సతీష్ మేక, తారా విక్రమ్, శివాని తానా, శ్రీనివాస్ ముప్పరాజు, మరియు తులసిరామ్ కొడాలి విద్యార్థులకు సహాయం అందించారు.








# ఏపి సిఎం చంద్రబాబును కలిసిన తానా అధ్యక్షులు



తానా అధ్యక్షుడు నిరంజన్ శృంగవరపు, మాజీ అధ్యక్షుడు జయశేఖర్ తాళ్లూరి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడును కలిసి అభినందనలు తెలియజేశారు. వెలగపూడిలోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఎన్నికల్లో విజయం సాధించినందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అమెరికాలోని తెలుగు సంఘాల శక్తి సామర్థ్యాల్ని విరివిగా వినియోగించగలిగే ఒక సమగ్ర నివేదికను రూపొందించేందుకు ప్రభుత్వం సంసిద్ధమై ఉందని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు.

## పాస్‌పోర్టు కోల్పోయిన తెలుగు డాక్టర్‌కు తానా-టీంస్క్వేర్ సహాయం



న్యూయార్క్‌లో పాస్‌పోర్టు కోల్పోయి ఇబ్బంది పడుతున్న తెలుగు డాక్టర్‌కు తానా-టీం స్క్వేర్ సహాయం చేయడంతో పాటు ఆయనకు పాస్‌పోర్ట్‌ను తిరిగి ఇప్పించింది. బెర్ముడాలో ఉద్యోగం చేస్తున్న డాక్టర్ సుధాకర్ దాసరి ఇటీవల స్వదేశానికి వెళుతూ న్యూయార్క్‌లో పాస్‌పోర్టు పోగొట్టుకున్నారు. డాక్టర్ సుధాకర్ ఇబ్బంది తెలుసుకున్న టీం స్క్వేర్ చైర్‌పర్సన్ కిరణ్ కొత్తపల్లి, కో-చైర్‌పర్సన్ శ్రీనివాస్ భర్తవరపు, ఫౌండేషన్ ట్రస్టీ శ్రీనివాస్ కూకట్ల పోర్ట్ అథారిటీ పోలీస్ డిపార్ట్‌మెంట్‌తో మాట్లాడి పాస్‌పోర్టు పోయిన విషయంపై ఫిర్యాదు చేయడంలో సహకారం అందించి, సుధాకర్‌కు మరో పాస్‌పోర్టు అందేలా అన్ని ఏర్పాట్లు చేసి సుధాకర్ స్వదేశం వెళ్లేందుకు వీలు కల్పించారు. తానా టీమ్ స్క్వేర్ చేసిన సహాయానికి డాక్టర్ సుధాకర్ దాసరి ధన్యవాదాలు తెలిపారు.

# College admissions in the USA: FREE Awareness seminar by GrowME

*AI powered college preparation!!!*

*New norm of college readiness!*

***Highlights***

- What is the right career choice for you
- What are colleges looking for in students?
- How can AI help you to navigate the process?
- How do you identify the right colleges for you?
- How can you make your essays standout?
- What are the scholarships that you can apply for?

***Panel***

College admission experts from GrowME

Venue: Zoom - https://tinyurl.com/growtana

Date: August 10, 2024

Time: 11.00 AM PST

Don't miss this chance to learn from the best!

We look forward to seeing you online on Aug 10th.


**VENKAT ADUSUMALLI**
TANA Regional Coordinator
Northern California

email: northerncaliforniarc@tana.org

phone: 6504402670




### తానా ప్రపంచసాహిత్యవేదిక ఆధ్వర్యంలో

# సినీగీతాల ధ్రువతారలకు అక్షరాంజలి

తానా ప్రపంచసాహిత్యవేదిక ఆధ్వర్యంలో ప్రతి నెలా ఆఖరి ఆదివారం నిర్వహిస్తున్న 'నెల నెలా తెలుగు వెలుగు' సాహిత్య కార్యక్రమం- 70వ అంతర్జాతీయ అంతర్జాల దృశ్యసమావేశం జులై 27-28 తేదీలలో రెండురోజుల ప్రత్యేక కార్యక్రమంగా ఘనంగా జరిగింది.

'సినీగీతాల ధ్రువతారలకు అక్షరాంజలి' పేరున నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధప్రతిష్టులైన పాతిక మందికి పైగా సినీగీత రచయితలు సృష్టించిన సాహిత్యంపై ప్రముఖులు హాజరై విశ్లేషణ చేశారు.

తానా ప్రపంచసాహిత్యవేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ, "ప్రపంచంలోనే మొట్టమొదటి ఆంగ్లశబ్దచిత్రం'ద జాజ్ సింగర్' అని, మొదటి భారతీయ హిందీ శబ్దచిత్రం 'ఆలం ఆరా' అని, మొట్టమొదటి తెలుగు శబ్దచిత్రం 'భక్త ప్రహ్లాద' అని పేర్కొంటూ ఆయా చిత్రాల విశేషాలు, వాటిలోని పాటల వివరాలను పంచుకున్నారు.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న వి.ఏ.కె రంగారావును డా. తోటకూర సభకు పరిచయం చేస్తూ... వివిధ తెలుగు, ఆంగ్ల పత్రికలలో సినిమాలపై ఎన్నో వ్యాసాలు రాసిన రచయిత, ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో 52 వేలకు పైగా '78 ఆర్‌పిఎమ్' రికార్డులు సేకరించిన వారు, ప్రపంచంలోని వివిధ భాషల్లో లక్షా పాతిక వేల వరకు ట్రాక్స్ కల్గిఉన్న వ్యక్తి, సినీ సంగీత, సాహిత్యాలపై విశేషమైన ప్రతిభ, లోతైన అవగాహన కల్గిన విశ్లేషకుడు, రచయిత, కాలమిస్ట్, నాట్యకారుడు, రికార్డ్ కలక్టర్, జంతు ప్రేమికుడు, ఒక విజ్ఞాన భాండాగారం వి.ఏ.కె అంటూ అభివర్ణించారు.

ముఖ్యఅతిథిగా ప్రముఖ రచయిత, సుప్రసిద్ధ సినీ సంగీత, సాహిత్య విశ్లేషకులు శ్రీ వేంకట ఆనంద కుమార కృష్ణ (వి.ఏ.కె) రంగారావు, చెన్నై నుండి హాజరై సినిమా పాటలు ముఖ్యంగా పాత పాటలు ఇప్పటికీ



సజీవంగా ఉంటూ మనం ఎప్పుడు విన్నా మన మనసుకు ఆహ్లాదం కల్గిస్తున్నాయి అంటే అది కేవలం అంత గొప్ప సాహిత్యం సృష్టించిన గీత రచయితల గొప్పదనమే అన్నారు. తన మనసుకు బాగా నచ్చిన చిత్రాలు, పాటలపై సోదాహరణ ప్రసంగం చేసి అందరిని ఆకట్టుకున్నారు.

మొదటిరోజు విశిష్టఅతిథులుగా పాల్గొన్న - రోచిష్మాన్ (చెన్నై), 'తెలుగు సినిమా పాట విశేషం' పై ప్రసంగించగా; డా. శ్రీదేవి శ్రీకాంత్ (బోట్స్‌వానా, ఆఫ్రికా)- తొలి సినీగీత రచయిత చందాల కేశవదాసు; ఆవాల శారద (విజయవాడ), పద్మభూషణ్ దేవులపల్లి కృష్ణశాస్త్రి; జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు (హైదరాబాద్), దైతా గోపాలం; డా. వి. వి. రామారావు (హైదరాబాద్), పింగళి నాగేంద్రరావు; పి.వి శేషారత్నం (విశాఖపట్నం), వెంపటి సదాశివ బ్రహ్మం; డా. వోలేటి పార్వతీశం (హైదరాబాద్), మల్లాది రామకృష్ణశాస్త్రి; మద్దుకూరి విజయ చంద్రహాస్ (డాలస్), కొసరాజు రాఘవయ్య చౌదరి; లెనిన్‌బాబు వేముల (డాలస్), శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీశ్రీ); డా. ఇంద్ల రామ సుబ్బారెడ్డి (విజయవాడ), ఆచార్య ఆత్రేయ; డా. రెంటాల జయదేవ (హైదరాబాద్), సముద్రాల (జూనియర్) రామానుజాచార్య; చెన్నూరి సీతా రాంబాబు (హైదరాబాద్), మైలవరపు గోపీకృష్ణలు సృష్టించిన సాహిత్యంపై విశ్లేషణాత్మక ప్రసంగాలు చేశారు.

రెండవరోజు విశిష్ట అతిథులుగా పాల్గొన్న ఎస్. వి రామారావు (హైదరాబాద్), సముద్రాల (సీనియర్) వేంకట రాఘవాచార్యులు; మహాకవి దాశరథి తనయుడు దాశరథి లక్ష్మణ్ (హైదరాబాద్), దాశరథి కృష్ణమాచార్య; శారద ఆకునూరి (హ్యూస్టన్), ఆరుద్ర; గజగౌరి (చెన్నై), వీటూరి; రాజశ్రీగారి తనయుడు, రాజశ్రీ సుధాకర్ (చెన్నై), రాజశ్రీ; ఎస్.పి వసంత (చెన్నై), అనిసెట్టి సుబ్బారావు; తుర్లపాటి నాగభూషణ రావు (హైదరాబాద్), ఆచార్య డా. సింగిరెడ్డి నారాయణరెడ్డి;




జాలాదిగారి కుమార్తె,డా. జాలాది విజయ (విశాఖపట్నం), డా. జాలాది రాజారావు; వేటూరి తనయులు, వేటూరి రవిప్రకాష్ (హైదరాబాద్), వేటూరి సుందర రామమూర్తి; కలగా కృష్ణమోహన్ (హైదరాబాద్), ఇంద్రగంటి శ్రీకాంతశర్మ; వేదవ్యాస రంగభట్టర్ సహోదరులు జె.కె భారవి (హైదరాబాద్), వేదవ్యాస రంగభట్టర్; సిరివెన్నెల సోదరులు చేంబోలు వెంకట్రామశాస్త్రి (విశాఖపట్నం), పద్మశ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి; వెన్నెలకంటి తనయుడు, శశాంక్ వెన్నెలకంటి (హైదరాబాద్), వెన్నెలకంటి సినీ సాహిత్యం పై చేసిన లోతైన, ఆసక్తిదాయకమైన విశ్లేషణ అందరినీ అలరించింది. ❀

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

OUR MISSION: TO IDENTIFY AND ADDRESS SOCIAL, CULTURAL AND EDUCATIONAL NEEDS OF NORTH AMERICAN TELUGU COMMUNITY IN PARTICULAR AND TELUGU PEOPLE IN GENERAL

TELUGU ASSOCIATION OF NORTH AMERICA, INC.
TANA
Our Youth are Our Heritage
Est:1977
www.tana.org

# TANA ADVERTISING OPPORTUNITIES - 2024

## E - PATRIKA

| DESCRIPTION | 3-ISSUE | 6-ISSUE | 12-ISSUE |
|---|---|---|---|
| FRONT INSIDE COVER PAGE | $ 900 | $ 1,650 | $ 3,000 |
| BACK OUTSIDE COVER PAGE | $ 900 | $ 1,650 | $ 3,000 |
| BACK INSIDE COVER PAGE | $ 825 | $ 1,500 | $ 2,750 |
| FULL PAGE | $ 650 | $ 1,250 | $ 2,300 |
| HALF-PAGE | $ 350 | $ 650 | $ 1,200 |

## WEEKLY NEWSLETTER

| 3 MONTHS | 6 MONTHS | 12 MONTHS |
|---|---|---|
| $900 | $1,650 | $3,000 |

## FOR MORE DETAILS PLEASE CONTACT:


**Venkata (Raja) Kasukurthi**
Secretary
((201) 270 - 8648

**Bharath Maddineni**
Treasurer
(678) 772 - 1681

**Venkat Koganti**
Joint Secretary
(848) 203 - 2118

**Sunil Pantra**
Joint Treasurer
(248) 469 - 2349

advertisements@tana.org




ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

OUR MISSION: TO IDENTIFY AND ADDRESS SOCIAL, CULTURAL AND EDUCATIONAL NEEDS OF NORTH AMERICAN TELUGU COMMUNITY IN PARTICULAR AND TELUGU PEOPLE IN GENERAL

Our Youth are Our Heritage
Est:1977
www.tana.org

# ANNUAL SPONSORSHIP OPPORTUNITIES - 2024

| Sponsor Benefits | PLATINUM SPONSORSHIP $ 25,000 | GOLD SPONSORSHIP $ 15,000 | SILVER SPONSORSHIP $ 10,000 |
|---|---|---|---|
| E-Patrika | 12 Issues - Prime Full Page | 9 Issues - Prime Full Page | 6 Issues - Prime Full Page |
| Weekly Newsletter | 12 Months | 9 Months | 6 Months |
| Website: Logo & Link | YES | YES | YES |
| National Event Opportunity | 3 National Events | 2 National Events | 1 National Events |
| Event Title Sponsor | YES | NO | NO |
| Event Flyers: Logo | 3 National Events | 2 National Events | 1 National Events |
| Sponsor Audio / Video Presentation in Event | 4 min | 3 min | 2 min |
| Event Registrations* | 25 | 15 | 10 |
| Recognition in event Press Release | YES | YES | YES |
| Sponsor Booth* | YES | YES | YES |
| Stand Up Banners at Stage* | YES | YES | YES |
| Stage Recognition | YES | YES | YES |

* Based on event type and availability.

## FOR MORE DETAILS PLEASE CONTACT:


**Venkata (Raja) Kasukurthi**
Secretary
((201) 270 - 8648

**Bharath Maddineni**
Treasurer
(678) 772 - 1681

**Venkat Koganti**
Joint Secretary
(848) 203 - 2118

**Sunil Pantra**
Joint Treasurer
(248) 469 - 2349

advertisements@tana.org




# ఆ పాదం ఆగింది... ఓ శకం ముగిసింది

# యామినీ కృష్ణమూర్తి



హస్తినాపురిలో జాతీయ పండుగలకైనా, తెలుగువారి పండుగలకైనా ఆమె చిరు మువ్వల సవ్వడి చేయాల్సిందే ఆమె అడుగులు నెమలికి నాట్యం నేర్పాయి ఆమె జతులు లేళ్లకు గెంతులు నేర్పాయి ఆ వయ్యారాలు నదులకు పరుగులు నేర్పాయి.ఆ కళ్లు నాట్యాన్ని పలికాయి ఆ పెదవులు కావ్యాలను ఒలికాయి ఆమె కదిలితే మెరుపు తీగలు.. ఆమె కంటిలో విద్యుల్లతలు ఆమె నర్తిస్తే మెరుపులు, ఉరుములు ఆవిడ ముద్దుపేర్లు పేరు బిజిలీ, రాజా. ఆమె నాట్య ప్రస్థానం నేపథ్యంలో 'నాట్యమూర్తి' పేరిట పదమూడు భాగాల టీవీ సీరియల్ రూపొందించారు.

తుదిశ్వాస వరకు నాట్యాన్ని పారమార్థిక మార్గంగా, ఆధ్యాత్మిక చింతనగా భావించారు యామినీ. నిరంతరం నటరాజ సేవచేస్తూ ఆయన పాదాలపై పూవుగా, కాలి అందెగా నిలిచిన యామిని- ఆగస్ట్ మూడో తేదీన కైలాసవాసులయ్యారు. డా. పురాణపండ వైజయంతిగారికి కొన్నేళ్ల క్రితం యామిని కృష్ణమూర్తి 2017లో విజయవాడ వచ్చినప్పుడు ప్రత్యేక ముఖాముఖీ ఇచ్చారు. యామినీ కృష్ణమూర్తిగారికి నివాళిగా ఆ ముఖాముఖీ ప్రచురిస్తున్నాం.

ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా మదనపల్లిలో 1940, డిసెంబరు 20న జన్మించిన యామినీ పూర్ణ తిలకం తరవాతి కాలంలో తన తండ్రి పేరును జత పరచుకొని యామినీ కృష్ణమూర్తిగా స్థిరపడ్డారు. చిన్నప్పుడు తమిళనాడులోని ప్రాచీన దేవాలయాలపై నాట్యశిల్పాలను తదేకంగా చూస్తూ ఉండిపోయే వారట యామిని. ఆ నాట్యాసక్తిని గమనించిన తండ్రి ఆమెను మద్రాసులోని రుక్మిణీదేవి అరుండల్ కళాక్షేత్రంలో చేర్పించారు. ఎల్లప్ప పిళ్లై, చొక్కలింగం పిళ్లై, బాలసరస్వతి వంటి ఉద్ధండుల దగ్గర యామిని తొలుత భరతనాట్యం అభ్యసించారు. పిమ్మట ఆమెలోని కళాతృష్ణ పంకడ్ చరణ్‌దాస్, కేలూచరణ్ మహాపాత్రల శిష్యరికంలో లాస్యపూరితమైన ఒడిస్సీ నృత్యాన్ని నేర్చుకునేలా చేసింది. భరతనాట్యంలో ఆంగికాభినయం, ఒడిస్సీలో లాస్యాభినయంతో తృప్తి పడని ఆమె- సాత్త్వికాభినయాన్ని అభ్యసించాలన్న తపనతో కూచిపూడి నాట్యాన్ని నేర్చుకున్నారు.

భరతనాట్యం, కూచిపూడి, ఒడిస్సీ నృత్యరీతులతో పాటు కర్ణాటక సంగీతం, వీణావాదనలోనూ దేశం గర్వించదగ్గ ప్రజ్ఞాశాలి యామినీ కృష్ణమూర్తి. ఈ దిగ్గజ కళాకారిణిని దేశ అత్యున్నత పౌర పురస్కారాలైన పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ వరించాయి. తెలుగు జాతి అనర్ఘ రత్నమైన ఆమె స్మృతిపథంలో...

## పూర్ణ తిలకం

యామినీ పూర్ణతిలకం పండిత వంశంలో పుట్టారు. తండ్రి కృష్ణమూర్తి ఆమెను కూడా పండితురాలిని చేయాలనుకున్నారు. అనుకోవడమే కాదు చేశారు. అందుకోసం రెండు ఇళ్లు, కొంత పొలం కూడా

* డా. పురాణపండ వైజయంతి

అమ్మేశారు. "మా నాన్నగారికి నన్ను విద్వాంసు రాలిని చేయాలని బలమైన కోరిక ఉండేది. నేనా అస్సలు కుదురులేని అమ్మాయిని. ఎప్పుడు చూసినా చెట్లు ఎక్కడం, గోడలు దూకడం ఒక్క క్షణం కూడా కదలకుండా కూర్చునేదాన్ని కాదు. నాలో నాన్నగారికి ఏమి కనిపించిందో కాని, నా ఏడవ ఏటే భరతనాట్యం నేర్పించడం ప్రారంభించారు. పది సంవత్సరాల వయసు వచ్చేనరికి నాట్యంలో నైపుణ్యం సాధించాను," అని తన నాట్య ప్రస్థాన ప్రారంభం గురించి వివరించారు.

## రుక్మిణి అరండల్ వద్ద శిక్షణ

చెన్నైలోని రుక్మిణీ అరండేళ్ కళాక్షేత్రకు తీసుకు వెళ్లారు తండ్రి. యామిని నాట్యానికి ముగ్ధులయిన రుక్మిణీ అరండేళ్, ఆమెకు తన దగ్గరే నాట్యశిక్షణ ప్రాంభించారు. అతి తొందరలోనే యామిని అత్యున్నత శిఖరాలకు చేరుకున్నారు. భరతనాట్యమే కాకుండా ఇతర నాట్యాల మీద కూడా ఆవిడకు క్రమేపీ మక్కువ పెరిగింది. 'నువ్వు నాట్యం చేయాలనుకుంటే చేసై, లేకపోతే నిరాశ చెందుతావు,' అని తండ్రిగారు పలికిన పలుకులు యామినికి టానిక్‌లా పనిచేశాయి.

## కూచిపూడి, ఒడిస్సీ

భరతనాట్య పెనుగాలికి రెపరెపలాడుతున్న కూచిపూడి నాట్యాన్ని నిలబెట్టాలనే కోరిక కలిగింది యామినికి. ఆ నాట్యానికి చెన్నైలో ఆదరణ లేని రోజుల్లో, కూచిపూడి వైభవానికి పాటుపడ్డారు. అది చాలా చిత్రంగా జరిగింది. "వేదాంతం లక్ష్మీనారాయణ గారు నా గురించి విని, మా ఇంటికి వచ్చి, 'తెలుగు ఇంటి ఆడపడుచువి, కూచిపూడి నేర్చుకోకపోతే ఎలాగ,' అని, 'దశావతారాలు' నేర్పారు. ఆ తరవాత నెలరోజులకే ఆయన కాలం చేశారు. ఆయన వేసిన బీజం నాలో బలంగా నాటుకుంది.

కూచిపూడిని నా భుజస్కంధాల మీదకు ఎత్తుకున్నాను. నా దీక్ష చూసి, వెంపటి చినసత్యం, 'తాను చలనచిత్రాలకు పనిచేయనని, తన జీవితాన్ని కూచిపూడి నాట్య అభివృద్ధికి అంకితం చేస్తా,'నన్నారు అంటూ తన కూచిపూడి ప్రస్థానం గురించి వివరించారు. ప్రముఖ ఒడిస్సీ ఆచార్యులు కేలూచరణ్ మహాపాత్ర దగ్గర ఒడిస్సీ నృత్యం అభ్యసించారు.

"నేను మూడు గంటలపాటు చేసే నా నాట్య ప్రదర్శనలో కూచిపూడి, భరతనాట్యం, ఒడిస్సీ ఒక్కో గంటసేపు ప్రదర్శించేదాన్ని. మరొక విషయం చెప్పాలి. నాకు పండుగలన్నీ నాట్యవేదిక మీదే జరిగేవి. ప్రతి పండుగ సందర్భంలో నిర్వహించే వేడుకలలో నా నాట్యం తప్పనిసరిగా ఉండటమే ఇందుకు కారణం," అని వివరించారు.

## ప్రభావితం చేసిన ఆలయాల శిల్ప భంగిమలు

యామినీ కృష్ణమూర్తి ఇల్లు, చిదంబర నటరాజ దేవాలయానికి చాలా దగ్గర కావడంతో, నిత్యం దేవాలయ కుడ్యాల మీద కొలువుతీరిన శిల్పాల భంగిమలు ఆమె మీద చెరగని ముద్ర వేశాయి. "రోజూ గుడికి వెళ్లేదాన్ని. ఆ శిల్పాలు చూసి ఇంటికి వచ్చాక, అదే భంగిమలో నిలబడేదాన్ని. ఇంకా మా ఇంటి వెనకాల పంటపొలాలలో నిత్యం ఆడుతుండేదాన్ని. నేను నాట్యభంగిమలు, ముద్రలు అందంగా పెట్టడానికి ఇది ఒక కారణం అయి ఉంటుంది," అన్నారు యామిని.

## ఏకాంతం ఇష్టం

ఒక్కోసారి అలసిపోయినా, నా గురించి నేను ఆలోచించుకోవడానికి అనుకూలమైన వాతావరణం ఉండేది కాదు. డ్యాన్స్ ప్రాక్టీస్, ప్రదర్శనలతో గడిచిపోయింది నా జీవితమంతా. పండుగలు, వేడుకలు అన్నీ నాట్యవేదిక మీదే సాగాయి. క్రమేపీ వేదాంతం అలవడింది. మై వ్యూ ఆఫ్ లైఫ్ ఈజ్ డిఫరెంట్ ఫ్రమ్ అదర్స్. నేను నాట్యం చేస్తే ప్రేక్షకులు కొట్టే తప్పట్లే నాకు ఉత్సాహాన్నిచ్చాయి. భౌతిక వాంఛలకు దూరంగా ఉండాలనుకున్నాను. కారుణ్యం అలవర్చుకోమని చెప్పిన బౌద్ధం అంటే చాలా ఇష్టం.



### నాన్నగారి ఆలోచనే ప్రేరణ

'వేదాంతం రాఘవయ్య' గారి రైతుబిడ్డ సినిమా చూశాక నాకు నాట్యం నేర్పించాలనే కోరిక కలిగిందట నాన్నగారికి. అప్పటికే వెంపటి పెదసత్యం, చిన సత్యం, పసుమర్తి కృష్ణమూర్తి వీరంతా సినిమాలకి వెళ్లిపోయారు. వేదాంతం లక్ష్మీనారాయణగారి దగ్గర నా కూచిపూడి నాట్యం ఆరంభమైంది. ఆయన మరణం తరవాత ఏలూరు వెళ్లి చింతా కృష్ణమూర్తిగారి దగ్గర భామాకలాపం నేర్చుకున్నాను.

### కూచిపూడికి ప్రచారం

సంగీత నాటక అకాడెమీ వారు భరతనాట్యం, కథక్, కథకళి, ఒడిస్సీ వంటివాటిని మాత్రమే సంప్రదాయ నృత్యాలుగా ఎంచుకున్నారు. కూచిపూడికి ఆదరణ పోయింది. నేను కూచిపూడిని విస్తృతంగా ప్రచారం చేయాలని నిశ్చయించుకున్నాను. దేశమంతా తిరిగి ప్రదర్శనలిచ్చాను. కూచిపూడిని సంగీత నాటక అకాడెమీలో ఎంచుకునేలా కృషి చేశాను.

### మారిన నాట్యశైలిపై ఆవేదన

ఒకప్పుడు నాట్యానికి వెళ్లడమంటే దేవాలయానికి వెళ్తున్నట్లు భావించేవారు. ఇప్పుడంతా మారిపోయింది. నేను నాట్యం కోసమే పుట్టాను. నా జీవితాన్ని నాట్యానికే అంకితం చేశాను. వివాహానికి దూరంగా ఉన్నాను. మధ్యప్రదేశ్‌లో బందిపోట్ల దగ్గర సైతం రెండుసార్లు ప్రదర్శన ఇచ్చాను. నాన్నగారు భయపడొద్దని చెప్పారు. వారు నా నాట్యం మెచ్చుకోవడమే కాదు, నన్ను బిజిలీ అన్నారు.

### నిధులు అవసరం

అకాడెమీ అంటే బిల్డింగ్ కాదు కదా, పిల్లలకు నాట్యం నేర్పాలి. ఇందుకోసం ఫండ్స్ కావాలి. అవి ఉంటే నాట్యం మీద బాగా దృష్టి కేంద్రీకరించగలుగుతాను. ఒక్కో రిహార్సల్‌కు సంగీతకారులకు పది వేలు ఇస్తుంటే, ఎంత డబ్బున్నా చాలట్లేదు.

### అది మధురానుభూతి

మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ సమక్షంలో 'క్షీరసాగరమథనం' నృత్యరూపకం ప్రదర్శించడం ఒక మధురానుభూతి.

ఇందిరాగాంధీకి నేనంటే చాలా ఇష్టం. ఢిల్లీలో ఏ ప్రభుత్వ కార్యక్రమం ఉన్నా, ఏ పండుగ సంబరాలు ఉన్నా వెంటనే, 'యామిని ఉందా,' అని అడిగేవారు..

గుంటూరులో నాట్య ప్రదర్శన ఇచ్చి వారి ప్రశంసలు పొందితేనే నేను గొప్పదాన్ని అని అన్నారు చాలామంది. నా నాట్యంతోనే వారి విమర్శలకు సమాధానమిచ్చాను.

కలకత్తా ప్రజలను చూస్తే 'ఆర్ట్ ఈజ్ ఎవ్రీవేర్ ఇన్ దెయిర్ హార్ట్స్' అనిపిస్తుంది.

మేమిద్దరం తండ్రీకూతుళ్లలా కాదు, అంతకు మించిన బంధం ఉండేది. ఆయన మరణం నాకు జీవితాంతం బాధనే మిగుల్చుతుంది.

నేను లోన్లీ పర్సన్ కాను, ఎలోన్‌గా ఉంటాను, డిలైటెడ్‌గా ఉన్నాను.

నాట్యానికి స్వర్ణయుగం మళ్లీ వస్తుంది. ✻

# వెన్నెల్లో ఆడపిల్ల



## యండమూరి వీరేంద్రనాథ్



**జరిగిన కథ**

చదరంగం పోటీలో పాల్గొనడానికి వచ్చిన రేవంత్‌కి ప్రభాకర్ నిమ్మకాయ ఇస్తాడు. ప్రభాకర్‌తో తలపడిన రేవంత్ గెలుపుకు అడుగు దూరంలో ఉండగా అతను హిప్నటైజ్ చేస్తున్నాడని ఆరోపిస్తాడు ప్రభాకర్. రేవంత్ జేబులో సీతారాం ఇచ్చిన నిమ్మకాయ దొరుకుతుంది. వార్తాపత్రికల్లో పతాకశీర్షికలతో రేవంత్ హిప్నాటిజమ్ గురించిన వార్తలు వస్తాయి. రేవంత్ తన ఉద్యోగానికి రాజీనామా చేయాలనుకుంటాడు. రేవంత్‌ని బ్లయిండ్ ఫోల్డు ఆడమని సలహా ఇస్తుంది వెన్నెల్లో ఆడపిల్ల. బ్లయిండ్ ఫోల్డులో రేవంత్ నెగ్గుతాడు. జేమ్స్ పెళ్లి చేసుకుంటానని చెప్తాడు రేవంత్‌తో.

12

"చాలా విచిత్రమైన వ్యక్తిలాగా ఉన్నాడే," అన్నదామె.

"అవును. సరిగ్గా మనకు వ్యతిరేకం," అన్నాడు రేవంత్. "మనం నెలరోజులు పాటుపడే మథనని అతడు రెండు నిముషాల్లో నిజాయితీగా తోసి పడేసేడు."

"కానీ అతని వాదనలో ఎక్కడో లోపం ఉంది," అందామె. "ఇరవై నాలుగ్గంటల బిజీబిజీ జీవితంలో చిన్న ఫిసికల్ అవసరమే కాదు. వివాహం, వ్రతం, పిల్లలతో దాగుడుమూతలులాంటి చిన్న చిన్న అనుభూతుల కోసం కూడా మనిషి జీవిస్తాడు. అసలు బిజీ బిజీ అంతా ఎందుకు? జీవించటం కోసమే కదా. మరి జీవించటం ఎందుకు? ఆనందం కోసమే కదా. ఆ ఆనందం ఎలా వస్తుంది? అనుభవం వల్లే కదా. మరి వివాహం అనుభవం కాదూ, కేవలం 'అవసరం' అని ఎలా చెప్పగలము. నిజం చెప్పండి. నేను మొదటి సారి ఫోన్ చేసినప్పుడు మీకు ఎలా అనిపించింది?"

"ఆ రాత్రంతా మీ కంఠమే వినిపించింది. వాలుగా పక్కమీద పడుకొన్న ఒమ్మాయి గోదావరి లాంటి జడని ముందుకు జార్చుకుని, చెవికి ఫోన్ అన్చుకుని మాట్లాడే దృశ్యమే కళ్లలో మెదిలింది."

"అంత చక్కటి అనుభూతిని ఏ మెటీరియలిస్టిక్ కొలమానంతో కొలుస్తాం? జీవితం అంటే చక్కటి అనుభూతుల పుష్పగుచ్ఛమే కదా."

"అవును, అందుకే..." అంటూ చప్పున ఆపుచేశాడు.

"ఏమిటి ఆగారేం? చెప్పండి."

"ఏంలేదు, ఏంలేదు."

"నాకు తెలుసు మీరేం చెప్పదల్చుకున్నారో," అంది .

"ఏమిటీ?"

"నా ఫోన్ నెంబర్ మీరు ఎప్పుడో కనుక్కున్నారు. అది చెప్పేస్తే ఈ దాగుడుమూతలు ఉండవనీ, నెల రోజుల చివరివరకూ దీన్ని ఇలా సరదాగా లాగాలనీ అనుకుంటున్నారు. అవునా!"

రేవంత్ అప్రతిభుడయ్యాడు. నిజానికి అతడు నెంబర్ని కనుక్కున్నాడు. కానీ చెప్పలేదు. అతడికి ఈ పరీక్షలో నెగ్గటంకన్నా అమ్మాయితో ఏడిపింపబడటమే సరదాగా ఉంది. చివరికి ఈ విషయం కూడా ఆ అమ్మాయి కనుక్కున్నదంటే... 'మైగాడ్' అనుకున్నాడు.

"కనుక్కున్నాను. కానీ కొద్దిగా కన్ఫ్యూజ్ అయ్యాను. అందుకే సంశయించాను," అన్నాడు.

"ఎలా?"

"మూడో అంకె సున్నా అని తేలిపోయింది. కానీ చివర మూడు అంకెల్ని ఒకదానితో ఒకటి హెచ్చవేస్తే 24 వస్తుంది అన్నారు. ఒక అంకె సున్నా ఉంటే- అంతా సున్నాయే అవ్వాలి కదా!"

"అవ్వాలి! కానీ మీరు సున్నా లెక్కలోకి తీసుకో రనుకున్నాను."

"నిజానికి తీసుకోలేదు. తీసుకోక పోతేనే వస్తుంది. I ATE NOTHING FOR SIX HOURS. సరి అయిన అర్థం 18046. ఆ నెంబర్ అది కాకపోతే 18226 అయ్యుండాలి. ఈ రెండు నెంబర్లూ ఎనిమిదో క్లాసు కుర్రవాడు రెండు నిముషాల్లో కనుక్కుంటాడు."

"ఆ నెంబర్లకి చేశారా ఏమిటి కొంపదీసి."

"చేసేను."

"ఎవరివి ఆ నెంబర్లు."

"పిచ్చాసుపత్రి, కాన్సర్ ఆసుపత్రులవి."

అవతల్నుంచి తెరలు తెరలుగా నవ్వు. కొంచెం సేపటికి నవ్వాపుకొని, "పర్లేదు. మీరు నిజానికి చాలా దగ్గరికి వచ్చారు," అన్నది. "...కానీ చివర్లో కొద్దిగా పపవిలో కాలు వేసేరు. ప్రయత్నించండి. తొందర్లోనే దొరకవచ్చు. ఎనిమిదో క్లాసు కుర్రవాడి కన్నా కొద్దిగా బెటరు తెలివితేటలు ఉపయోగించండి. టైమ్ కూడా ఎక్కువ లేదు. నాల్రోజులే ఉంది."

"ఆ టైమ్ చాలు. ఇంతకీ నా ఉత్తరం ఏది?"

"నేను వ్రాయటమే కాని మీరు నాకు వ్రాయరా?"

"నేనా? వ్రాసినా ఏ అడ్రసుకి పంపను?"

"మీరు వ్రాయండి. నేను తీసుకుంటాను."

"అయితే ఇప్పుడే వ్రాస్తాను. ఎలా పంపాలో గంట తరువాత ఫోన్ చేసి చెప్పండి."

"ఇది మీ మొదటి ప్రేమలేఖ మాష్టారూ! గంటలో పూర్తవుతుందంటే నేను నమ్మను. సాయంత్రం అయిదింటి వరకూ కుస్తీ పట్టాల్సిందే. అప్పుడు ఫోన్ చేస్తాను," అంటూ డిస్కనెక్టు చేసింది.

ఫ్యూన్తో గులాబి రంగు లెటర్ ప్యాడు తెప్పించాడు.

ఆమె చెప్పింది నిజమే. అసలు సంబోధనే కష్టమైంది. 'ప్రియమైన మీకు' అనాలా అన్న మీమాంస మీద రెండు కాగితాలూ; నమస్తే అనాలా? వద్దా? అన్న అనుమానం మీద రెండు కాగితాలూ చినిగి పోయాయి. ఆ విధంగా మొత్తం కాగితాలన్నీ అయిదు నిముషాల్లోనే చెత్తబుట్టలోకి జేరుకున్నాయి.

ఇక లాభం లేదని ముందు రఫ్ వ్రాయటం ప్రారంభించాడు. 'నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను,' అని వ్రాద్దామనుకున్నాడు. ప్రపంచంలో అంతకన్నా నాన్సెన్సికల్ వాక్యం మరొకటి ఉండదని చింపేసాడు. 'నా జీవితపు ఆఖరి క్షణాల్లో చావుకి ముందు ఎవరైనా నన్ను, నీ జీవితం మొత్తంలో మరపురాని ఘట్టం ఏమిటి రేవంత్ అని అడిగితే- వెన్నెల్లో ఆడపిల్లతో ఫోన్లో మాట్లాడటం' అని వ్రాద్దామనుకున్నాడు. 'కేవలం మాట్లాడటమే చాలా?' అని వేళాకోళం చేస్తుందని విరమించుకున్నాడు.

ఎటూ తోచలేదు. వ్రాస్తున్నాడు. చింపేస్తున్నాడు. ఎన్నెన్నో భావాలు. ఎన్నో కాగితాలు.

మూడయింది. నాలుగయింది. ఐదయింది.

ఫోన్ మ్రోగింది. "వ్రాసేరా?"

"ఆఁ" అని అబద్ధమాడేడు.

"ఎలా అందించాలి?"

"నేనే వచ్చి తీసుకుంటాను."

ఎగ్జయిటింగ్గా, "ఎక్కడ?" దాదాపు అరిచాడు.

"మీ ఆఫీసులోనే."

ఒక్కసారిగా రేవంత్ వంట్లో రక్తం వేగంగా ప్రవహించసాగింది.

"మీరే వస్తారా?"



"ఆ నేనే, స్వయంగా."

"ఎప్పుడు?"

"ఇప్పుడే బయలుదేరుతున్నాను," అందామె.

"మీ ఆఫీసు వరండాలో విజిటర్లు కూర్చొనే కుర్చీ క్రిందగా ఆ కవరు పెట్టండి. నేను వచ్చి తీసుకుంటాను. అయితే మీరు మాత్రం అక్కడ దొంగతనంగా దాక్కొని చూసే ప్రయత్నం చెయ్యకూడదు. ఈ షరతు మీకు ఓకేనా?"

"ఓ.కే. మిమ్మల్ని చూడను. అసలా ప్రాంతంలోనే ఉండను. మీమీదొట్టు."

"మీరు క్రిందకి వచ్చి మీ కారు దగ్గర నిలబడి ఉండండి. మిమ్మల్ని అక్కడ చూసి నిర్ధారణ చేసుకుని నేను విజిటర్ కుర్చీల దగ్గరకి వెళ్తాను."

"సరే అయితే," ఫోన్ పెట్టేసి లెటర్ పాడ్లో చివరి కాగితం తీసుకున్నాడు. దానిమీద ఏమీ వ్రాయకుండా కవర్లో పెట్టి అతికించేడు. కవర్ మీద మాత్రం, 'ఓ వెన్నెలమ్మాయీ! ఎన్నో భావాలు, ఎన్నెన్నో ముచ్చట్లూ... చెప్పాలనుకున్నవన్నీ కట్ట దాటి కలగాపులగమైతే మిగిలేది స్వచ్ఛమయిన శూన్యం. రేవంత్,' అని వ్రాశాడు.

తరువాత ఇంటర్ కమ్లో జేమ్స్కి జరిగింది చెప్పాడు.

"జేమ్స్. నువ్వు నాకో సాయం చెయ్యాలి. ఆ అమ్మాయి పప్పులో కాలేసింది. నన్ను అక్కడ ఉండొద్దని అన్నదే కాని, స్నేహితులెవర్నీ ఉంచకూడదు అనలేదు. నువ్వు అక్కడ దాక్కో. ఆ అమ్మాయిని ఫాలో అయి ఇంటిని పట్టుకో."

సాయంత్రం అయిదవటం వల్ల ఆఫీసు దాదాపు నిర్మానుష్యంగా ఉంది. ఇద్దరూ విజిటర్స్ వరండాలోకి వెళ్లారు. రేవంత్ కుర్చీ క్రిందుగా కవర్ పెట్టి, "నేను పోర్టికోలోకి వెళ్తున్నాను," అని క్రిందికి పరుగెత్తాడు. పార్టీషన్ చాటున నిలబడ్డాడు జేమ్స్. అయిదున్నర అయినట్టు గంట కొట్టింది.

లాంజ్ వెనుక చీకట్లో నిలబడి చూస్తున్న జేమ్స్కి, కారు దగ్గర నిలబడిన రేవంత్కి టెన్షన్తో చెమట్లు పడుతున్నాయి. వచ్చి ఆగిన ప్రతీ కారు వంకా తొంగి చూస్తున్నాడు రేవంత్.

అయిదు నిముషాలు గడిచినయ్... పది నిముషాలు.

జేమ్స్ విసుగ్గా వాచీ చూసుకున్నాడు. తమ ప్లాన్ గ్రహించి అమ్మాయి రావటం మానేసిందేమో అన్న అనుమానం కల్గింది. పది నిముషాలు గడిచాక రేవంత్ నిశ్శబ్దంగా వచ్చి, జేమ్స్ వెనగ్గా చెవిలో, "ఏమిటి రాలేదా?" అని గుసగుసలాడేడు.

"ఊహూ," అన్నాడు జేమ్స్.

అంతలో రేవంత్ దృష్టి కుర్చీ క్రింద తాము పెట్టిన ఉత్తరం పక్కనే ఉన్న మరో కాగితం మీద పడింది. హడావుడిలో దాన్ని చూసుకోలేదు. చప్పున వెళ్లి ఆ కాగితాన్ని చూశాడు.

'విజిటర్స్ కుర్చీ కింద వద్దు. పై అంతస్తులో నీళ్ల టాంక్ పక్కన పెట్టండి,' అని అందులో ఉంది.

స్నేహితులిద్దరూ మొహమొహాలు చూసుకున్నారు. "కవర్ పడేసేటప్పుడు దీన్ని చూడకపోవటం మనదే తప్పు. పాపమా అమ్మాయి ఎప్పటి నుంచో అక్కడ ఎదురుచూస్తూ ఉండి ఉంటుంది. ఏమీ తెలియనట్టూ నేను వెళ్లి ఈ కవరు అక్కడ పెట్టేసి వెళ్లిపోతాను. నువ్వు చాటున ఉండు," అంటూ మొదటి అంతస్తుకు పరుగెత్తాడు.

టాంకు పక్కన కవరు పెట్టబోతూంటే ఇంకో చీటీ కనబడింది. 'ఇక్కడా వద్దు, నాలుగో అంతస్థులో టాయిలెట్ తలుపు పక్కన పెట్టండి,' అని. అక్కడికి వెళితే మూడో అంతస్థని వ్రాసి ఉంది. స్నేహితులిద్దరూ పట్టు వదలని విక్రమార్కుల్లా ఒక అంతస్థు నుంచి ఒక అంతస్థుకి రొప్పుతూ పరుగెడుతున్నారు. అరగంట అయ్యాక ఆఖరి చీటీ దొరికింది. 'చాలా కష్టపడ్డారు. ఇక మీ గదికి వెళ్లండి,' అని వ్రాసుంది.

రేవంత్ హతాశుడయ్యాడు.

"బహుశ మన ప్లాన్ గ్రహించి ఉంటుందేమో గురూ," అన్నాడు జేమ్స్.

"అలా అయితే తను ఓడిపోయినట్లేగా!" అంటూ తన గది తలుపు తీయబోతూంటే నౌకరు

రేవంత్‌తో, ‘‘అమ్మాయిగారు ఇప్పటివరకూ మీ గురించి చూసి వెళ్ళిపోయారు సార్,’’ అన్నాడు.

రేవంత్ తెల్లబోయి, ‘‘ఏ అమ్మాయిగారు?’’ అని అడిగాడు.

‘‘మీ మామయ్యగారి కూతురట.’’

రేవంత్, జేమ్స్ ఒకర్నొకరు చూసుకున్నారు. గదిలో ఖాళీ చెత్తబుట్ట చూసిన రేవంత్ మనసులో క్షణంలో ఎన్నో ఆలోచన్లు. ‘మామయ్య కూతుర్ని’ అని చెప్పి, తన గదిలో తీరిగ్గా కూర్చుని, తాను ఖరాబు చేసిన కాగితాలన్నింటినీ ఏరి మూటగట్టుకు తీసు కెళ్ళిందన్న మాట. ఈవిడ ఇక్కడ వాటిని తాపీగా కట్టగడుతూంటే, తనేమో పెద్ద డిటెక్టివ్‌లా ఖాళీ కవర్ పట్టుకుని అంతస్థులన్నీ తిరిగాడు.

మొదటి ప్రేమలేఖ వ్రాసేవాడు తప్పకుండా పాతిక కాగితాలు పాడు చేస్తాడనీ, ఫెయిర్‌గా వ్రాసిన ఆఖరి ఉత్తరం కన్నా రఫ్ ఉత్తరాల్లో అసలు మనసు తెలుస్తుందనీ, హిపోక్రసీ ఉండదనీ, అవే అసలైన ప్రేమలేఖలనీ తెలిసే, ‘పర్లేదు, సాయంత్రం వరకూ వ్రాయండి,’ అని నాజూగ్గా టైమ్ ఇచ్చింది. తను ఆ వలలో చులాగ్గా పడిపోయాడు.

‘ఇడియట్,’ అని తనని తాను తిట్టుకున్నాడు రేవంత్.

జరిగిందంతా చూస్తున్న జేమ్స్, ‘‘ఇక ఇది లాభంలేదు గురూ. ఈ అమ్మా యెవరో మనం అనుకున్న దానికన్నా తెలివయినదాన్లా ఉంది. ఈ అమ్మాయి గురించి తెలుసుకోగలిగినవాడూ, ఆమె నెంబరు కనుక్కోగలిగినవాడూ ఒక్కడే ఉన్నాడు,’’ అన్నాడు.

‘‘ఎవరతను?’’ అడిగాడు రేవంత్ ఉత్సాహంగా.

‘‘ఓ కంప్యూటర్ టెక్నాలజిస్ట్. అంతేగాదు. గణిత శాస్త్రంలో దిట్ట. రేపే ఆయాన్ని కలుద్దాం,’’

‘‘పేరు?’’

‘‘పండిత పిచ్చయ్యశాస్త్రి.’’

❉

‘‘నమస్కారము. మేము లోపలికి ప్రవేశించ వచ్చునా?’’

పని చేసుకుంటున్న రేవంత్ తలెత్తి చూశాడు. నుదుటిమీద బొట్టుతో, నెత్తిమీద చిరు పిలకతో, చేతిలో సంచితో తలుపు దగ్గర ఒక వ్యక్తి నిలబడి ఉన్నాడు. ఆఫీసుకిలా జ్యోతిష్కులు వచ్చి ఎవరి కెప్పుడు ప్రమోషన్లు వస్తాయో చెప్పటం అలవాటే. కొంతమంది చిలకల్ని కూడా తెస్తూ ఉంటారు.

‘‘ఎవరు మీరు?’’ అని అడిగాడు.

‘‘మమ్ముల పండిత పిచ్చయ్యశాస్త్రుల వారందురు.’’

రేవంత్ అదిరిపడి ఆ వ్యక్తి వైపు చూశాడు. జేమ్స్ చెప్పినట్టూ ఇతడు ఎలక్ట్రానిక్ గ్రాడ్యుయేట్, కంప్యూటరు టెక్నాలజిస్ట్ కాడేమో అన్న అనుమానం వచ్చింది. ‘‘మీరు...’’ అన్నాడు సందిగ్ధంగా.

‘‘నేను ఋణ విద్యుదాంక గణశాస్త్ర పట్టభద్ర సాంకేతిక నిపుణుడను. జేమ్స్ నామధేయుడు పంపగా వచ్చితిని.’’



"అంటే ఎలక్ట్రానిక్ టెక్నాలజీయా!" అనుమానంగా అడిగాడు రేవంత్.

"ఆంగ్లములో చెప్పవలెనన్న అంతియే. కానీ మా తండ్రి వేదపారంగతుడు. మా తండ్రిగారి తండ్రి పండిత పురుషోత్తముడు. అటువంటి శోత్రియ వంశములో పుట్టిన నేను ఈనాడు ఈ ఆంగ్లభాషను అభ్యసించిన కారణముగా సంప్రదాయమును వదులుకోలేను. అందుకే నా ఈ వేషధారణ, భాషా ఉచ్చారణ. దీన్ని చూసి మీరు బెదరకుండా, నా మేధాసంపత్తిని సంశయించక, మీ కష్టము చెప్పుడు."

"ఒక బాలికను నేను ప్రేమించితిని. ఆమె మెదడు ఒక అణుగణాంక పెట్టె. ఆమె ఇంటి శబ్ద గ్రహణ యంత్ర సంఖ్యను కనుగొనవలెను," అన్నాడు రేవంత్.

ఈ లోపులో జేమ్స్ లోపలి వచ్చాడు. అంతలో ఫోన్ మ్రోగింది. రేవంత్ కన్నా ముందే ఆయన రిసీవర్ అందుకున్నాడు.

"అవును బాలికా. ఇది రేవంతుని శబ్దగ్రహణ యంత్రమే. అతనిక్కడే ఉన్నాడు. కానీ అతడి తరపున నేను కొన్ని ప్రశ్నలడుగుదును. సంశయింపక జవాబు ఇమ్ము," అంటూ తనెవరో ఆమెకి చెప్పాడు. ఆ అమ్మాయి ఏం మాట్లాడుతుందా అని రేవంత్ ఊపిరి బిగపట్టి చూస్తున్నాడు.

"ఇప్పుడు నా అపూర్వ మేధాసంపత్తి ఉపయోగించి నీ అంకెను కనుగొనెదను. ఈ ప్రశ్నలు చాలా తెలివైనవి. జాగ్రత్తగా సమాధానాలు ఇవ్వవలెను సుమా!"

"ఇచ్చెదను, ఇచ్చెదను, అడుగుడు ఋణ విద్యుదాంక గణ విజ్ఞాన శిరోమణీ," అవతల్నుంచి అన్నదా అమ్మాయి.

"వేలుతో నీ యంత్రమును తిప్పునప్పుడు మొదటి అంకె తిప్పుటకు పట్టు కాలము కంటె రెండో అంకె తిప్పుటకు పట్టుకాలము ఎన్ని రెట్లు ఎక్కువ?"

"రెండు రెట్లు ఎక్కువ."

"అనగా నీ ఉద్దేశ్యం మొదటి అంకె ఒకటయిన రెండో అంకె రెండగునా?"

"మీరు పప్పులో కాలు వేసిరనుటకు విచారించుచున్నాను. ఒకటి పక్కనే రెండు ఉండును కావున చివరి వరకూ తిప్పుటకు పట్టు కాలము రెంటికి దాదాపు ఒకటే. తేడా చాలా కొద్దిగా ఉండును. రెండు రెట్లు ఉండదు."

పిచ్చయ్యశాస్త్రి గతుక్కుమని, "అపూర్వ మేధా సంపత్తి ఉన్న మాలాంటి మేధావులు ఇటువంటి చిన్న విషయమును మరచిపోవుటలో చిత్రమేమీ లేదు," అంటూ సర్దుకుని కాగితం, కలం తీసుకున్నాడు.

ఆమె, "టాన్ తీటా బై రూట్ ఆఫ్ వన్ ప్లస్ టాన్ స్క్వేర్ తీటా," అన్నది.

పిచ్చయ్యశాస్త్రి కంగారుగా, "మరియొకసారి చెప్పుడు," అన్నాడు. ఆమె మళ్ళీ చెప్పింది.

"మధ్యలో ఈ తీటా ఏమిది? నా తాట తీయుటకు?"

అదేమిటో చెప్పి, ఎందుకో వివరించినది. ఆమెతో మాట్లాడటం పూర్తి చేసి ఫోన్ పెట్టేసి, రేవంత్ వైపు తిరిగి, "తెలిసినది- తెలిసినది," అన్నాడు పిచ్చయ్యశాస్త్రి.

రేవంత్ విసుగ్గా, "ఏమి తెలిసినది? ఏమి తెలిసినది?" అని అడిగాడు.

"ప్రేమికుడా! ఈ బాలిక దూర శ్రవణయంత్ర సంఖ్య తెలుసుకోవలెనన్న నువ్వు మన పెద్ద బజారు నాలుగు దారుల కూడలి వద్దనున్న నెహ్రూ బొమ్మ దగ్గరకు పోవలెను."

"పోయి ఏమి చెయ్యవలెను?"

"పావురమును ఎగర వేయు నెహ్రూగారి కుడి చెయ్యి ఆయన శరీరమునకు ఏ కోణములో ఉన్నదో కనుగొనవలెను.".

"ఏడ్చినట్టున్నది."

"అలనాడు ప్రేమకై రాకుమారులు సప్త సముద్రములు దాటినారు. నీవీ మాత్రము చేయలేవా?"

రేవంత్ ఆలోచన్లో పడ్డాడు. జేమ్స్ ప్రోత్సహిస్తున్నట్టూ చూశాడు. రేవంత్ కొద్దిగా తటపటాయించి 'సరే' అన్నాడు.

ఆ రాత్రి పదకొండింటికి అతడూ, జేమ్స్ నల్ల బట్టలు వేసుకుని నెహ్రూ విగ్రహం దగ్గరకు చేరుకున్నారు.

అయితే అనుకున్నంత సులభంగా పని కాలేదు. టేపులు పట్టుకుని కొలుస్తుంటే బీటు కానిస్టేబిలు పట్టుకొన్నాడు. తాము అరేబియా దేశస్తులము కామనీ, శిల్పాలని స్మగ్లింగ్ చేసేవాళ్లము అసలే కామనీ ఎంత చెప్పినా విన్లేదు. 'సర్వే డిపార్ట్‌మెంటు వాళ్లము,' అని చెప్పారు కానీ, ఆ పోలీసు కొద్దిగా తెలివితేటలు ఉన్నవాడిలా కనబడ్డాడు. సర్వే డిపార్ట్‌మెంటువాళ్లు అర్ధరాత్రి ఎందుకు పనిచేస్తారని ఎదురు ప్రశ్న వేశాడు. పది రూపాయలిచ్చి తప్పించుకొనేసరికి తల ప్రాణం తోకకి వచ్చింది. చివరికి కోణం కనుక్కొని రాత్రికి రాత్రి పిచ్చయ్యశాస్త్రిగారి ఇంటికి వెళ్లేసరికి అర్ధరాత్రి దాటింది.

నిద్ర లేనట్టు పాపం ఆయన కళ్లు ఎర్రగా ఉన్నాయి. చుట్టూ వైర్లు, కాలిక్యులేటర్లు, గదంతా చెల్లాచెదురుగా పడి ఉన్న ఎలక్ట్రానిక్ ఇన్‌స్ట్రుమెంట్లు, లెక్కలేసిన కాగితాలు, వాటి మధ్యలో కూర్చుని ఉన్నాడు. నిన్న ఆ అమ్మాయి చెప్పిన దాని మీద ఇన్ని లెక్కలు వేసుంటాడని ఇద్దరూ అనుకున్నారు.

"నెహ్రూగారి చెయ్యి ఎనభై ఎనిమిది డిగ్రీలతో లేచి ఉన్నది. దీన్నిబట్టి ఏమి తెలియుచున్నది?" అని అడిగాడు రేవంత్.

శాస్త్రి వారివైపు అభావంగా చూశాడు. "టాన్ తీటా బై రూట్ అఫ్ వన్ ప్లస్ టాన్ స్క్వేర్ తీటా అని ఆ అమ్మాయి నాకు రహస్యముగా చెప్పినది. తీటా నెహ్రూగారి చేయి లేచిన కోణము. అంటే 88."

అంటూ లెక్కలు వెయ్యటం ప్రారంభించాడు.

ఆ తరువాత దానికి కొన్ని నెంబర్లు కలిపాడు. కొన్ని తీసేశాడు, కొన్నిటిని కాలిక్యులేటర్తో గుణించాడు. కొంచెంసేపు మాంత్రికుడిలా ఆలోచించాడు. కళ్లు తెరచి, "తెలిసినది," అన్నాడు. చిన్న లెక్క కోసం అంత కష్ట పడుతున్న ఆ లెక్కల మాంత్రికుడిని మనసులో మనస్ఫూర్తిగా అభినందిస్తూ, "ఏమి తెలిసినది?" అని అడిగ్గాడు జేమ్స్.

"రేవంతుని ప్రియురాలి టెలిఫోన్ నెంబరు."

స్నేహితులిద్దరూ ఉద్వేగంతో ఒక్కసారిగా, "ఎంత?" అని అడిగారు. రేవంత్ చేతులైతే టెన్షన్తో వణకసాగాయి.

"బాలకుడా! నీ ప్రియురాలి ఫోన్ నెంబర్ 99939."

ఒక్కసారిగా గాలి తీసేసినట్టు రేవంత్ వెనక్కి వాలి, "ఇట్స్ నాన్సెన్సికల్," అన్నాడు.

పిచ్చయ్యశాస్త్రి కోపంగా, "ఇది తప్పుటకు వీలేలేదు," అన్నాడు.

"మీరెక్కడో పొరపాటు పడ్డారు."

"మూర్ఖుడా...! మా మేధాసంపత్తి, నా సాంకేతిక నిపుణత, నా విజ్ఞానము, ప్రపంచంలో శాస్త్రవేత్తల పరిజ్ఞానమూ, వీటినే పరిహసించుచుంటివా," అని తిట్టాడు.

రేవంత్ నమ్రతగా, "వాటి సంగతి నాకు తెలీదు. ఈ నెంబర్ మాత్రం గన్ షాట్‌గా కాదు," అన్నాడు

"ఈ నెంబరే."

"ప్రపంచములో మరే నెంబరైనా కావొచ్చుగానీ ఇది మాత్రం కాదు."

"అంత ఖరాఖండీగా ఎలా చెప్పగలవు?"

"అది నా ఫోన్ నెంబరు కాబట్టి."

## 13

"డియర్ మీ....

నిన్నరాత్రి కారు లోపల కూర్చుని నెహ్రూ జంక్షన్ దగ్గర ఇద్దరబ్బాయిలు పోలీసుతో ఘర్షణ పడటాన్ని అద్దాలు పైకెత్తేసి చూడటం గమ్మత్తైన అనుభవం. ఏదో ఇంగ్లీషు పిక్చర్లో కామెడీ సీను గుర్తొచ్చింది.

చెంప మీద ఎవరో కొట్టినట్టయి రేవంత్ ఉలిక్కి పడ్డాడు. చదవటం ఆపి ఆ దృశ్యాన్ని ఊహించుకుని సిగ్గేసి, ఆలోచనలు ఆపుచేసి మళ్లీ చదవటం కొనసాగించాడు.

సరే. అది వదిలెయ్యండి. బావున్నారా? కొన్ని వద్దనుకున్నా వెంటాడుతూనే ఉంటాయి. అలాంటివి మీ జ్ఞాపకాలు. వాటి నుంచి తప్పించుకోవటానికి

ప్రయత్నించీ నిద్ర లేక, రాక, ఇక లాభం లేక ఊరుకున్నాను. కోయిల పాడే పాట కనురెప్పల చాటు నుంచి జాలువారుతుంది మన స్నేహం గుర్తొస్తే.

ఆనందం అనే త్రాసు, అనుభూతి అనే తులసీ దళాలకి తప్ప మరి వేటికీ తూగదనుకుంటా.

మీ 'రఫ్' ఉత్తరాలన్నీ చదివాను. అసలెలా సంబోధించాలా అన్నచోటే పది కాగితాలదాకా పాడు చేసినట్టున్నారు. మీ ఉత్తరాల్లో ఒక్కొక్క వాక్యం ఎంత బావుందో. ముఖ్యంగా ఒక వాక్యం నాకు బాగా నచ్చింది. 'నా ఈ భావాన్ని నీకు చెప్పటం కన్నా, నాలో నేను దాచుకుంటేనే మనసు అంతరంగపు పొరల్లో అది నిక్షిప్తమై సంతోషానిస్తుంది. చెప్పటం కన్నా చెప్పక పోవటంలో ఎక్కువ సంతోషం ఉంది కదూ?' అన్నది. పైకి మామూలుగా కనబడే మీరు లోలోన ఎంతో భావుకులు...! అవునా? నా అభిప్రాయం ఎప్పుడూ తప్పుకాదు. అది చదువుతూ ఉంటే చలం గుర్తొచ్చాడు. 'మనసు లేంది నువ్వు లేవు. నువ్వు లేనిది లోకం లేదు. లోకం లేనిది బాధలు లేవు. ఇంక ఆరాటమెవరికి? ఎవరి కోసం? విశ్వతేజస్సుకి అందక... మమతలో దాచుకొన్న మనసులోని నీడలే భేదాలు, ఖేదాలు, శోకాలు, రోగాలు... దేని నుంచీ నువ్వు వేరు కాదు. తెలిసేదీ, తెలుసుకునేది ఆనందమూ, అనుభవమూ... అన్నీ నువ్వే...' అంటాడు చలం. ఎంత గొప్ప భావాన్ని ఎంత చిన్ని చిన్ని మాటల్లో వివరించాడు!

పుట్టినరోజు నాడు ఏదైనా కొనుక్కోమని మొన్న నాన్నగారు ఇచ్చిన డబ్బుతో స్మగ్లింగ్ ఫోన్ పరికరాలు తెప్పించి, ఆ విషయం ఇంట్లో చెప్పలేదు. డబ్బుంటే నిర్లక్ష్యం ఎక్కువైందని అమ్మ ఓ రెండు గంటలు క్లాసు తీసుకుని టకటక ప్రైవేటు చెప్పేసింది. లెసనే కాదు నోట్సు కూడా ఇచ్చింది. ఈమధ్య మరీ అల్లరి చేస్తున్నానట!

అల్లరి అంటే జ్ఞాపకం వచ్చింది. మొన్నో చిలిపి పని చేసేను. మీ ఆఫీసు ఎదురి ఫ్లాట్ కిటికీలోంచి మీ ఆఫీసులోకి బైనాక్యులర్స్ పెట్టి నేనూ, నా స్నేహితురాలూ ఓ గంటసేపు వాదులాడుకుంటూ చూసేం. ఇంతకీ విషయం ఏమిటంటారా? మాటి మాటికి మీరు క్రాపు సర్దుకునేది కుడిచేత్తో అని నేనూ, ఎడమ చేత్తో అని నా స్నేహితురాలూ... మీరెవరితో ఏకీభవిస్తారు ఎడిటర్జీ? (కోపం వస్తే, అసలే నవ్వనా వద్దా అన్నట్టుండే మీ మొహం మరీ బావుంటుంది. నిజం). మా స్నేహితురాలందీ, 'మీ నుదురు గోదావరి తిన్నెలా ఉంది'ట. ఇంకా నయం. నోరు కృష్ణలంకలా ఉందనలేదు. ఇంకోసారి ఇలాంటి వెధవ కాంప్లిమెంటు చేశావంటే చంపేస్తా అన్నాను.

ఇక నా దినచర్య విషయానికొస్తే రెండు రోజుల్నుంచీ అమ్మా నాన్నా ఇంట్లోలేరు. నేనే గొప్ప పాకశాస్త్ర ప్రవీణురాలినన్నమాట. ఇంట్లో మిగతా వాళ్లకి కూడా నేనే పెద్ద దిక్కుని. మా బామ్మ కూడా పెద్ద దిక్కు ఉందనుకోండి. అచ్చు ముళ్లపూడి వెంకటరమణగారి స్పెసిమన్. అన్నీ పెళ్లిళ్లూ, సంసారాలూ. బామ్మతో మాట్లాడేటప్పుడు 'రక్షించు దేవుడా' అని పారిపోవాలని పిస్తుంది. బట్ ఐ లవ్ హర్. మా అరిస్టోక్రటిక్ వాతావరణంలో కాస్త తెలుగుతనాన్ని జ్ఞాపకం తెచ్చేది బామ్మే!

రేవంత్! నేను మీ దగ్గర మరీ చనువుగా ప్రవర్తిస్తున్నానా? మొన్న మీకు నేను 'చీకట్లో అమ్మాయి ముద్దుల కథ' చెప్పాక అదే అనిపించింది. ఎక్కడో చదివేను. 'ఆడదానికి తననేదో చేస్తారని భయం, చెయ్యాలనే కుతూహలం,' రెండూ ఉంటాయట. ఇదెంత వరకూ నిజమో తెలీదు కానీ, మీ దగ్గర మాత్రం రెక్కలు విప్పి విహంగంలా ఎగరాలనిపిస్తుంది.

ఆరోజు టాక్సీ దిగి ఇన్‌స్టిట్యూట్‌లో దాక్కొన్నాక, దూరంగా మిమ్మల్ని చూస్తుంటే పరుగెత్తుకు వచ్చి మిమ్మల్ని కలుసుకోవాలన్న కోర్కెను అతి కష్టంమీద అణచుకున్నాను. ఎందుకో తెలీదు కానీ కళ్లల్లో మేఘ మల్హార్ బుగ్గ వెంట సాగిన గుర్తు. ముఖేష్ పాట చెలిరే సజనీ' గుర్తొచ్చింది.

ముఖేషూ, సైగలూ, సురయ్యా గుర్తొస్తే రాత్రి కూడా ఒక కొత్త అందాన్ని సంతరించుకుంటుంది కదూ. అలా కాకపోయినా ఈ రాత్రి ఎంత బావున్నదో.

కరెంటు పోయింది. బైట సన్నగా వర్షం. కొవ్వొత్తి వెలుగులో ఇలా కూర్చొని వ్రాస్తోంటే గది నిండా మీ జ్ఞాపకాల అలలే. నేను మా అమ్మ బారి నుంచి రక్షించి దాచుకున్న కాసెట్‌లో 'మైతో ఎక్ ఖ్వాబ్ హూ' ఉంది. నాకా పాట ఎంతో ఇష్టం. అమ్మ మాత్రం ఎప్పుడూ తురకగోల అంటుంది. అయినా నేనంటే ఎంతో ప్రేమ. రేవంత్! కె.ఏ. అబ్బాస్ నవల 'జోకర్' చదివారా? నాకెంత ఇష్టమో! ఎన్నిసార్లు ప్రేమను ఇచ్చినా అది అతడి దగ్గరికే వెనక్కి వచ్చేస్తుంది. చాలా మెలోడి ఉంది కదూ. అబ్బాస్ నవలలకన్నా అతడి పొయిట్రి బావున్నట్టు అనిపిస్తుంది. 'వెన్ ది నైట్ పాల్స్' అని ఓ రచన చదివినట్టు గుర్తు. చాలారోజుల క్రితం బంగ్లాదేశ్ కవితలు ట్రాన్స్‌లేట్ చేసి ఓ మాగజైన్‌లో వేశారు ఎంత బావున్నాయో. జీవితాన్ని పరిమళింపచేయటానికి ప్రేమొక్కటే కారణం కాదనుకుంటా.

రోజుకు ఇరవై నాలుగు గంటలే పెట్టిన దేవుడు ఎంత స్వార్థపరుడా అని నాకు అప్పుడప్పుడు అనిపిస్తూ ఉంటుంది. పుస్తకాలూ... కవిత్వమూ... చిత్రలేఖనం... సైన్సూ... మెహదీ హసను పాటా... కోనసీమ కొబ్బరాకు కదలికా... ఇంత చిన్న జీవితంలో ఎంతని ఆస్వాదించుకోగలం? ప్రతి రంగమూ అఖాతమే. కొద్దిగా రుచి చూసే సరికే జీవితంలో చాలా భాగం గడిచిపోతోంది. నిజంగా దేవుడు పెద్ద శాడిస్టు కదూ!

ఇంతకు ముందు ఏక వాక్య ఉత్తరం ఒకటి వ్రాసాను కాబట్టి, ఇది మూడో ఉత్తరం. నాలుగోది చివరిదీ అయిన ఆఖరి ఉత్తరాన్ని రెండు మూడు రోజుల్లో వ్రాస్తాను. మీరు వ్రాసిన, నాకు ఇవ్వటానికి సిగ్గేసిన, చింపేసిన, చెత్తబుట్టలో పారేసిన ఉత్తరంలో నన్ను కదల్చిన 'మీ' వాక్యం ఒకటి ఇక్కడ వ్రాసి ఈ ఉత్తరాన్ని ముగిస్తాను. 'మీరు నన్ను నిజంగా ఇంతగా ప్రేమిస్తున్నారా? నా ఉద్దేశ్యం... మీరు నన్ను ప్రేమించటం కన్నా ప్రేమిస్తున్నానన్న 'భావాన్ని' ఎక్కువగా ప్రేమిస్తున్నారని. నిజమేనా?' ఇదీ మీ వాక్యం. ఇది చదివాక నాకు చాలా ఆనందం వేసింది.

'ఎక్కడ ప్రేమ ఉండునో అక్కడ అనుమానం ఉండును,' అన్నాడొక మహాకవి. మరి నామీద మీకు ఈ అనుమానం వచ్చిందంటే... థాంక్స్ మాష్టారూ. చదివినకొద్దీ ఎన్నో అర్థాలు స్ఫురించే ఈ వాక్యాన్ని ఎన్నిసార్లు చదువుకున్నానో. మళ్లీ నేనేమనుకుంటానో అని ఆ కాగితాన్ని కూడా చింపేసేరు కదూ. మనసులో భావాల్ని నాలా లొడలొడా వ్యక్తీకరించని మీరంటే అందుకే నాకిష్టం. మాట్లాడకుండా ఎప్పుడూ మౌనంగా, గంభీరంగా ఉండే వాళ్లందరూ తెలివయినవాళ్లు కాదు కానీ, తెలివైన వారందరూ మాటల ఎకనమిస్టులే.

పోతే- మీరంటే నాకెంత ఇష్టం అంటే నా నుంచి నేను పారిపోయి... మిమ్మల్ని చేరుకోవాలన్నంత ఇష్టం... విత్ లాట్స్ ఆఫ్ లవ్. రమ్య."

పి.యస్. మీరింకా నా పూర్తి పేరు కనుక్కోలేదు.

*(ఇంకా ఉంది)*



# ఏవో... కొన్ని గుర్తొస్తున్నాయి 3




ఆర్ట్ డైరెక్టర్ని పిలిచి, “అన్‌కాన్షస్‌లో వున్న మనిషిని ఒక కుళ్లు కాలవలో పడేసే సీను తియ్యాలండీ రాత్రికి,” అన్నాను.

“అలాగా. పడేది ఎవరైనా జూనియర్ ఆర్టిస్టా? లేకపోతే పెద్ద రేంజ్‌వాడా?” అడిగేడు ఆర్ట్ డైరెక్టరు.

“ఎందుకూ?” అన్నాను.

నవ్వేసినతను, “ఏంలేదు. ఇలాంటి సీన్ ఆ మధ్య మద్రాసులో తియ్యాల్సొస్తే మంచి ప్లేసులో తవ్వి గొయ్యి తీసేకా అందులో ఒక ఇరవై కేన్ల మినరల్ వాటర్ పొయ్యమన్నారంటా తమిళ హీరోగారు...” అన్నాడు.

అది విన్న నాకు ఆమధ్య రాజమండ్రి షూటింగ్ కొచ్చిన ఒక హీరోయిన్ స్నానానికి మినరల్ వాటర్ కావాలంటే కష్టపడి తెచ్చినా ప్రొడక్షన్ వాళ్ల కథ గుర్తొచ్చింది.

“మరి ఆర్టిస్టు పడాలి గదా... అందుకే అడుగుతున్నాను...” అన్నారా ఆర్ట్ డైరెక్టర్‌గారు.

“మినరల్ వాటర్ కాదుగానీ, మంచి వాటర్ చూసి పొయ్యండి. అందులో పడ్డ ఆర్టిస్టు మీద కొన్ని షాట్స్ తియ్యాలి మరి...” అంటే వెళ్లిపోయినా మనిషి, సరిగ్గా అయిదుగంటలకి తిరిగొచ్చి, “రెడీ... మనం దిగిన ఊర్వశి హోటల్ పక్కనే దొరికింది ప్లేసు,” అన్నాడు.

*

రాత్రి వాళ్ల మినీవేన్‌లో తీసుకొచ్చినా బాలరాజుని ఆ మురికిగుంటలో పారేసి వెళ్లిపోయారు విలన్లు.

అర్ధరాత్రెప్పుడో మెలకువొచ్చిన బాలరాజు అవస్థ పడతా లేచి కూర్చుని తనెక్కడ పడున్నాడో, ఏ స్థితిలో వున్నాడో తెలుసుకున్నాడు.

తననెంత దారుణంగా చావగొట్టేరో ముక్కలు ముక్కలుగా తల్చుకున్నాడు. అలా తల్చుకుంటానే

ఉండిపోయిన అతనికి చాలా కథల్తోపాటు ముళ్లపూడి వెంకటరమణగారి 'సాక్షి' కథ కూడా గుర్తొచ్చింది.

ఆ వూరితోపాటు చుట్టుపక్కలూళ్లలో జనాల్ని గజగజా ఒణికించే ఆరడుగుల పొడుగుండే ఫకీర్ని చూస్తే అంతా బెంబేలెత్తిపోతారు.

చింతాలు మర్డర్ కేసులో ఆ ఫకీరుకి ఎదురు సాక్ష్యం చెప్పిన తలుపులు అనే అమాయకుడి మీద పగబట్టినా ఫకీరుగాడు జైలు నుంచి బయటకొస్తున్నాడని తెల్సిన వూరంతా ఒణికిపోతుంది.

గజగజలాడిపోతున్న తలుపులు, పక్కనే ఉన్న ముత్యాలుతో, 'మరిపుడేంటి దారీ?' అన్నాడు.

'దారికేటుంది? ఎవడి దారాడిదే. నన్నడిగితే ఆ ఫకీరుగాడలాగ బస్సు దిగేతలికి నువ్వా పొలాల కడ్డం బడి పో. లేదా పడవెక్కి పట్నానికి పారిపో,' అనేసెల్లిపోయేడు.

ఆ ఫకీరుగాడికెదురెల్లడానికి నీతోపాటు మేమూ వస్తున్నాం అని ఒక్కడు కూడా అనడం లేదు. దాంతో ఇంకేం చెయ్యాలో అర్థంగాని తలుపులు ఆ ఫకీరుకెదురెల్లి కలబడిపోయేకా... నెగ్గేడు చివరికి.

ఆ సాక్షి కథనే గుర్తుచేసుకుంటున్న బాలరాజుకి ఇంకో మార్గం దొరక్క, తలుపుల్లాగ్గాకుండా ధైర్యంగానే ఎదురుతిరగాలనుకున్నాడు. పిల్లిని తలుపేసి చావగొడ్తుంటే పులై తిరగబడింది. అచ్చం అలాగే తిరగబడాలనుకుంటా లేచేడా బాలరాజు. పడ్తున్న అడుగులు నీర్సంగా వున్నా, బలంగానే ఉన్నాయి. అలా నడుస్తా ముందు కెళ్తున్నాడు.

ఒంటరిగా వాళ్ల బాల్కనీలో నిలబడ్డ సుజాత మీద ఫార్టీ కేండిల్స్ బల్బు కాంతి పడ్తుంది. ఈలోగా అయిన గేటు చప్పుడుకి తలతిప్పి చూసింది.

చిరిగిపోయిన బట్టల్తో, దెబ్బలతో రక్తాలు కారి గడ్డకట్టిపోయిన శరీరంతో కుంటుకుంటా వస్తున్న లాయర్ బాలరాజుని చూసిన సుజాత ముఖం నిండా ఆశ్చర్యం. గబగబా పరుగెట్టుకెళ్లింది కిందకి.

గుమ్మందాటి లోపలికొచ్చిన బాలరాజు ఆమె ముందు నీరసంగా నిలబడి తలెత్తుతా, "ఈ కేసు నేను వాదిస్తాను సుజాతగారూ..." అన్నాడు.

చాలా డల్లయిపోయున్న ఆ సుజాత వద్దన్నట్టు తలాడించింది.

"నేను మిమ్మల్ని గెలిపిస్తానండీ. ఆ రోజంటే పిరికితనంతోనూ భయంతోనూ అలా మాటాడేను. ఒక చెంప మీద కొడితే ఇంకో చెంప చూపించమన్నాడు మహాత్ముడు. కానీ ఆ చెంప మీద కూడా కొడితే చూపించడానికింకో చెంప మిగల్లేదు కదండీ... అందుకే తిరగబడాలనుకుంటున్నాను. ఈ కేసు నేను టేకప్ చేస్తాను సుజాతగారూ..."

నెమ్మదిగా అతని దగ్గరకొచ్చి తలెత్తినా సుజాత, "నామీద మీకున్న అభిమానానికి చాలా థాంక్స్ బాలరాజుగారూ. మీరెప్పుడైతే కేసు విత్‌డ్రా అన్నారో ఆరోజే నేను ఓడిపోయినట్టు భావించేను. దయచేసి ఈ కేసు వాదించకండి. ప్లీజ్..." అంటా చేతులెత్తి దణ్ణం పెడ్తుంటే, "సుజాతగారూ,"అన్నాడు బాలరాజు.

సుజాత చెబుతుంది బాలరాజుకి.

"ఈ ఆస్తి ఆయన స్వార్జితం. ఆ దుర్మార్గుల చేతిలో పడిపోతుందన్న దుగ్ధతోనూ బాధతోనూ పిల్లాడి భవిష్యత్తు ఏమైపోతుందన్న బెంగతోనూ కేసు పెట్టేనే తప్ప వాళ్లమీద నాకేం కక్షండీ? అయినా.. అంత పెద్ద వాళ్లతో గొడవ పెట్టుకుని బతగ్గలనా చెప్పండి?" అంది.

ఆమె ముందుకొచ్చినా బాలరాజు, "లేదు సుజాతగారూ! మీరు తప్పకుండా గెలుస్తారు. మిమ్మల్ని గెలిపించే బాధ్యత నాది," అంటా పళ్లు పిడికిళ్లూ బిగించేడు బాలరాజు. మరింత నమ్మకంతో, "ఆ దుర్మార్గులకి శిక్షపడేలా చెయ్యకపోతే నేనీ లాయర్ వృత్తినే మానేసి వెళ్లిపోతాను. ప్లీజ్ నన్ను నమ్మండి..." అన్నాడు.

"నామీద నాకే నమ్మకం పోయేక ఎవర్నయినా ఎలా నమ్మగల్నంటారు బాలరాజుగారూ?"

"వద్దు సుజాతగారూ. మనమీద మనకి నమ్మకం లేకపోవడంకన్నా నరకం లేదు. కాన్ఫిడెన్స్ లేని బతుకు

వేస్ట్. ఆ విషయం నాకిప్పుడే తెల్సింది. లేకపోతే, ఎవరి జోలికీ వెళ్లని నన్ను ఎన్నిసార్లు చితగ్గొట్టేరు? మొదట్లో భయపడ్డానుగానీ... ఇప్పుడు పోయిందండీ. అందుకే నేనే పోరాడదామనుకుంటున్నాను. బిలీవ్ మి. ప్లీజ్ గివ్ మి వన్ మోర్ ఛాన్స్..." అంటూ ప్రాధేయపడ్తుంటే, ఎటో చూస్తూ చాలాసేపు ఆలోచించినా ఆడమనిషి, 'సరే' అన్నట్టు తలూపింది.

ఆమెనించి తన చూపుని కిటికీవేపు తిప్పాడా బాలరాజు. అతని మనసులోని రావిచెట్టు మీద కాకి కావు కావుమంటూ ఆనందంగా రెక్కలు కొట్టుకుంటూ పచ్చటి వేపచెట్టుమీది కెగిరిపోతుంది.

*

ఆవేళ పౌర్ణమి. ఆ ఊర్వశి హోటల్ టెర్రెస్ మొత్తం వెన్నెల్ని పులిమేసుకునుంది. దూరంగా ఉన్న ఆ తిరుపతి కొండలు... మోకాటి పర్వతం దీపాలు... ధగధగమంటూ వెలిగిపోతున్న తిరునామం.

కాసేపు అటూ ఇటూ తిరిగిన ప్రొడ్యూసర్ చంటి కిందకి దిగెళ్లిపోతే ఇక మిగిలింది ఇంకో ముగ్గురు. నేను, కిన్నెర, వాళ్లన్నయ్య శీను.

ఈ తిరుపతిలో షూటింగ్ మొదలై చాన్నాళ్లైనా ఇంకా ఏ మార్పూ రావటంలేదా కిన్నెరలో. హుషారైన తన వేషం చాలా ఆనందంగా చేసుకుంటూ పోతుంది గానీ మామూలప్పుడు పరమ సీరియస్సు.

"నల్లరంగు కారు ఎప్పుడు ఎదురొచ్చినా, అర్జంటుగా తల దించేసుకుని పక్కకి తప్పుకుంటాను. ఎందుకంటే ఆ రంగు కారుతో అన్నిరకాల అనుభవా లున్నాయి నాకు," అన్నాను.

"ఏంటవి?" అని ఎవరన్నా అడుగుతారేమో అని చూస్తే ఎవ్వరూ అడగటం లేదు.

ఆ వెన్నెలంతా విరగ్గాసేదాకా మాటాడుకుని ఇక లేచిపోబోతున్నాం. వాళ్లుల్లో తన అనుభవాలేంటో తెలీదుగానీ, ఆ వెన్నెలరాత్రి మొట్టమొదట నోరు విప్పిన కిన్నెర ఇలా అంది-

"ఈ ప్రపంచంలో అతిపెద్ద అబద్ధం... నిన్ను విడిచిపెట్టి నేను బతకలేను."

'విప్పక విప్పక నోరు విప్పినా కిన్నెర ఎలాంటి జీవితసత్యాన్ని చెప్పిందీ,' అనుకుంటూ మెట్లు దిగడం మొదలెట్టేను.

మర్నాడు మళ్లీ ఆ వెన్నెల్లో కూర్చుని మాటా డ్తుంటే చివర్లో, "చలంగారు రాసిందెక్కడో చదివేను," అంది.



"రైల్లో రెండు రోజులు ప్రయాణం చేసి స్టేషన్లో దిగుతామా. జట్కా తొందరగా ఇంటికెళ్లకపోతే తెగ చిరాకు వచ్చేస్తుందని..."

విన్న నేను ఆ తక్కువ మాటాడేవాళ్లు చలా ఎక్కువగా ఆలోచిస్తారన్నమాట. ఇంకోసారి గుర్తు కొచ్చింది.

'అసలు నువ్వేం మాటాడ్డంలేదు. నీ లైఫ్‌లో ఏవన్నా జరిగిందా?' అని అడుగుదామని ఇన్ని రోజులుగా అనుకున్న నేను, 'ఏదో జరిగే వుంటది. ఎందుకూ అడగడం?' అని మానేసేను.

"మీరీ మద్రాసు సరాసరి మీ బొమ్మూరు నించే వచ్చేరా?" అన్నాను.

"కాదు, ఏలూరు నించి..." అన్నాడు శీను.

*

గోపాలక్రిష్ణ సంతకం చేసిన కొడుకు బర్త్ సర్టిఫికెట్‌ని కోర్టులో సబ్మిట్ చేసేడు బాలరాజు.

దాన్ని చూసిన జడ్జిగారు ఇది గోపాలక్రిష్ణ సంతకమేనని కన్ఫర్మ్ చేసేకా కోర్టువారి ముందు కొచ్చినా అపోజిషన్ లాయర్ బసవరాజు, "ఆ సంతకం గోపాలక్రిష్ణది సరే... సంతకం అన్నది అతని సొంత భార్య డెలివరీకేగాదు ఉంచుకున్న భార్యకి కూడా పెట్ట వచ్చుగదా?" అంటా వాదించేడు.

చాలా కంఫర్టబుల్‌గా ఆ సీన్లు తియ్యడానికి ఈ ఆర్ట్ డైరెక్టరుగారేసినా కోర్టు సెట్ చాలా బాగుంది నాకు. ఇంకా ఇందులో చాలా సీన్లు తియ్యాలి. క్లైమాక్స్ కూడా ఇందులోనే. వర్క్ చేసుకోడానికి ఏ ఇబ్బందీ కలగడం లేదంటా ఆ ఆర్ట్ డైరెక్టర్‌గారికి చెప్పిన నేను, "ఇంకో రెండు లొకేషన్స్ చూడాలి మీరు..." అన్నాను.

"ఏంటి సార్?" అన్నాడాయన.

"గోపాలక్రిష్ణ కేరెక్టర్ వేసే శరత్‌బాబు ఫేక్టరీ ఒకటి," అన్నాను.

"ఫ్యాక్టరీ లోపల వర్కుందా?" అడిగేడు రంగా.

"లేదు. ఎక్స్‌టీరియర్. దాని ఆఫీస్, అంతే."

"రెండో లొకేషనేంటీ?"

"గోపాలక్రిష్ణ ఫ్రెండయిన భగవంతంగారు రిషి వేలీ ప్రాంతాల్లో ఉంటాడని డైలాగ్‌లో కమిట్ అయ్యేం. లొకేషన్ అలాంటి అట్మాస్ఫియర్‌లో వుంటే బాగుంటుంది."

'సరే' అంటా నిర్మాత చంటిగారితోపాటెళ్లిపోయినా ఆర్ట్ డైరెక్టరు ఫ్యాక్టరీ ఆఫీసుకి అలిమేలు మంగాపురం అవతలున్న స్వాక్ టైల్స్ ఫ్యాక్టరీ గురించి చెపితే బాగుందనిపించింది. భగవంతం ఇంటి కోసం పీలేరు వెళ్లే దారిలో ఒక కొండ అంచులో ఉన్న తోటలో వున్న పాత బంగ్లా గురించి చెబితే ఇదీ బాగుందని పించి మరింక పన్లోకి దిగేను.

*

బాలరాజూ కృష్ణకుమారీ సుజాతల్ని తన ఇంట్లో పార్టీ వుందని చెప్పి ఆ బసవరాజు పిలిస్తే వెళ్లేరు.

తన జనాల్తోపాటు అక్కడున్న శరభయ్య, "ఎంతో కొంతకి సెటిల్ చేసుకుందాం," అంటా బేరమాడితే ఒప్పుకోలేదా సుజాత. దాంతో బాలరాజువేపు చూసినతను, "లోపలికి రండి... మీ క్లయింట్ సుజాతగారి పాత ఫ్రెండ్స్‌ని పరిచయం చేస్తాం," అంటా ఆ ఆఫీసురూమ్ పక్కనే ఉన్న హాల్లోకి తీసుకెళ్తే, రెస్క్యూ హోమ్ ఇన్‌ఛార్జీ, ఒక డాక్టరూ, యూనిఫారంలో వున్న పోలీసాఫీసరూ కనిపించేరు.

వాళ్లని చిత్రంగా చూసినా లాయర్ బాలరాజు, "ఎవరీళ్లు?" అన్నాడు.

"ఈయన సుజాతగార్ని ట్రీట్ చేసిన సైకియాట్రిస్ట్, ఈవిడ సుజాతగారి రెస్క్యూహోమ్‌లో మనిషి. ఈయన మీ సుజాతగార్ని బ్రోతల్ కేసులో అరెస్ట్ చేసిన పోలీస్ ఇనస్పెక్టర్..." అంటా సుజాత తాలూకు ఒక గతాన్ని వాళ్లతోనే చెప్పిస్తే విన్న ఆ లాయర్ బాలరాజు, ఆమెతోపాటు వాళ్ల ఇంటికొచ్చేరు.

"అసలైన మీరేంటో నాకిప్పుడర్థమైంది. ఇప్పుడు చేసుకుంటున్నాను ఈ కేసు విత్‌డ్రా..." అని ఆవేశంగా వెళ్లిపోతుంటే అతన్నాపిన సుజాత, "చూడండి. మిమ్మల్ని నా కేసు చెయ్యమని శాసించే అధికారం నాకు లేదుగానీ అసలు జరిగిన నా గతం వినేసి వెళ్లండి," అంటా మొదలుపెట్టింది.

చిన్నప్పట్నించీ ఫాదర్ గేబ్రియేల్ దగ్గర చాలా నిజాయితీగా పెంచబడి, చాలా ర్యాంకులు సంపాదించిన సుజాత ఒక కంపెనీ ఇంటర్వ్యూకెళితే నిజాయితీపరుడైన దాని యజమాని గోపాలకృష్ణ తనకి ఉద్యోగం ఇచ్చేడు.

కానీ, అసలు ఇంటర్వ్యూ ఇక్కడుందంటూ ఒక లాడ్జికి పిల్చిన వాళ్ల మేనేజరు పాడుచెయ్యబోతుంటే అతన్ని తప్పించుకుని పారిపోతున్న సుజాత, బ్రోతల్ కేసేదో పట్టుకోడానికా లాడ్జికొచ్చిన పోలీస్ ఇనస్పెక్టర్ కంటపడింది. కోర్టులో తీర్పిచ్చాక ఆమెనో రెస్క్యూ హోమ్‌లో పెట్టినప్పుడు ఆ రాత్రి బయటికొచ్చినామెని ఎవరో రౌడీలు లాక్కెళ్లబోతే వచ్చి రక్షించిన గోపాలకృష్ణ ఆమెని సైకియాట్రిస్ట్‌కి చూపించి, పెళ్లి చేసుకున్నాడు.

అదంతా విన్నా లాయర్ బాలరాజు తొందరపడిపోయి తను అపార్థం చేసుకున్నందుకు క్షమించమన్నాడా సుజాతని.

మర్నాటినించీ రంగంలోకి దిగిన బాలరాజు శరభయ్య చేతుల్లోకెళ్లిపోయిన గోపాలకృష్ణ ఫ్యాక్టరీ మేనేజరైన ఆ అరుణ్‌కుమార్‌ని తన బాడీగార్డైన అలెక్స్‌తో చాలా దారుణంగా చితగ్గొట్టిస్తే చాలా నిజాలు బయటికొచ్చాయి. రిషివేలీలో ఉంటున్న గోపాలకృష్ణకి ప్రాణమిత్రుడైన ఆ భగవంతం గురించి చాలా చెప్పేడా మేనేజర్ అరుణ్‌కుమార్.

మర్నాడా భగవంతం దగ్గరకెళ్తే, గోపాలకృష్ణకి సంబంధించిన చాలా విషయాలు తెల్సినియ్యి.

అక్కడ్నించి, మొన్న అబద్ధాలాడిన రిజిస్ట్రార్ ఆఫీసు గుమాస్తా ఏసుపాదం, అలెక్స్ తన్నులు భరించలేక మేరీమాత బొమ్మకింద దాచిన మేరేజ్ సర్టిఫికెట్ తీసిచ్చేడు.

వెళ్తుంటే అడ్డగించిన రౌడీల్ని చావగొట్టేకా కలిసేడా కీలకమైన సాక్ష్యం చెప్పబోయే సుబ్బారావుని.

జనంతో నిండినా కోర్టులో సకల సాక్ష్యాల్నీ ప్రవేశపెట్టిన బాలరాజు సర్టిఫికెట్ల్లూ, సాక్ష్యాల ద్వారా గోపాలకృష్ణ, శరభయ్య కొడుకు కాదనీ, ఆ రాత్రి గోపాలకృష్ణని శరభయ్యే చంపేసేడని ప్రూవ్ చేసేడు.

అదంతా చూసినా శరభయ్యకి ఇంకేంచెయ్యాలో తోచలేదు. కోర్టులోంచే పారిపోతుంటే అతన్ని పట్టుకోడానికి ఛేజ్ చేయడం మొదలెట్టేరు పోలీసులు.

*

తిరుపతిలో షూటింగ్ పార్టు మొత్తం పూర్తిచేసుకున్న ఆ చెట్టుకింద ప్లీడర్ తాలూకు ప్యాచ్‌వర్కులు మద్రాసులో చేసేకా ఎలాంటి అవస్థలూ లేకుండా ఎడిటింగ్ పూర్తి చేసుకుని డబ్బింగ్ థియేటర్‌కెళ్లింది సినిమా.

'పాత సామాన్లుకొంటాం,' వాడి వేషం వేసినా తనికెళ్ల భరణి డబ్బింగ్ చెప్పడానికొస్తే ఆ ఒక్క డైలాగ్‌ని మట్టుకి చెప్పించి అతన్ని పంపించేసేకా దాన్నే సినిమా అంతా పోస్ట్ చేసేను.

రీరికార్డింగ్ టైములో, 'అల్లిబిల్లికలలా..' పాటలో కొన్ని షాట్స్ చూసిన ఇళయరాజా బాగుందంటూ మెచ్చుకున్నారు. ఆ తర్వాత సెకెండాఫ్ ఆరార్ చేస్తా, "ఈ సినిమా ఆడ్తుంది," అని ఇళయరాజా అన్నమాట అక్కడున్న నిర్మాత చంటిగారు కూడా విన్నారు.

మధ్యాహ్నం ఆ లంచ్‌బ్రేక్‌లో ఆ ఆరార్ థియేటర్ బయటికొచ్చి అటూ ఇటూ కలతిరుగుతున్న నాకు ఇళయరాజాగారు చెప్పిందాంట్లో నిజమే వుంది. వెతుకుదాం అంటే లోపం కనపడ్డం లేదు సినిమాలో. పైగా ఆయన చేస్తున్న సినిమా తనకి ఎంతో బాగుంటే తప్ప, నోరు విప్పరాయన.

*

ఆ కొమ్మూరి సాంబశివరావుగారు పూర్తిచేసిన *గాలికొండపురం రైల్వే గేటు* ఫుల్ స్క్రిప్ట్ పట్టుకుని చెట్టుకింద ప్లీడర్ ఆఫీసుకొచ్చేరు.

వెంకటేష్ హీరో. విజయశాంతి హీరోయిన్. ఆ కామిని వేషం సిల్క్‌స్మిత... ఇలా అనుకుంటూ పోతున్న నా దగ్గరకొచ్చిన సత్యంగారు, "రామానాయుడుగారు కథ వింటాను అంటున్నారు," అన్నారు.

"నాకు కథ చెప్పడం చేతగాదు గదండీ?" అన్నాను.



"మరెలాగ?... కథ విని శాటిస్‌ఫై అవ్వకండా వాళ్లబ్బాయి డేట్లు ఇవ్వరాయన," అన్నారు సత్యం గారు.

"మీరెళ్లి చెప్పేసి రాకూడదా?" అన్నాను.

"నేనా?"

"ఈ స్క్రిప్ట్‌లో బాగా ఇన్వాల్వ్ అయ్యింది మీరే గదండీ?" అన్నాను.

ఆలోచించినా సత్యంగారు, 'సరే' అనుకుంటా ఆఫీస్ బాల్కనీలోకెళ్లి కాస్సేపు నిలబడి ఆ సురేష్ ప్రొడక్షన్స్ ఆఫీస్‌కి ఫోన్ చేసొచ్చి, "సాయంత్రం వింటా రంట నాయుడుగారు," అన్నారు.

"అలాగా..." అంటా సిటింగ్ రూమ్‌లో పరుపుల మీద కూర్చునున్న సాంబశివరావుగారి దగ్గరకెళ్లేను.

"నా ఉరితాడు నవల నీకిచ్చేను. చదివేస్తే తిరిగి ఇచ్చెయ్ నాకు," అన్నారు.

"చదివేసేను గురువుగారూ ఇదిగో," అంటా షెల్ఫ్ లోపలున్న పుస్తకాన్ని ఆయనకిచ్చేను.

తీసుకుని దాని పేజీలు తిరగేస్తున్నాయన, "నా దగ్గర ఒకే కాపీ వుంది. అందుకే ఇంత గట్టిగా అడిగేను," అన్నారు.

"సరేగానీ గురువుగారూ. మీ నవలల్లో బాత్ రూమ్ అనకుండా నీళ్లగది అంటారెందుకూ?" అన్నాను.

"ఇంట్లో అనే అలవాటు," అంటా నవ్వేరు.

"మరికొన్నిచోట్లయితే అచ్చంగా ఆ ఇంగ్లీషు వాక్యాల్ని తెలుగులోకి దించేసినట్టుంటాయి గురువు గారూ."

మళ్లీ నవ్వేసినా సాంబశివరావుగారు, "ఆ ఎడ్గర్ వేలెస్‌ని బాగా చదివెయ్యడం వల్లనుకుంటాను," అన్నారు.

స్క్రిప్టు పనయిపోయింది. మళ్లీ రారు. ఆయనకి పిచ్చి ఫేన్నయిన నేను, "నవల గురించి ఆలోచించు కుంటా నడుస్తానే సైదాపేట దాకా వెళ్లిపోతారంట గదా?" అన్నాను.

"కొన్నిసార్లయితే తాంబరందాకా కూడా వెళ్లి పోయేవాణ్ని," అన్నారు.

"అసలైన స్క్రీన్‌ప్లే రాయడం నేర్చుకోవాలంటే సాంబశివరావుగారి నవలలు చదివితే చాలంటారు సీనియర్స్!"

"టెంపో ఉండాలి గదా మరి?"

నిజమే... టెంపో లేకుండా ఏదీ బాగోదు. అందుకే గామోసు ఈయన పుస్తకం పట్టుకున్న రీడర్ అన్నం తింటున్నప్పుడూ, రైల్లో వెళ్తున్నప్పుడూ, ఆఖరికి బాత్రూమ్‌లోకెళ్లినప్పుడు కూడా వదిలేవాడు కాదంట.

అలాగా సాయంత్రం దాకా ఆయన్నేంటేంటో అడిగి చీకటిపడ్డాకా దింపడానికెళ్లేను.

*

మర్నాడు పొద్దుట ఆఫీసు మెట్లెక్కబోతుంటే కనిపించిన మ్యూజిక్ డైరెక్టర్స్ రాజన్ నాగేంద్రల్లో ఒకరైన రాజన్ గారికి నమస్కారం పెట్టేను.

నవ్వినాయన, "ఎందాకా వచ్చింది మీ సినిమా?" అన్నారు.

"రీ రికార్డింగ్ కూడా అయిపోయింది సార్."

"అప్పుడే రీ రికార్డింగా? మొన్నేగదా మొద లెట్టేరూ?"

"అవునండి," అంటా మెట్లెక్కి ఆ ఆఫీసు సిటింగ్ రూమ్‌లోకెళ్లిన నాకోసం ఎదురుచూస్తా కనిపించినా సత్యంగారికి దగ్గర్లోనే కూర్చునున్నారా సుబ్రమణ్యం రాజుగారు.

వాళ్ల ముందు చతికిలబడ్డ నిమిషం తర్వాత, "మొత్తం కథ విన్నారయ్యా రామానాయుడుగారూ..." అన్నారు సత్యంగారు.

"ఏవన్నారండీ?"

కిటికీ ఊచల మధ్యలోంచి కిందినించెళ్లి పోతున్నా ఫియట్‌కారుని చూసి, తల నావేపు తిప్పుతా, "ఆయనకి నచ్చలేదంట," అన్నారు.

"ఎందుకంటండీ?" అన్నాను.

"ఇలాంటి సస్పెన్స్ సినిమాలు టెక్నీషియన్స్‌కి తప్ప ఆర్టిస్టులకే పేరూ తెచ్చిపెట్టవు. పైగా కథలో హీరోయిన్ కేరెక్టరెక్కువగా ఉందన్నారు."

ఆలోచించిన నాకు సీనియర్ నిర్మాతైన ఆ డి. రామానాయుడుగారు బాగానే చెప్పారనిపించింది. ఆయనన్నది అక్షరాలా నిజం. ఇలాంటి సస్పెన్స్ కథల్ని సినిమాలు చేస్తే పేరొచ్చేది టెక్నీషియన్స్‌కే. అదే మాట పైకన్నాను.

"బిజీ అవుతున్న వాళ్లబ్బాయికి చేసే సినిమా హెల్ప్ అవ్వాలని చూసుకుంటారు గదా?" అన్నారు సత్యంగారు.

"కరెక్టేగానీ... హిచ్‌కాక్ సినిమాల్లో గ్రెగరీ పెక్, కేరీ గ్రేంట్, ఇంగ్రిడ్ బర్గ్మెన్ లాంటి స్టార్స్ కూడా చేశారు గదా?" అన్నాను.

ఎవరూ మాటాడలేదు.

"బహుశా హిచ్‌కాక్ దగ్గర పనిచేద్దాం అన్న మోజు తో చేసుంటారు," అంటా ఆ సుబ్రమణ్యంగారి సైడు తిరిగిన నేను, "ఇప్పుడేం చేద్దావండీ?" అన్నాను.

"అదే అర్థంగాటంలేదు," అంటా లేచి బాల్కనీ దగ్గర నిలబడ్డ సుబ్రమణ్యంరాజుగార్నే చూస్తున్న నేను "ఈ *గాలికొండపురం* రైల్వేగేటు తీద్దామనుకుంటున్న ఆ అరకు, బొర్రా, శిమిలిగుడా స్టేషనూ గుర్తుకొస్తు న్నాయి. ఈ రాజుగారూ... మీరూ, ఆ గుర్రం మహేశ్వ రావుగారూ నేనూ కల్సి ఆ అరకు ఘాటీలో తిరిగిన ఆ నవంబరు 13 రాత్రి గుర్తుకొస్తుంది," అన్నాను.

*

చెట్టుకింద ప్లీడరు సినిమా మిక్సింగ్ మొద లెట్టాలి. ఆ ప్రసాద్ డీలక్స్ థియేటర్ డేట్లకోసం బయ ల్దేరుతుంటే ఏడిద నాగేశ్వర్రావుగారి దగ్గర్నుంచి కబురు.

డాక్టర్ రాజశేఖర్ హీరోగా, నా డైరెక్షన్లో సినిమా చెయ్యడానికి శ్యామా అనే మలయాళం సినిమా కొన్నా రాళ్లు. ఇప్పుడేంటో ప్రోగ్రెస్, అనుకుంటా ఆ రాత్రి వాళ్లింటికెళితే, బెడ్రూమ్‌లో గ్లాసట్టుకుని కనిపించేరా నాగేశ్వర్రావుగారు.

"రమ్మంటారాండీ లోపలికి?"

"నీ కోసమే చూస్తున్నాను."

లోపలికెళ్లి ఆయన్తో మాటాడ్తుంటే వచ్చిన జయలక్ష్మిగారు, "మా రాంబాబు (ఏడిద శ్రీరామ్)ని హీరోగా పెట్టి, సినిమా మొదలెట్టండి వంశీ," అన్నారు.

'మరి రాజశేఖర్‌తో మాటాడ్తున్నారు గదా... ఇప్పు డిదేంటిదీ?' అనుకుంటున్న నాతో, "ఆ మలయాళం సినిమాలయ్యా వద్దుగానీ సితార సినిమా కథలాంటి మంచి కథేవన్నా ఉంటే చూడవయ్యా," అన్నారు నాగేశ్వర్రావుగారు.

అదే విషయం మీద చాలాసేపు మాటాడి ఇంటి కెళ్తుంటే ప్రొడ్యూసర్ మండవ గోపాలకృష్ణగారు గుర్తు కొచ్చేరు.

ఆ మధ్యెప్పుడో నేనో కథ చెపితే విన్నాయన, "మిస్సమ్మ, అప్పుచేసి పప్పుకూడు లాంటి సినిమాలు గుర్తుకొస్తున్నాయి వంశీ... ఈ కథని నా కోసం పక్కన బెట్టు..." అని చాలాసార్లన్నారు.

ఆ రాత్రంతా ఆలోచించిన నేను, 'ఆ కథని వీళ్లకి తీస్తే?' అనుకుని మర్నాడు రాత్రి కల్సినప్పుడు చెప్పేను.

"బాగుంది. దీనికి ఫిక్సయిపోదాం. రైటర్ని పిల్చి పని మొదలెట్టండి," అన్నారు నాగేశ్వర్రావుగారు.

ఆ ప్రొడ్యూసరైన సుబ్రమణ్యంరాజుగారు అనకా పల్లి వెళ్లేరు.

మిక్సింగ్ ఫినిషయ్యేకా ఆ తనికెళ్ల భరణిని పిల్చి కథ చెప్పి, ఆవేళంతా డిస్కస్ చేసేకా తన గదిలో కూర్చుని రాసుకునే అలవాటున్న భరణిగారు ఆ స్క్రిప్టు ఫైలు పట్టుకునెళ్లిపోయేడు.

ఆమధ్య ఇళయరాజాతో వాళ్లకేదో ఘర్షణ జరిగి నప్పట్నుంచీ, ఆయనీళ్ల పూర్ణోదయాకి మ్యూజిక్ చెయ్యరని తెల్సింది.

ఇప్పుడు వేరే మ్యూజిక్ డైరెక్టర్ని పెడితే అది తెల్సి నాయన తర్వాత నాకు చెయ్యకపోవచ్చు.

ఇప్పుడేం చేద్దాం? అనుకున్న నేను నేను రేప్పొద్దుట తెల్సినా ఏమనరన్న లౌక్యంతో ఆ ఇళయరాజా తమ్ముడైన గంగై అమరన్ని మ్యూజిక్ డైరెక్టర్గా పెట్టేను.

కంపోజయినా పాటలు మ్యూజిక్ డైరెక్టర్ పేరు చూడకపోతే అచ్చం ఇళయరాజా పాటలే అను కుంటారు. వాళ్ల కోదండపాణి ఆడియో లేబ్లోకి పాడ్డానికొచ్చిన బాలూగారు కూడా ఇదే ముక్కన్నారు.

"కథ బాగుంది. పాటలు బాగున్నాయి. ఈ సినిమా కూడా మన పాత సినిమాల లిస్టులోకి చేరి పోద్దయ్యా," అన్నారు నాగేశ్వర్రావుగారు.

"నాక్కూడా అదే అనిపిస్తుంది. మన రాంబాబు హీరోగా నిలబడిపోతాడు," అన్నారు జయలక్ష్మిగారు.

*

చెట్టుకింద ప్లీడరు ఫస్ట్ కాపీ చూసిన బయ్యర్స్ ఇబ్బందిపడతా బయటికొస్తున్నారు.

ఈస్ట్, వైజాగు, నెల్లూరూ కొన్న ఆ పార్టీ ఆ సినిమాని వదిలెయ్యడంతో టెన్షన్ మొదలయ్యింది.



కొత్త ప్రొడ్యూసర్లయిన ఆ చంటి వాళ్లకంటే ఎక్కువ టెన్షన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసరైన ఆ వేమూరి సత్యనారాయణగారికి.

నాకన్నీ ఏం తెలీడంలేదుగానీ కిందా మీదా పడ్తున్నారాళ్లు అని మట్టుకు తెలుస్తుంది.

సినిమా పేరు ఎప్పట్లాగే 'స' అన్న అక్షరంతో మొదలవ్వాలని కండిషన్ పెట్టిన ఏడిద నాగేశ్వర్రావు గారితో 'స్వరకల్పన,' అన్నాను.

అందరికీ నచ్చేసిందా టైటిలు.

*

తణుకు అవతలున్న ఆ అలంపురం దాటి లోపలికెళ్తే వచ్చే కోనాల అనే ఆ పల్లెటూళ్లో ఆ స్వర కల్పన సినిమా షూటింగ్.

మొత్తం యూనిట్ జనం ఆ తణుకులో వున్న రాజ్‌కమల్ లాడ్జిలో దిగితే, ఆ ఊరు ఎడంపక్కకి తిరిగి మూడు కిలోమీటర్ల దూరంలో సత్యవాడ పొలాల్లో ఉన్న ప్రొడ్యూసర్ చంటిగారి బోరింగ్ షెడ్లో నా మకాం.

మంచి మార్కెట్లో ఉన్న ఈ సినిమా హీరోయిన్ సీత ఊళ్లోకి దిగడంతో షూటింగ్ మొదలైంది.

ఆ పక్కకి జూస్తే ఆ చెట్టు కింద ప్లీడర్ రిలీజైంది.

రిపోర్టేంటంటే రకరకాలుగా చెప్తున్నారు. ఇంతలో కిన్నెర అన్నయ్య శీనూ ఫోను. సినిమా రిలీజనేసి వాళ్ల బొమ్మూరు వచ్చేసి, రాజమండ్రీ అన్నపూర్ణలో మోర్నింగ్ షో చూసేరంట. మిమ్మల్ని కలుద్దామనుకుంటున్నాం అంటే రమ్మన్నాను.

కటిక చీకటి. దున్నేసిన ఆ పొలాల్లో కీచురాళ్ల చప్పుడు. గాలేమాత్రం ఆడ్డం లేదు. కాస్త దూరంగా వున్న ఆ రోడ్డు మీంచి నడిచెళ్తున్న ఒకటీ అరా జనం అసలు కనపడ్డంలేదా చీకట్లో. కంకర్రోడ్డు దిగి ఈ షెడ్డు వేపొస్తున్న చిన్న మోపెడ్ బండి ఈ షెడ్డు దగ్గరాగింది. చీకట్లోఎవరా అని చూస్తే-

శీనూ వెనకాల కూర్చున్న కిన్నెర.

భోజనం చేసొచ్చేమన్నవాళ్లని, "పొద్దుటే వెళ్లండి," అంటా పాలేరు చంటియ్యకి చెప్పి, ఇంకో మంచం వేయించేను.

మరేం మాటాడకుండా ఒక మూల కూర్చున్నా కిన్నెర చప్పుడు చెయ్యకుండా చీకట్లోకి చూస్తుంటే కొంచెం ఎక్కువ మాటాడ్డం అలవాటున్న ఈ శీనూ మోర్నింగ్ షోకెళ్లిన ఆ చెట్టు కింద ప్లీడర్ రిపోర్ట్ చెపుతున్నాడు.

"పాటలు బాగున్నాయి. కామెడీ బాగుంది. పాత సామాన్లు కొంటా కేరెక్టరేసినా తనికెళ్ల భరణి సినిమాకి హైలైటు. క్లైమాక్స్ బాగుంది. కానీ ఏవరేజ్ టాక్ సినిమాకి..." అనాగేడు శీను.

"ఆ సుజాత వేషం వేసిన ఆ మలయాళం ఆర్టిస్టు ఊర్వశికి బదులుగా మీరు ముందు అనుకున్నట్టు జయసుధగారు ఆ కేరెక్టరు చేసుంటే సూపర్‌హిట్టయి ఉండేది సినిమా," అంటా ఆగేడు.

మధ్యాన్నం నేను విన్న రిపోర్టు గుర్తొచ్చి, ఏం మాటాడకుండా కూర్చున్నాను. కీచురాళ్ల చప్పుడూ, ఎక్కడో వేస్తున్నా నక్క ఊళా తప్ప మొత్తం నిశ్శబ్దం.

అంతసేపూ సైలెంట్‌గా కూర్చుని స్త్రీ కళ్లల్లో కాటుకలాంటి ఆ చీకటినే చూస్తున్న కిన్నెర నోరు విప్పింది.-

"చాలా హుషారుగా ఏక్ట్ చేసిన నేను, పాటల్లో డేన్సులు కూడా బానే చేసేనంటగానీ, ఏ మాత్రం అందంగాలేనంట. మా అన్నియ్య దాస్తున్నాడుగానీ సినిమా హిట్టవ్వకపోడానికి అసలు మైనస్ నేనే... నిజమే ఈ ప్రపంచంలో ఒకే ఒక మనిషికి తప్ప ఎవ్వరికీ నచ్చను నేను..." అంటుంటే వింటున్నాను.

ఇంకా ఆపలేదు ఆ కిన్నెర. హీరోయిన్‌గా మొన్న ఘర్షణ సినిమాలో నిరోషాని అనుకున్నారంట గదా? ఆ మనిషే ఉండుంటే ఈ సినిమాకి ఎంత మంచి టాక్ వచ్చి ఉండేదిప్పుడు?" అంది.

నిజమే, ఈ కిన్నెర చెప్పింది. ఆ పామర్తి కృష్ణ కుమారి కారెక్టర్‌కి ముందు మేం అనుకున్నట్టు ఆ నిరోషా అయితే చాలా బాగుండేది.

తెల్లవారురఝామున ఆ చీకట్లో వాళ్లు ఏ చప్పుడూ చెయ్యకుండా వెళ్లిపోతుంటే ఆ కిన్నెర రాత్రన్న మాటలే గుర్తుకొస్తున్నాయి.

*(ఐపోలేదింకా)*

## తానా - మంచి పుస్తకం ఆధ్వర్యంలో

# బాలల నవలలకు ఆహ్వానం - 2025

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (TANA) తెలుగు భాష సంరక్షణ, పరివ్యాప్తి కోసం వివిధ సాహిత్య కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగా మంచి పుస్తకం (హైదరాబాద్) సంస్థతో పిల్లల పుస్తకాలను ప్రోత్సహించడం కోసం పదేళ్లు పైబడిన బాలల కోసం నవలలను ఆహ్వానిస్తోంది.

**ఈ కార్యక్రమ వివరాలు :**

**రూపం:** నవల, సచిత్ర నవల లేదా కామిక్ స్ట్రిప్/ గ్రాఫిక్ నవల, కథా గుచ్ఛం (ఇందులోని పాత్రలు మారకుండా కథలు స్వతంత్ర ఎపిసోడ్‌ల లాగా ఉండాలి).

**అంశం:** ఆధునిక సాహస, హాస్య, కాల్పనిక విజ్ఞాన (modern day adventure, mystery, humour and science fiction), సమకాలీన సమాజంలో కౌమార వయస్సు బాలలు (coming of age).

**ఉద్దేశం:** పిల్లల్లో పఠనాసక్తిని, పుస్తకాలు చదవటాన్ని, పుస్తకాల పట్ల ఇష్టాన్ని పెంపొందించడం.

**పారితోషికం :** ఎంపికైన ఐదు నవలలకు ఒక్కొక్క దానికి పదిహేను వేల రూపాయల చొప్పున పారితోషికం.

**నియమ నిబంధనలు**

1. **2024 నవంబరు 30 లోపు అందేలా రచనలు పంపాలి.**
   యూనికోడ్/ అను ఫాంట్‌లలో టైపు చేసిన ప్రతులను పంపించాలనుకున్న వాళ్లు **tana.mp.balalanavalalu2025@gmail.com** కి పంపించాలి. రాతప్రతి పంపించినప్పుడు పోస్టల్ ఆలస్యానికి, చేరకపోవటానికి బాధ్యత మాదికాదు.
2. ఈ రచన తమ స్వతంత్ర రచన అని, దేనికీ అనుసరణ, అనువాదం కాదని, ప్రచురణ/ పరిశీలనార్థం ఎవరికీ పంపించి ఉండ లేదనీ, ఇంతకుముందు ఎక్కడా ప్రచురితం కాలేదనీ పేర్కొంటూ హామీపత్రాన్ని తప్పనిసరిగా జతపరిచి పంపించాలి.
3. రచన అచ్చులో 1/8 డెమ్మీ సైజ్‌లో 80 పేజీల లోపు (కనీసం 10 వేల పదాలు) ఉండాలి. రచన పిల్లలను ఆకట్టుకుని, వారితో చదివించేదిగా ఉండాలి.
4. మీరు పంపించే రచన మీద మీ పేరు ఎక్కడా ఉండకూడదు. కవరింగ్ లెటర్ మీద ఉంటే చాలు. పోటీకి వచ్చిన ప్రతులకు కోడ్ నంబరు ఇచ్చి ఎంపిక నిమిత్తం జడ్జీలకు అందజేస్తాం.
5. 2025 ఫిబ్రవరి 28 నాటికి ఎంపిక అయిన నవలల వివరాలను ప్రకటిస్తాం.
6. ఎంపిక అయిన రచనలను తానా – మంచి పుస్తకం కలిసి ప్రచురిస్తాయి. రచయితకు 12 ముద్రిత ప్రతులను అందచేస్తాం. రచనలకు తగిన బొమ్మలు వేయించి, ప్రచురణకు అవసరమైనట్లుగా సవరించి ప్రచురించే బాధ్యత, అధికారం ప్రచురణకర్తలకు ఉంటుంది.
7. ఈ విషయంలో వివరణలకు **పి. భాగ్యలక్ష్మికి 94907 46614, వాసిరెడ్డి నవీన్ 98493 10560**కి ఫోన్ చెయ్యవచ్చు.
8. నిర్వాహకుల నిర్ణయాలపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదు. వివాదాలన్నింటినీ మేరీల్యాండ్ న్యాయపరిధిలో పరిష్కరించుకోవాలి.

**సూచనలు**

1. పిల్లల్లో పఠనాసక్తిని పెంపొందించడం కోసం ఆహ్వానిస్తున్న నవలలు కాబట్టి భాష సరళంగా, చదివించేదిగా ఉండాలి. ప్రబోధాత్మకంగా ఉండకూడదు.
2. పిల్లల ఊహాశక్తిని, సృజనాత్మకతను పెంపొందించేవిగా రచనలు ఉండాలి.
3. సందర్భంలో తప్పనిసరి అయితే మినహాయించి ఇంగ్లీషు పదాలను ఉపయోగించకూడదు.

రచనలు పంపించవలసిన చిరునామా

**మంచి పుస్తకం, 12-13-439, వీధి నెం. 1, తార్నాక, సికింద్రాబాదు 500017.**

**Email: tana.mp.balalanavalalu2025@gmail.com**

| పి. భాగ్యలక్ష్మి | కన్నెగంటి చంద్ర | జంపాల చౌదరి | జయశేఖర్ తాళ్లూరి |
| --- | --- | --- | --- |
| మంచి పుస్తకం | తానా ప్రచురణల కమిటీ ఛైర్మన్ | కార్యక్రమ నిర్వాహకులు | తానా అధ్యక్షులు |

కథ

* కాశీభట్ల వేణుగోపాల్

# నిశ్శబ్ద స్వరం





*29 ఏప్రిల్ 1956లో పుట్టిన రచయిత కాశీభట్ల వేణుగోపాల్ మొదటి కథ రంగనాయకి లేచిపోయింది 1973లో ఆంధ్రపత్రికలో అచ్చయింది. వీరి నవల తపనకు 1999 తానా నవలల పోటీలో మొదటి బహుమతి వచ్చింది. పది నవలలు, నాలుగు కథా సంపుటాలు- మూడు కవితా సంపుటాలు, ఒక వ్యాస సంపుటి ప్రచురించారు. నాలుగు సినిమాలకు రచయితగా పనిచేసారు. కర్నూలులో నివసిస్తున్న వీరు ఆగస్ట్ 19న మరణించారు. వారికి నివాళులు అర్పిస్తూ ఈ కథ తానాపత్రిక పాఠకుల కోసం...*

అతని చివరి నిట్టూర్పును కూడా పీల్చేసుకున్న ఆ పాత నల్లని వేణువు నుంచి ఓ నిశ్శబ్ద స్వరం వెలికి వచ్చి, పొంగి ఉప్పొంగి ఆరిన తుంగభద్ర ఇసుక మేటల్లో కనిపించని అడుగుల్ని వేస్తూ అనంతంలోకి లీనమై పోయింది.

ఆ చివరి నిట్టూర్పు...

ఆ మెత్తని శ్వాస ఖాదర్‌సాబ్‌ది...

ప్రేమకు పర్యాయపదమైన ఖాదర్‌భాయ్‌ది...

ఆ నిర్జన నదీ ప్రాంతానికి చైతన్యాన్ని మోసుకొచ్చిన ఖాదర్ స్వామిది... వయసు తెలీని ఆ మహా వృక్షం, తన కొమ్మల్ని వంచి సుతిమెత్తగా అతని పాదాల్ని తాకి, అనునిత్యం నమస్కరించే వేణుగాన లోలుడు...

కటిక ఖాదర్‌ది...

ఆరడుగుల అందగాడిది...

'దొంగముండా కొడుకు నా కూతుర్ని మాయ చేసినాడ,'ని కసాయి అంగడి ముందింటి పూజారి తిట్లు తిన్న ఉస్తాద్ ఖాదర్‌ది...

తనింట్లో కసాయి కత్తి పక్కన ఒత్తిగిలి పడుకున్న వేణువులకు లాలపోసి జోల పాడే స్వరవిరించిది...

ఆ నిశ్శబ్ద సుషిరాల్లోకి తన భావనల్ని భాష తెలియనితనంతో వంచే కవిది...

ఖా...ద...ర్...భాషాది...

ఖాదర్ భాయ్ చనిపోయాడు.

ఉప్పొంగిన తుంగభద్రమ్మ కమ్మని ఒడి చెమ్మన కూరుకుపోయి...

భాయిజాన్ ఖాదర్‌కా ఇన్తికాల్...

సినెమా హీరో కావాలని పసికలలు కన్న ఖాదర్...

పాండీబజార్ కర్కశత్వం నించి నిరాశతో...

మద్రాస్ మెయిల్ కక్కాస్ అంచున చేర్చుకుంటే పారిపోయొచ్చిన ఖాదర్...

అంగిట ఎండిన ఎంగిలి గుర్తుగా ఆకల్నీ...

ఆవిరైన ఆశల్నీ వెంట తీసుకుని...

సంగీతపు పిచ్చితో మెరీనా బీచ్‌లో నిలుచున్న ఒంటరి పడవ పక్కన, రూపాయతో పోరాడి... ఆకలిచే జయించబడి... దొరికిన రెండిడ్లీల్లో ఎలకల మందు కూరి... వేణువులపెట్టె పక్కన చేర్చుకుని... అసువులు బాసిన కొన్ని రోజుల స్నేహితుడు సుబ్రహ్మణ్య మొదలియార్ స్నేహపు గుర్తుగా... మద్రాస్ సినీ మొహర్ ముద్రగా...

ఆ వేణువుల్లో ఓ వేణువు నేరుకుని... ఆరు ఛిద్రాల ఆ నిశ్శబ్ద అమరగానాన్ని వెంట తెచ్చుకున్న ఖాదర్...

మచ్చుకత్తి మొద్దుమీద మాంసాన్ని తరిగినట్టుగా మంద్రగానంతో మనసుల్ని తరిగిన ఖాదర్...

ఖాదర్‌భాయ్ చనిపోయాడు...

స్వరలాలసుడు ఖాదర్ తుంగభద్ర ఇసుక మేటల్లో కూరుకుపోయి...

తావరగెరె అనే కర్ణాటకంలోని మారుమూల గ్రామంలో మర్మసంగీత ధృతులుంటాయని, కర్నూలు పాత వూరు చిన్న ఇరుకు సందుల్లో మొద్దు మీద గొడ్డు మాంసం నరికే కటిక ఖాదర్‌సాబ్ ఎలా కనుగొన్నాడన్న రహస్యం... యిక రహస్యంగానే మిగిలుంటుంది...

ఆ రహస్యాన్ని తుంగభద్ర శాశ్వతంగా ఇసుక మేటల్తో కప్పేసింది. ఆ సంగీత మర్మజ్ఞుడు ఖాదర్ జాన్ యిక మహా మౌనం...

ఆ కన్నడ రాజ్యం పడమటి కనుమల్లో చిక్కు పడ్డ తావరగెరెలో, ఓ మహా యోగి, వేణునాద సాధకుడు మరిరాజ మెణెదల దర్శనాన్ని ఖాదరెలా సాధించాడు?

ఎవరు చెప్పాలిక?

ప్రతిరోజూ తండ్రికి తెలియకుండా కసాయి డబ్బుల్లోంచి చిల్లర దొంగిలించి పైసా పైసా పోగు చేసుకుని... ఆ చిల్లర మూటను ఉడుపి రాఘవేంద్ర భవన్లో కాగితాల డబ్బుగా అనువదింపజేసుకుని...

రాయచూరుకు లారీలో...

అక్కడ్నించీ రైల్లో గదగ...

గదగ నించీ హుబ్బళికీ...

క్రిక్కిరిసిన జీపులో అక్కడి నించీ పడమటి అడవుల అంచుల్లోకీ...

ఆ అరణ్య పరమళాల్తో కలిసి కొట్టుకొస్తున్న దివ్య భవ్య స్వరాలను... వేణూ సుషిరాల్లోంచీ తేలివచ్చే వాయు ప్రకంపనాలను, ఒడిసి పట్టుకుని... నగ్న పాదాల్తో ఆ అరణ్యాల ప్రవేశించి...

ఇరవై అయిదు ముప్పై గడపలతో కొండ వాలునున్న ఆ పలె తావరగెరె చేరి...

దివ్య తేజోమూర్తి...

జ్వలన్నేత్ర ధృతి...

కుంభించిన శ్వాసతో ఏకధాటిగా అయిదు నిముషాలు ఏకస్వరాన వేణు నాదాన్ని నిలిపే, స్వరసాధకుడు... యోగి...

మరిరాజ మెణదల పాదాల వాలి...

శుష్కవంశీ ఖండాల్లోకి మధుర స్వరప్రాణాలు పోసి మహా మహా విద్వాంసులకు వేణువులుగా అందించిన మంజునాథ హెగ్గడే వద్ద...

జీవనాద సాధనాలు, ఆరు వేణువులు తెచ్చు కున్న గడ్డమున్న కృష్ణయ్య ఖాదర్‌భాయ్ చని పోయాడు...

మాంసమమ్మని మరుక్షణం... చేతిలోని మచ్చు కత్తిని పక్క నుంచి... సుతిమెత్తని రాగాల వేణు వందుకుని రాగాలాపన చేసే ఖాదర్... కటిక ఖాదర్... బుర్రావారు కర్నూలువాసిగా వుండగా ఆయన అంతేవాసై... నృత్యంతో పాటు కమ్మనైన రాయబార పద్యాలూ... కరిగించే విషాదంతో హరిశ్చంద్ర పద్యాలూ నేర్చిన కళాకారుడు ఖాదర్...



తెలుగు మాతృభాషైన వాళ్లు కూడా అచ్చెరు వొందెలా అచ్చ తెనుగక్షరాలను... ఛందాన అందాల కందాలుగా మలచగలిగిన అక్షరశిల్పి కవి ఖాదర్ స్వామి... మత పెద్దల నిరసనలను చల్లని చిర్నవ్వున ఎదుర్కొన్న ఖాదర్‌సాబ్ కా ఇన్తికాల్...

కటిక అంగడి కెదురుగా ఆరు వాటాల ఇంట్లో అద్దెకుంటున్న పూజారి కేశవయ్య రెండవ కూతురు మనోరమ ఖాదర్ వేణుగాన వాహినిలో పడి కొట్టుకు పోతూ వేసిన మునకల కేకలకు తేరుకుని ఆ గాన నదీతీరాన నిలబడి ఆమెకు తన బలమైన చేతి నందించిన చారెడు కన్నుల కన్నెదొంగ ఖాదర్...

సాము గరడీలు చేసి ఖాజా పహల్వాన్ షాగిర్దీ చేస్తూ ఇటు కడప, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, నెల్లూరు... అటు బళ్లారీ, రాయచూర్లలో గోదాలో లంగోటీతో మహామహా వస్తాదుల్తో భుజాలు కలిపిన గండరగండడు కండల ఖాదర్ పహల్వాను...

ఒకరోజు రైలుమిల్లు పొట్టుబండి వెనక నడుస్తూ కంట్లో నలుసుపడితే... కన్ను కడుక్కుందామని పక్కనే వున్న గురువు ఖాజా పహల్వాన్ ఇంట్లోకి వెళితే... పహల్వాన్ మూడవ కళత్రం మెహరున్నీసా... 'అరే కద్దూ! నే తీస్తారా,' అని పిలిచి... ఆరడుగుల ఖాదర్ని మూడడుగుల వాడిని చేసి మడతలుగా కూచోబెట్టి, చూపుడు వేలూ బొటన వేలూ కలిపి ఆ తువ్వాయి కన్ను విప్పదీసి నాలుకతో నలుసు తీస్తున్న క్షణాన, ఖాజా పహల్వాన్ ప్రవేశించి, ఆ దృశ్యాన్ని జీర్ణం చేసు కోలేక... ఓ పొలికేక పెట్టి... యిద్దరు పసికూనల తల్లి... నాజూకు జాజిమల్లి మెహరున్నీసాను... 'రండీ!' అంటూ తల మీద యినుప పిడికిలితో గుద్దితే... ఆమె కుప్ప కూలిపోతే ఘర్ఘరిస్తూ ఘూర్ణిల్లుతూ గురువని చూడకుండా అతని మీదకు సింహంలా దూకి పిడుగు ల్లాంటి పిడిగుద్దులు గుద్దిన ఛోటో పహల్వాన్ ఖాదర్...

తెప్పరిల్లి చూస్తే కుప్పకూలిన గురుపత్ని...

"మా! మా!" అంటూ మెహర్ని ఉక్కు చేతుల మీదెత్తుకుని... జనాలు నోళ్లు తెరుచుక చూస్తుండగా రెండు మైళ్ల దూరం పరిగెత్తి హకీమ్ ఇంటికి మోసుకెళ్లి ఆమెకు జీవం పోసిన ఆమెకంటే ఆరేళ్లు పెద్దవాడైన ఆ మెహరున్నీసా ఎన్నడూ కనని కొడుకు ఛోటో పహల్వాన్ ఖాదర్...

ఆ తర్వాత గురువైన ఖాజా పహల్వాన్ లాల్ మస్జిద్‌లో మత పెద్దల ముందు పంచాయితీ పెట్టించి... మెహరున్నీసాకూ... ఆమెను తల్లిలా చెల్లిలా ప్రేమించే మెత్తని మనసువాడు ఖాదర్‌కూ కళంకమంటగడితే... గురువు భార్య ఎవరైనాసరే వయో ప్రమేయం లేకుండా తనను కన్నతల్లితో సమానమని వాదించి ఓడిన క్షత హృదయుడు ప్రిదిలి కరిగి జావగారిన ఖాదర్...

భర్త తల మీద గుద్దిన బండరాతి గుద్దుకు ప్రాణ మైతే తిరిగి వచ్చినా... పిచ్చిచూపు పడి మాట కోల్పో యిన మెహర్ని 'మా! మా!' అని పిలిచే మెహరున్నీసాని యిద్దరు కసిగాయల్తో కలిపి భార్యగా స్వీకరించా ల్సొచ్చిన ప్రళయ భయంకర క్షణం దాపురించి నపుడు...

ఇదే తుంగభద్రమ్మ ఒడి చేరి ఆ సైకతాల రాత్రంతా హృదయవిదారకంగా వేణుగాన రూపాన ఘూర్ణిల్లిన ఖాదర్...

మనసిచ్చిన మనోరమ పిచ్చినవ్వు నవ్వుతూ చిప్పిల్లిన కళ్లను దుఃఖాన పెళ్లగించుకుంటుండగా... అందుకున్న ఆమె పువ్వుల చేతిని వదలడానికి వలవల లాడిన ప్రియతముడు ఖాదర్‌ఖాన్...

పిచ్చితల్లి మెహర్, మాటలు కూడా రాని... రెక్కలార్చుకునే గువ్వపిల్లలు ఆమె కూతుళ్లు షాజియా, నూర్‌బానోలను ముగ్గుర్నీ మనోవాక్కాయ కర్మణా బిడ్డలుగానే స్వీకరించిన మహోత్తముడు బ్రహ్మచారి తండ్రి ఖాదర్‌బాబా...

మాంసం అమ్మడం మానేసిన ఖాదర్... తుంగ భద్రమ్మ ఒడ్డున దర్గా దగ్గర గుడిసె వేసుకుని జీవనం ప్రారంభించిన ఆ ముగ్గురు బిడ్డల తండ్రి బాబాఖాదర్ ఇంటినించి తెచ్చుకున్న ఆస్తి, ఓ ఆరు వేణువులున్న పెట్టె... ఆకుపచ్చని వస్త్రంలో చుట్టి వుంచిన నిర్మల పవిత్ర ఖుర్ ఆన్‌లు మాత్రమే... ఖుర్ ఆన్ పఠనానికి చెక్క రిహల్... మస్జిద్ మైకులో ము అజ్జన్ అజాం

వినబడగానే పరుగులాంటి నడకన వెళ్లి మూడు జాములూ జాయె నమాజ్ మీద మోకరిల్లే ము అల్లా ఖాదర్‌సాహెబ్...

అంతే నైర్మల్యాన శ్రీరామనవమి ఉత్సవాల్లో, దసరా నవరాత్రుల్లో అంతే పవిత్రంగా హైందవ అన్నదమ్ముల్లో కలగలిసిపోయి పాల్గొనే భక్త ఖాదర్ స్వామి... తుంగభద్ర తీరాన వయసు తెలియని ఊడలమర్రి చుట్టూ రాయిరాయి పేర్చి పెద్ద కట్ట కట్టిన గౌండ (తాపీ) ఖాదర్...

తర్వాత రోజుల్లో ఆ కట్టనే తన నర్‌నామా చేసుకున్న ఖాదర్... మాంసం అమ్మడం మానింతర్వాత జీవిక కోసం... గూడూరూ, తర్రూరు తిరునాళ్లకు వెళ్లి జీవాలను కొని తెచ్చి అమ్మకం సాగించిన కటిక సాయిబు ఖాదర్... మాట పడిపోయి, పిచ్చిచూపు పడిన గురుపత్ని మెహరున్నీసా మానసికస్థితి రోజు రోజుకూ క్షీణిస్తూ... పిచ్చి ముదిరి... వీధుల వెంటపడి పోతోంటే... రాళ్లు రువ్వే పిల్లల్నీ... వెంటబడే కుక్కల్నీ అదిలిస్తూ, ఆమెను పసిపిల్లలా ఇల్లు చేర్చే మనసు తండ్రి ఖాదర్...

ఆ మెహర్ను నిజంగానే ఓమాటు కుక్కలు కాలి పిక్కలు ఊడేలా కరిచేస్తే... గాయాల సలుపు భరించలేని ఆ పిచ్చితల్లి దీనంగా ఏడుస్తోంటే... తనకాశ్రయమిచ్చిన మర్రిచెట్టుకు జంబుఖానాతో ఊయలకట్టి... సమాజం తనకు భార్యను చేసిన తల్లి మెహర్‌ను... పసిపిల్లను చేసి ఊచిన... మూర్తీభవించిన అమ్మతనం... ఖాదర్... పోనుపోనూ... చివరికి ఖాదర్‌ను కూడా గుర్తించడం మరచిపోయిన పిచ్చితల్లి మెహర్ తుంగభద్ర ఒడ్డున రాళ్లు విసురుతూ ఆడుతూ ఆడుతూ... జారి నీటపడి... కొట్టుకుపోయి... గొందివర్ల శివార్లలో ఉబ్బిపోయి చేపలు తిన్న శవంగా తేలితే... కూతుళ్లుగాని కూతుళ్లు షాజియా, నూర్లను రెండు చేతులా కావలించుకుని కునారిల్లి...

భార్యగాని భార్య అయిన తల్లి మెహరున్నీసాను... బిడ్డల్లే సాకిన మెహర్‌ను... తానే పవిత్రంగా జనాజాలో శుభ్రవస్త్రాల్లో చుట్టి పడుకోబెట్టిన ము అల్లా ఖాదర్‌బాబా...

పిచ్చిదాన్ని భరించలేక తానే తుంగభద్రలో తోసేసి చంపేసి పీడ వదుల్చుకున్నాడనే కొందరేసిన అపవాదును...

ముళ్లకిరీటంలా ధరించి భరించిన ఖాదర్ ఏసయ్య...

ఆరోజు రాత్రంతా మర్రికట్టన కూచుని వేణువుతో నాదనామక్రియ ఆలపిస్తూ ఆలపిస్తూ అలసిన బైరాగి ఖాదర్ ఓ ఫకీరు...

ప్రేమారామాన జీర్ణపర్ణాల్లా రాలిన స్వప్నాల్ని దొంతరలుగా పేర్చుకుని మనో మంజూషలో భద్రపరచుకుని...

జ్ఞాపకాల ఈదురుగాలుల్లో కొట్టుకొచ్చే జాలికళ్ల మనోరమ వియోగ దృక్కుల్నించి యింకా తప్పుకోలేక... లోలోన తల్లడిల్లుతూండగా...

ఉన్నట్టుండి ఓ విషాద ఉదయాన... ఆమె ఐదవతనం కోల్పోయి పుట్టిల్లు చేరిందని తెలిసి పరుగున వెళ్లి, ఘనీభవించిన దుఃఖమై... మౌనమై... ఆమె ఎదుట నిల్చిన ప్రేమి ఖాదర్...

ఆమెనలా చూట్టంతో పాటు, ఆమె తండ్రి కేశవయ్య...

"అది ముండమోసి దరిద్రంతో కొంపజేరింది... నువ్వు నన్ను కూడా ముండ మోయించేసి ఆ పీడకు తోడు యింకింత దరిద్రం నాకు పులిమేట్టున్నావు," అన్న చీదరింపును కూడా భరించిన ఖాదర్...

తన స్నేహం, ఆత్మీయత, జీవితం అనుకున్న మనోరమే... రెండు చేతులూ జోడించి, కాసారాలైన కళ్లతో, వణికే పెదవుల్తో, యావత్ప్రపంచ ఖేదమూ తానే అయి, "దయచేసి నువ్విక్కడికి రావద్దు... నన్నెప్పుడూ కలవద్దు కద్దూ!" అని వలవలా విలపించి తపించిపోతే...

యావత్ప్రపంచమూ తన మీద కప్పడిపోయినట్టు... నిట్టనిలువునా కూరుకుపోయినట్టు ఊపిరాడక... నిశ్శబ్ద వేణూ సుషిరాల ఊపిరులూదలేక దీనుడై... హీనుడై... ఖిన్నుడై తల్లడిల్లిన అవ్యాజ ప్రేమికుడు ఖాదర్... ఆమె జీవిత శిలారామ ప్రాంగణాల్నించి చివరిసారిగా... శాశ్వతంగా వెలుపలి

కడుగేసి నడిచొచ్చేసిన ఛిద్ర హృదయుడు సాజన్ ఖాదర్...

తన కళ్ల ముందే దివ్య సౌందర్యమూర్తులుగా ఎదుగుతున్న కూతుళ్లుగాని కూతుళ్లు షాజియా, నూర్లు తనకు భారమవుతారని తలుస్తూన్న క్షణాన... నవాబు వారసులైన ఓ సంపన్న కుటుంబం వచ్చి షాజియాను కోడలిగా అడిగితే... ఆకాశమందినంత ఆనందాన్ననుభవించిన పిచ్చి తండ్రి ఖాదర్... ఆ సంపన్నులే... నువ్వు కాఫిర్‌వి... నీ కూతురి సౌందర్యం చూసి మా కుటుంబంలోకి తీసుకుంటున్నాం... నీ నీడ మళ్లీ జీవితంలో ఆ పిల్లదాని మీద పడకూడదని శాసించినపుడు-

ఆకాశమే తానై... శూన్యమై మిగిలి... ఆ బిడ్డ సౌభాగ్యమే తన భాగ్యమని నమ్మి గుండెకు హత్తుకు పెంచిన ఆ పావురాయి కూనని సుతిమెత్తగా వాళ్ల చేతుల వుంచి, ఆ పసిడిబొమ్మను దీవించి... దువా చదివిన బాబా ఖాదర్... షాజియా వివాహం తర్వాత హఠాత్తుగా వృద్ధుడైపోయిన మియాఖాదర్, తన ప్రాణమైన వేణువును మాత్రం వీడక... తను ఆ మహా వటవృక్షం చుట్టు కట్టిన కట్ల సాయిబాబా భజన మండలి నెలవైనపుడు... వాళ్ల భజనకు తన వేణువుతో సహకారమందిస్తూ... ఒకరిద్దరికి వేణువు నేర్పుతూ... దాదాపు తుంగభద్ర ఒడ్డున్నే మిగిలిపోయాడు.

చిన్న పాప నూర్‌బానో ఇంటర్మీడియెట్ పూర్తి చేసి, ఏదో దుకాణంలో పన్చేస్తూ తండ్రిని పసిబిడ్డలా చూసుకుంటూండగా...

భజన మండలి ఢోలక్ వాద్యగాడు, తాలూకా ఫీసు గుమాస్తా రాఘవ... జ్ఞానమందిరం అనాథ హాస్టల్‌లో పెరిగినవాడు... యువకుడు... అంద గాడు... ఓ కాషాయపు సాంధ్యవేళ, గురువు పై మెట్టున కూచునుండగా... అతని పాదాల మోకరిల్లి, తనకు నూర్ పట్ల వున్న అనురాగాన్ని వెలిబుచ్చితే... ఆశీర్వదించి... ఆ మహా వటవృక్షపు నీడనే... తను కట్టిన కట్టనే వేదిక చేసి... భజనమండలి సాక్షిగా వివాహం జరిపించిన ఖాదర్‌మియా... నూర్‌బానో రాఘవల వివాహం తర్వాత మరీ వృద్ధుడైపోయి, ఆ కట్టను తన శాశ్వత సర్‌నామా చేసుకుని, నిలిచి పోయిన ఖాదర్ సిద్ధయ్య...

ఆ కట్ట మీద ఓ గుడి వెలిస్తే... భక్తుల రద్దీ పెరిగి... కట్టను పూర్తిగా గుడి మింగేస్తే... నదిలోకి దిగే మెట్లు తన ఆవాసమై మిగిలితే...

అన్నింటికీ సాక్షియై, వడలిన దేహంతో, మాయని చిర్నవ్వుతో మిగిలిన ఫకీరు ఖాదర్... ఆరోజు గంగమ్మతల్లి ఉగ్రరూపమెత్తింది... బుసబుసా పొంగింది... మెలమెల్లగా ఒక్కో మెట్టూ మింగుతూ వస్తోంది... ప్రాణభీతితో అందరూ పరుగులు పెడుతూ అరుస్తూ వున్నా... కదలకుండా ప్రశాంతంగా కూచుని వేణువు వాయిస్తూ ఖాదర్...

కర్నూలును సగానికి సగం గంగమ్మ మింగే సింది...

ప్రాణాలు అరచేత పట్టుకుని ఎత్తైన మిద్దెలెక్కిన వాళ్లు కళ్లు చిరిగేలా తెరుచుకుని చూసిన వాస్తవం...

వెండి తలా... వెన్నెల గడ్డమూ... వాయిస్తూన్న నల్లని వేణువుతో ఖాదర్ సాబ్ ఒక్కో మెట్టే దిగుతూ... దిగుతూ, తిరిగి మాతృగర్భంలోకి అన్నట్టు ఆ నదీ గర్భంలోకి అడుగులు వేశాడని...

పరవళ్లు తొక్కి... సగం కర్నూలును మింగేసి, శాంతించి, ప్రకృతి ముందు మనిషి అల్పత్వాన్ని నిశ్శబ్దంగా బోధించి వెళ్లిపోయిన తుంగభద్రమ్మ తడి ఇసుక మేటల్లో సగం కూరుకుపోయి ఖాదర్‌భాయి...

బైటికి చొచ్చుకొచ్చిన చేతిలో, సుషిరాల నిండా ఇసుకతో ఆ నల్లటి వేణువు అతని చివరి నిట్టూర్పును కూడా పీల్చేసుకుని...

సాధారణమైన మనుషుల మధ్య అసాధార ణంగా జీవించిన ఖాదర్ మరణించాడా? ఊహూఁ లేదు... కాదు...

*జయంతి తే సుకృతినో రస సిద్ధాః కవీశ్వరః*
*నాస్తి తేషాం యశః కాయే జరామరణజం భయం!!*

*బ్రతికుండగానే తనని చంపేసినా చిరునవ్వుతో*
*తల ఊపేసిన ఖాదర్‌సాబ్‌కి ప్రేమతో...*

*కథ 2010*

జ్ఞాపకాలు

* ఎ. జగన్నాథశర్మ



# సీతపిన్ని దిబ్బరొట్టె

మాకో పిన్ని ఉండేది. ఆమె పేరు సీత. అందుకని ఆమెనంతా 'సీతపిన్ని' అని పిలిచేవాళ్లం. ఇద్దరు పిల్లలు ఆమెకు. అబ్బాయి పెద్దవాడు. అమ్మాయి చిన్నది. ఈ అబ్బాయి అగ్రహారంలో నానా పనులూ చేసి, విసిగెత్తిపోయాడు. ఎంత కష్టపడ్డా పాతిక ముప్పై కంటే ఎక్కువ రాదిక్కడ. ఈ కష్టం ఏదో పక్కరాష్ట్రంలో పడితే శ్రమకు తగ్గ ఫలితం లభిస్తుందనుకున్నాడు. మధ్యప్రదేశ్‌లోని రాయ్‌పూర్‌కి వెళ్లిపోయాడు. అక్కడ ఏదో నౌకిరిలో కుదురుకున్నాడు. రెండేళ్లు గడచాయి. స్థిరపడ్డాడక్కడ. అప్పుడు తల్లినీ, చెల్లినీ రాయ్‌పూర్‌కి రమ్మని కబురంపాడు.

పిన్నికి భర్తలేడు. కూతురు పుట్టిన కొత్తలోనే పోయాడతను. దానితో కొడుకు ఎక్కడ ఉంటే... తల్లీపిల్లా అక్కడే అన్నట్టుగా కూతురుసహా సీతపిన్ని రాయ్‌పూర్ వెళ్లేందుకు సిద్ధమయింది.

విశాఖనుంచి రాయ్‌పూర్‌కి ఓ ప్యాసింజర్ రైలు ఉండేది. ఆ రైలు అగ్రహారానికి రాత్రి ఎనిమిదింటికి వచ్చేది. లేటయితే తొమ్మిదీ, తొమ్మిదిన్నరకూ వచ్చేది. అదెక్కితే... మర్నాడు మధ్యాహ్నం ఏ వేళకో రాయ్‌పూర్ చేరేవాళ్లు. ఆ రైలుకే సీతపిన్ని ప్రయాణం ఖరారయింది.

పిల్లలూ! సీతపిన్ని రాయ్‌పూర్ వెళ్లిపోతున్నది. వెళ్లి సాయం చెయ్యమంటే... నేనూ, మా మేనమామ కూతురు కమలా వెళ్లాం.

నేనప్పుడు సెవెన్త్ క్లాస్ చదువుతున్నాను, కమలేమో సిక్స్త్ క్లాస్ చదువుతున్నది.

పొద్దుననుంచీ ప్యాకింగ్‌లో పడ్డాం ఇద్దరం. ఇంట్లో చెంచా కూడా వదలకుండా అన్నీ ప్యాక్ చేసింది పిన్ని. ఆకలి అంటే... మధ్యాహ్నం రెండింటికి జాడీలోని చల్దివణ్ణం నాకూ, కమలకీ పెట్టింది. తరువాణి తీగెలుగా సాగుతోంది. అన్నం మెత్తబడిపోయింది. వాసన వేస్తోంది.

"అన్నం బాగోలేదే పిన్నీ," అంటే...

"ఎందుకు బాగోలేదు? బ్రహ్మాండంగా ఉంటేను," అంది.

నంజుకుందికి రెండే రెండు ముక్కలు ఆవకాయ పెట్టింది. బెల్లం ఆవకాయట! పేరుకే బెల్లం ఆవకాయగాని, తీపి అన్నదే లేదు. దాన్నే నంజుకుని చల్దివణ్ణం తినేశాం.

మధ్యాహ్నం మూడుగంటలకి, బాదంచెట్టు నీడలో, పెరట్లో పొయ్యి మీద సన్ననిసెగ మీద దిబ్బరొట్టె వేసింది పిన్ని. నలువక్కలా బాగా కాలేందుకు రొట్టెమధ్యలో చిన్న స్టీలుగిన్నె పెట్టింది. మీదన సిబ్బి (ప్లేటు) బోర్లించింది.

పావుగంట తర్వాత రొట్టె కాలుతున్నదేమో! దాని వాసన ముక్కును పట్టింది. పీల్చేకొద్దీ బాగుందది.

రొట్టెలో నంజుకుందికి పెసరపప్పు పచ్చడి చేసింది పిన్ని. కూతురు కావాలంటే... ఉల్లిచట్నీ కూడా చేసింది. రెంటినీ రెండు గిన్నెల్లో దాచింది.

రొట్టె కాలిపోయింది. రాగిరంగులో పెచ్చు గట్టింది. చూడముచ్చటగా ఉంది. ఎనిమిది ముక్కలు చేసింది దానిని. ఆ ముక్కలమీద నువ్వుల నూనెను పోసింది. ఎంత నూనె పోస్తే అంత బాగుంటుంది దిబ్బరొట్టె!

రొట్టె ఎనిమిది ముక్కలు చేసిందికదా, నాకో ముక్కా, కమలకో ముక్కా పిన్ని పెడుతుందనుకున్నాం. పెట్టలేదు, కూతురడిగినా పెట్టలేదు. ఆకలేస్తోందని అల్లరిచేస్తే...

"నీకు పెడితే వాళ్లకీ పెట్టాలి. ఇప్పుడొద్దు. రైలెక్కగానే తిందూగాని. నా మాట విను," అన్నది కూతురితో. బుజ్జగించింది దానిని.

చాటుగా ఈ మాటలు కూతురికి చెప్పినా, నేనూ, కమలా విన్నాం. బాధపడ్డాం.

ఆసరికి చల్దివణ్ణం జాడీ కడిగి ఎండబెట్టడంతో మెరసిపోతోందది. దానిని తీసుకొచ్చి అందించింది కూతురు. అందులో రొట్టెంతా జాగ్రత్త చేసింది పిన్ని. మూతపెట్టింది. మూత జారిపోకుండా జాడీ మీద ఓ గుడ్డ కప్పింది. దాని మెడను తాడుతో బిగించింది. ఆ జాడీనీ, పెసరపప్పు, ఉల్లిచట్నీ గిన్నెల్నీ... ఈ మూడింటినీ ఓ సంచీలో పెట్టింది.

ఖాళీచేసిన ఇల్లు కంగాళీగా ఉంది. మూల మూలల దాగిన బొద్దింకలూ, ఎలుకలూ స్వేచ్ఛగా తిరగసాగాయి. నేనూ, కమలా వాటిని అదిలిస్తూ, బెదిరిస్తూ ఆడుకున్నాం కాసేపు. ఈలోపు పిన్నీ, ఆమె కూతురూ స్నానాలు చేశారు. ఇస్త్రీ చేసిన బట్టలు కట్టుకున్నారు. ముస్తాబయ్యారు.

"ఒరేయ్! నువ్వెళ్లి రెండు రిక్షాలు తీసుకురా! రైల్వేస్టేషన్‌కని చెప్పు. ఒకొక్క దానికీ రెండు రూపాయలు కంటే ఎక్కువ ఇవ్వనని చెప్పు," అన్నది పిన్ని. సరేనన్నాను. వెళ్లి, రిక్షాలు తీసుకొచ్చాను.

బ్యాగులూ, దిబ్బరొట్టె జాడీసహా పిన్నీ, ఆమె కూతురూ, ఓ రిక్షా ఎక్కారు. పాత్రసామానూ, పాత బట్టలమూటా, కిరాణాసామానూ, నేనూ, కమలా ఓ రిక్షా ఎక్కాం. ఓ పక్క ఆకలీ, మరోపక్క రొట్టె పెట్ట లేదన్న అక్కసూ, నన్నూ కమలనీ ఆలోచింపజేశాయి.

"సీతపిన్నికి తగిన శాస్తిచేద్దాం. సామానంతా రైల్లోకి అందిద్దాం. రొట్టెజాడీ మాత్రం అందించొద్దు," అన్నాను.

"ముందు ఆ జాడీనే పట్టుకుని సీతత్త రైలెక్కితే..." అనుమానాన్ని వ్యక్తం చేసింది కమల.

"నేనెక్కనివ్వను. ఆ సంగతి నాకొదిలేయ్," అన్నాను.

రైల్వేస్టేషన్‌కి చేరుకున్నాం. సామానంతా కిందికి దించాం. మూటలూ, బ్యాగులూ లెక్కపెట్టుకుని మరీ ప్లాట్ ఫారమ్మీద నిల్చున్నాం.

అప్పటికి పావుతక్కువ ఎనిమిది అయింది.

"బండి రైట్ టైమే! ఎనిమిదింటికి వచ్చేస్తుంది," చెప్పుకుంటున్నారెవరో.

"పిన్నీ! రైలు రైట్ టైమ్‌కే వచ్చేస్తోందిట," చెప్పాను.

"దేవుడు కరుణించాడు. ఒరేయ్! నేనూ, అక్కా ముందు రైలెక్కేస్తాం. నువ్వూ, కమలా మీరిద్దరూ సామానంతా జాగ్రత్తగా మాకు అందించండి," అన్నది పిన్ని.

"పొద్దుటినుంచీ మాతోపాటు కష్టపడ్డారు కాబట్టి, చెరో అర్ధరూపాయి ఇస్తాను, సినిమాకి పొండి," అని ఆశ పెట్టింది.

"అయితే ముందు డబ్బులివ్వు," అడిగింది కమల.

"ఇస్తా! రైలెక్కాక ఇస్తా," అన్నది పిన్ని.

"రైలెక్కాక ఎక్కడ ఇస్తుంది. చెక్కేస్తుంది," అన్నది కమల నాచెవిలో.

"అందుకే తగిన శాస్తి చేద్దాం," అన్నాను.

రొట్టెజాడీ ఒడిలో పెట్టుకుని కూర్చున్నది సీత పిన్ని. దానిని వదలడంలేదు. నెలల పాపని చూస్తున్నట్టుగా చూస్తున్నది దానిని. జాడీసహా సీత పిన్ని గుబాళిస్తున్నది.

కొట్టేయాలి! ఎలాగైనా రొట్టెని కొట్టేయాలనుకున్నాం నేనూ, కమలా. మా నాలుగు కళ్లూ దానిమీదే ఉన్నాయి.

సీతపిన్ని మాకు డబ్బులివ్వకుండా వెళ్లిపోవాలనుకుంటున్నది. పెద్దదొంగ! ఆ దొంగ నుంచి మేము రొట్టెని కొట్టెయాలనుకుంటున్నాం. దొంగ నుంచి ఏది దొంగిలించినా నేరం కాదట!

రైలొస్తున్నది. ప్లాట్‌ఫారం అంతా హడావుడి పడింది. దూరంగా చీకటిలో చిన్న లైటుగా కనిపించిన రైలు, దగ్గరయినకొద్దీ పెద్ద లైటుతో, రొదతో బలే ఆనందాన్నిచ్చింది.

రైలొచ్చి ప్లాట్‌ఫారం మీద ఆగింది. మేము నిల్చున్నచోట బోగీలో ఖాళీలేదు. జనాన్ని కుక్కినట్టున్నారందులో. పక్కది కూడా అలాగే ఉన్నది. ఆ పక్కది పర్వాలేదు, కొంత నయం. అక్కడకి పరిగెత్తాం. జాడీసహా పిన్ని పరిగెత్తలేకపోతున్నది. గమనించానది. అదే అవకాశంగా అన్నానిలా.

"పిన్నీ! ఆ జాడీ నాకిచ్చి, నువ్వు వెళ్లు."

ఆ మాటకి తప్పనిసరై, చంకనున్న జాడీ నాకిచ్చి, పిన్ని పరుగందుకుంది. చేతికి జాడీ అందడంతో ఆగిపోయాన్నేను. వెనుకొచ్చిన కమల చూసిందది. సంతోషించింది.

"ఎలాగైతేనేం జాడీ చేతికి చిక్కింది." అన్నది.

జాడీని ప్లాట్‌ఫారమ్మీది సిమెంట్ బెంచీ కింది దాచాం.

"దీనికి కాపలాగా నువ్వుండు," అని చెప్పి, సీత పిన్ని దగ్గరకు పరుగుదీశాన్నేను. అప్పటికి కూతురు సహా పిన్ని రైలెక్కేసింది. కూతురు దగ్గర ఓ బ్యాగుంది. మిగిలిన సామాను?

"ఒరేయ్... సామాను... సామానంతా అక్కడ ఉండిపోయిందిరా, తీసుకురా," అంది పిన్ని. కేకలేయసాగింది.

"తెస్తున్నా" అని పరుగుదీసి, అలా అటూ ఇటూ పరుగుదీస్తూనే మిగిలిన బ్యాగులూ, మూటలూ అందించాను పిన్నికి. అన్నీ అందుకున్నది. లెక్క చూసుకున్నది. అంతలో రొట్టె గుర్తొచ్చిందేమో!

"ఒరేయ్! జాడీ... రొట్టెజాడీ ఏదిరా? ఎక్కడ పెట్టేవ్?" అరచింది.

"ఇచ్చాను కదే," అబద్ధం ఆడాను.

"ఇవ్వలేదురా! చూడరా చూడు, ఎక్కడ పెట్టావో." ఆందోళన చెందింది పిన్ని.

"చూస్తున్నా" అని పరుగుదీశాను. కమల దగ్గర కొచ్చాను. జాడీని జాగ్రత్తగా గమనిస్తూ ఉన్నది కమల.

"ఇంకా రైలు కదలదేఁ" విసుక్కుంది కమల. దాని విసుగును గుర్తించినట్టుగా గార్డ్ విజిల్ వేశాడు. రైలు కదిలింది.

కదులుతున్న రైలులోంచి, "ఒరేయ్! ఒరేయ్..." అని అరుస్తూ ఉన్నది పిన్ని. గాబరాగా చేతినూపుతున్నది.

నేను కూడా చేతినూపాను. టాటా చెప్పాను పిన్నికి.

రైలు దూరంగా వెళ్లిపోయింది. కనుమరుగయింది.

చప్పట్లు చరిచాం. చెమ్మచెక్కలాడాం నేనూ, కమలా. సంతోషించాం ఇద్దరం. జాడీని అందుకున్నాం. బయల్దేరాం అక్కణ్ణుంచి.

ఇదంతా ఇప్పుడు ఎందుకు చెప్పానంటే... మొన్న మా కమల చనిపోయింది. దాని మృతదేహాన్ని చూసి చాలా బాధపడ్డాను. ఈ సంఘటన గుర్తొచ్చి నవ్వు రాలేదు. కన్నీళ్లొచ్చాయి.

మరణంతో జీవితంలో పెద్దగా కోల్పోయింది ఏమీ ఉండకపోవచ్చు. కాని, జీవిస్తున్నప్పుడు, లోలోపల మనం చనిపోవడమే పెద్దలోటు. ❀

# మోక్షాగ్ని

శైలేంద్ర వేలూరి

నా ఆలోచనల నిండా నీ పరిమళం
క్షణమైనా వీడని ఈ విరహం
మగసిరితో దర్పించే నాకు
నువ్వో కోమలత్వపు సవాలు
నిరంతరం అగ్నిగుండమై రగిలే నాకు
నీ చల్లని మల్లెల నవ్వుల లాలన
నా అనంత దాహానికి
నీ అమృతాక్షువుల తీర్పు
నా అంతర్గాయాలకు
నీ ఆత్మసౌందర్య లేపనం

రా చెలీ!!
ప్రకృతి విపరీతాలుగా మారి
ప్రళయమై ప్రేమించుకుందాం
అద్భుత లోకాలకు పయనిద్దాం
అనంత మోక్షాన్ని ఉదహరిద్దాం
ఆదర్శ సృష్టి రచన చేసేద్దాం!!

చలంగారి 'పురూరవ వసంతం స్ఫూర్తితో...



జలపతి & శ్రీ అట్లూరి

# తెరపైకి రాకముందే వరుస అవకాశాలు

*ఒకప్పుడు హీరోయిన్ ఎంట్రీ అంటే అదో ప్రహసనం. ఆమె ఓ సినిమా చేయాలి. అది రిలీజ్ అవ్వాలి. హిట్టయితే అప్పుడు అవకాశాలు. ఫ్లాప్ అయితే గ్యాప్ తప్పదు, కొంతమంది ఇంటికెళ్లిపోయిన సందర్భాలూ ఉన్నాయి. కానీ ఇప్పుడలా కాదు. ఇదంతా పాన్ ఇండియా యుగం. ఒక భాష కాకపోతే మరో భాష అన్నట్టుంది హీరోయిన్ల పరిస్థితి. అందుకే ఓ సినిమా సెట్స్ పై ఉంటుండగానే మరో మూవీకి సైన్ చేస్తున్నారు. ఈ సినిమా ఇలా పూర్తయిన వెంటనే, అది రిలీజ్ అవ్వకముందే కొత్త సినిమా సెట్స్ పైకి వెళ్లిపోతున్నారు. సినిమా హిట్టా-ఫ్లాపా అనేది హీరోయిన్లకు రెండో ప్రాధాన్యత అంశంగా మారిపోయింది.*

ఉదాహరణకు జాన్వీకపూర్‌నే తీసుకుంటే.. బాలీవుడ్ లో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. ఆ క్రేజ్‌తో పాటు, అతిలోకసుందరి శ్రీదేవి కూతురు అనే ఇమేజ్‌తో సౌత్‌కు వచ్చింది. ఎన్టీఆర్ హీరోగా దేవర సినిమాలో నటిస్తోంది. అందులో ఆమె పాత్ర ఏంటి... ఆమె క్యారెక్టర్ నిడివి ఎంత అనేది అప్రస్తుతం. జాన్విని మరో సినిమాలోకి లాగేయాలనే తపన మాత్రమే టాలీవుడ్ మేకర్స్‌కు కనిపించింది. అలా తన వద్దకు వచ్చిన చాలా ఆఫర్ల నుంచి మరో క్రేజీ ఆఫర్‌ను ఎంచుకుంది జాన్వీకపూర్. అదే రామ్‌చరణ్, బుచ్చిబాబు సినిమా. అలా దేవర సినిమా రిలీజ్ అవ్వకముందే, చరణ్ సినిమాకు కమిట్ అయింది.

నిజానికి జాన్వీకపూర్ విషయంలో అధికారికంగా ప్రకటించిన సినిమా మాత్రమే ఇది. అనధికారికంగా ఆమె చుట్టూ మరో 3 సినిమాలు తిరుగుతున్నాయి. తమిళ్‌లో ఓ క్రేజీ ప్రాజెక్టులో ఆమెకు నటించే అవకాశం వచ్చింది. ఇటు నాని సినిమాలో కూడా జాన్వీకపూర్‌ను ట్రై చేస్తున్నారు. దీంతోపాటు మరో తమిళ సినిమా కూడా లైన్‌లో ఉంది. కాకపోతే వీటికి సంబంధించిన ప్రకటనలేవీ అధికారికంగా ఇంకా విడుదల కాలేదు. ఇవి కూడా కలుపుకుంటే, సౌత్‌లో జాన్వీకపూర్ చూపిస్తున్నంత జోరు మరో హీరోయిన్‌లో కనిపించదు.

జాన్వీకపూర్‌కు కనీసం క్రేజ్ ఉంది. బాలీవుడ్‌లో ఆమె సినిమాలు రిలీజయ్యాయి. కాబట్టి తెలుగులో అవకాశాలు క్యూ కడుతున్నాయి. మరి భాగ్యశ్రీ బోర్సే సంగతేంటి? ఈమె ఎవరో కూడా టాలీవుడ్ జనాలకు తెలియదు. ఆమెలో యాక్టింగ్ టాలెంట్ ఎంత అనే విషయం మిస్టర్ బచ్చన్ విడుదలయ్యేంతవరకు చెప్పలేం. కానీ టాలీవుడ్ మేకర్స్ మాత్రం అప్పటివరకు

ఆగలేకపోయారు. మిస్టర్ బచ్చన్ సినిమా షూటింగ్ దశలో ఉంటుండగానే, భాగ్యశ్రీకి అవకాశాలిచ్చారు.

విజయ్ దేవరకొండ సరసన ఓ స్పై యాక్షన్ థ్రిల్లర్ చేయబోతోంది భాగ్యశ్రీ. ఈ సినిమాలో ముందుగా శ్రీలీలను హీరోయిన్‌గా తీసుకున్నారు. ఓపెనింగ్‌కు కూడా ఆమె వచ్చింది. కానీ అంతలోనే ఆమె స్థానంలో భాగ్యశ్రీని తీసుకున్నారు. ప్రస్తుతం ఆమె విజయ్ దేవరకొండతో కలిసి సెట్స్‌లో ఉంది. ఈ సినిమాతో పాటు మరో క్రేజీ ప్రాజెక్టులోకి కూడా భాగ్యశ్రీ అడుగుపెట్టబోతోంది. త్వరలోనే దుల్కర్ సల్మాన్ సరసన కూడా ఓ తెలుగు సినిమా చేయబోతోందని టాక్.

పుణెకు చెందిన భాగ్యశ్రీ బోర్సే మోడల్‌గా బాగా పాపులర్ అయింది. క్యాట్‌బరీ సిల్క్ సహా కొన్ని యాడ్స్ చేసింది. *యారియాన్ 2* అనే బాలీవుడ్ చిత్రంతో భాగ్యశ్రీ తెరంగేట్రం చేసింది. సోషల్ మీడియాలోనూ ఈమెకు ఫాలోయింగ్ ఎక్కువే. ఆ క్రేజ్‌తోనే తెలుగులో అడుగుపెట్టింది. మిస్టర్ బచ్చన్ రిలీజ్ అవ్వకుండానే వరుసపెట్టి సినిమాలకు సైన్ చేస్తోంది. తెలుగులో చేస్తున్న తొలి సినిమాకే డబ్బింగ్ కూడా చెప్పి తన నిబద్ధతను చాటుకుంది భాగ్యశ్రీ.

ఇక మరో హీరోయిన్ శ్రీనిధి శెట్టి. కేజీఎఫ్ ఫ్రాంచైజీతో దేశవ్యాప్తంగా పేరు తెచ్చుకుంది ఈ బ్యూటీ. ఆ క్రేజ్‌తో తెలుగులో సిద్ధు జొన్నలగడ్డ సరసన ఛాన్స్ అందుకుంది. తెలుసు కదా అనే సినిమాలో సిద్ధు సరసన నటిస్తోంది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో ఏకధాటిగా సాగబోతోంది. దీనికోసం ప్రత్యేకమైన సెట్ వేశారు. దాదాపు 30 రోజులపాటు జరగనున్న ఈ షూటింగ్‌లో సిద్ధుతో పాటు జాయిన్ అవుతుంది శ్రీనిధి శెట్టి. ఓవైపు ఈ సినిమా కోసం శ్రీనిధి ఇలా ప్రిపేర్ అవుతుంటే, మరో వైపు ఆమెకు మరో అవకాశం కూడా వచ్చింది.

రానా హీరోగా ఆర్కా మీడియా వర్క్స్ ఓ భారీ చిత్రాన్ని ప్లాన్ చేస్తోంది. దీనికి సంబంధించి వివరాలు పెద్దగా బయటకు రానప్పటికీ, హీరోయిన్ పేరు



మాత్రం బయటకొచ్చింది. ఈ సినిమా కోసం శ్రీనిధిని తీసుకున్నారనే టాక్ గట్టిగా వినిపిస్తోంది. కేజీఎఫ్‌తో శ్రీనిధి పేరు దేశవ్యాప్తంగా మారుమోగిపోయింది. ఆ క్రేజ్‌తో ఆమెకు వరుసపెట్టి అవకాశాలొచ్చాయి. అయితే అదే టైమ్‌లో ఈ బ్యూటీ తన పారితోషికం పెంచింది. అడిగినంత ఇచ్చే నిర్మాతలకు మాత్రమే సినిమాలు చేయాలని నిర్ణయించుకుంది. అందుకే కాస్త గ్యాప్ వచ్చింది. అయినప్పటికీ తన పంతం నెగ్గించుకుంది. తెలుగులో ఓ సినిమా రిలీజ్ అవ్వక ముందే, ఆమె అడిగినంత ఇచ్చి మరో సినిమాకు బుక్ చేసుకుంటున్నారు మేకర్స్.

ఇలా బాలీవుడ్ నుంచి సౌత్‌కు వస్తున్న హీరోయిన్లకు ఎర్రతివాచీ పరుస్తున్నారు టాలీవుడ్



మేకర్స్. క్రేజీ ఆఫర్లు, భారీ పారితోషికాలు అందిస్తున్నారు. మరి సౌత్ నుంచి బాలీవుడ్‌కు వెళ్లే హీరోయిన్ల పరిస్థితేంటి? అక్కడ కూడా హీరోయిన్లకు బంపరాఫర్లే. తెలుగులో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న సాయి పల్లవి, బాలీవుడ్‌లో అడుగుపెట్టింది. అమీర్‌ఖాన్ తనయుడు జునైద్‌ఖాన్ హీరోగా తెరకెక్కుతున్న సినిమాలో నటించింది. అదింకా రిలీజ్ కాలేదు. అంతలోనే మరో ఆఫర్ అందుకుంది సాయిపల్లవి. రణబీర్ కపూర్‌తో కలిసి రామాయణం సినిమా స్టార్ట్ చేసింది. ప్రస్తుతం ఈ సినిమా సెట్స్‌లోనే ఆమె ఉంది. రణబీర్ రాముడిగా, సాయిపల్లవి సీతగా సెట్స్‌లో ఉన్న ఫొటోలు కూడా ఆల్రెడీ లీక్ అయ్యాయి. ఇలా బాలీవుడ్‌లో వడివడిగా అడుగులేస్తోంది సాయిపల్లవి.

కీర్తిసురేష్‌ను కూడా అవకాశాలు వరిస్తున్నాయి. రీసెంట్ గా బాలీవుడ్‌లో అడుగుపెట్టింది ఈ కోలీవుడ్ బ్యూటీ. వరుణ్‌ధావన్‌తో కలిసి బేబీ జాన్‌లో నటిస్తోంది. అదింకా పూర్తి కాకుండా మరో అవకాశం వరించింది. యష్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌లో నటించబోతోంది కీర్తి సురేష్. కాకపోతే ఇది సినిమా కాదు. ఓ వెబ్ సిరీస్. దీని పేరు అక్క. రాధికా ఆప్టేతో కలిసి కీర్తిసురేష్ ఈ సిరీస్ చేయబోతోంది.

కీర్తిసురేష్‌కు వెబ్ సిరీస్‌లు కొత్త కాదు. ఆమె ఇప్పటికే పలు వెబ్ సిరీస్‌లు చేసింది. ఆమె చేసిన మోస్ట్ డీ-గ్లామర్ రోల్స్ వెబ్ సిరీస్‌లోనే ఉన్నాయి. పైగా కీర్తిసురేష్ నటనాపటిమ చూడాలంటే వెబ్ సిరీస్ చూడాల్సిందే. ఇవన్నీ గమనించిన యష్‌రాజ్ ఫిలిమ్స్, ఆమెకు అదిరిపోయే ఆఫర్ ఇచ్చింది. అక్క సిరీస్‌లో తన పాత్ర విపరీతంగా నచ్చడంతో వెంటనే ఓకే చెప్పింది కీర్తిసురేష్. అలా ఓవైపు సినిమాలు చేస్తూనే, మరోవైపు ఓటీటీలో కూడా కనిపిస్తూ బిజీ అయింది. బాలీవుడ్ నుంచి ఆమెకు మరిన్ని ఆఫర్లు వస్తాయంటున్నారు.

టాలీవుడ్‌ను ఓ ఊపు ఊపిన శ్రీలీల కూడా



బాలీవుడ్‌లో దూసుకుపోతోంది. వరుణ్‌ధావన్ హీరోగా ఓ లవ్ స్టోరీ రాబోతోంది. ఇందులో ఓ హీరోయిన్‌గా శ్రీలీల ఎంపికైంది. అదింకా సెట్స్ పైకి రాకముందే, శ్రీలీల మరో బాలీవుడ్ ప్రాజెక్టుకు కమిటైంది. సైఫ్ అలీఖాన్ తనయుడు ఇబ్రహీం అలీఖాన్ హీరోగా రాబోతున్న సినిమాలో కూడా శ్రీలీలను తీసుకున్నారు.

శ్రీలీల ఎక్కడ అడుగుపెట్టినా సంచలనమే. తెలుగులో మొదటి సినిమా విడుదలకాకముందే ఆమెకు అవకాశాలు క్యూ కట్టాయి. అలా పెళ్లిసందడి విడుదలకు ముందే కొన్ని సినిమాలకు ఆమె కమిట్ అయింది. పెళ్లిసందడి రిలీజ్ తర్వాత మరిన్ని సినిమా ఆఫర్లు వచ్చాయి. ఆమె కెరీర్‌లో గమ్మత్తైన విషయం ఏంటంటే... మొదటి రెండు సినిమాలు రిలీజ్ అయ్యే టైమ్‌కే ఆమె దాదాపు చాలా సినిమాలు అంగీకరించింది. ధమాకా రిలీజ్ కాకముందే ఆమె స్కంద, ఆదికేశవ లాంటి సినిమాలు సైన్ చేసింది. గతేడాది





ఆమె నుంచి ఏకబిగిన 4 సినిమాలు రిలీజ్ అయ్యాయంటే శ్రీలీల జోరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు అదే జోరును హిందీలో కూడా చూపించాలనుకుంటోంది శ్రీలీల. తెలుగులో ఫాలో అయిన ఫార్ములానే బాలీవుడ్‌లో అమలుచేయాలనుకుంటోంది. ఇబ్రహీం అలీఖాన్ సినిమాతో పాటు మరిన్ని సినిమాల్ని ఆమె ప్రకటించబోతోంది.

మొన్నటికిమొన్న బాలీవుడ్‌లోకి అడుగుపెట్టినప్పుడు రష్మికకు కూడా ఇలానే అవకాశాలొచ్చాయి. గుడ్ బై సినిమా చేస్తున్న టైమ్‌లోనే మిషన్ మజ్ను ఛాన్స్ వచ్చింది. ఆ రెండు సినిమాల రిలీజ్‌కు ముందే యానిమల్ సినిమాకు ఆమె సైన్ చేసింది. ఇలా చాలామంది హీరోయిన్లు, ఒక్క సినిమా కూడా రిలీజ్ అవ్వకముందే వరుసపెట్టి ఆఫర్లు అందుకుంటున్నారు.

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**TELUGU ASSOCIATION OF NORTH AMERICA**

# Chicago TANA Competitions

Co-host LEAD THE PATH FOUNDATION

Grand Sponsors

PARTHA

MUGDHA DALLAS

Dr. UMA.R.KATIKI ARAMANDLA
Cultural Service Coordinator
(630) 776 - 9394

MEDIA PARTNERS
mana TV5

# TANA CULTURAL COMPETITIONS 2024

VOICE OF TANA

TANA ULTIMATE DANCE CHAMPIONS

TANA Dance Jodi

Finals will be in Raleigh,NC on Nov 2nd ,2024

## DATE - AUG 3RD ,2024

Venue - NIU Auditorium, 1120 E. Diehl Rd. Naperville, IL 60563

| SOLO SINGING | GROUP DANCE | TANA Dance JODI |
|---|---|---|
| Sub Juniors : 9 Yrs Below | Sub Juniors : 9 Yrs Below | Age : 25 Yrs & Above |
| Juniors : 9-14 Yrs | Juniors : 9-14 Yrs | |
| Seniors : 15-25 Yrs | Seniors : 15-25 Yrs | |

DEADLINE TO REGISTRATIONS JULY 27TH @ 8 PM

SCAN FOR REGISTRATION

https://tinyurl.com/TANA-Participants

FREE REGISTRATION

https://tinyurl.com/TANA-Attendees

HEMA KANURU - BOD | SRIHARSHA G - RVP

GOWRI SHANKAR ADDANKI (847) 340-0177 | RADHIKA GARIMELLA | LAKSHMI BELLAMKONDA | SRIDEVI DONTHI
SUHASINI REBBA | SWATHI BANDI | SIRISHA CHIGURUPATI | SRIDEVI MALLAMPALLI
SANTHI LAKKAMSANI | JAYASHREE LAKSHMANAN | INDU | GURUPREET SINGH | SUREKHA NADELLA